: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

హైదరాబాద్

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

11-6-2025
బుధవారం
సంపుటి: 31
సంచిక: 130
పేజీలు: 10+4
వెల: 6.50




## ప్రపంచంలో భారత్ టాప్
# మన జనాభా 146 కోట్లు

**దేశంలో 1.9కి పడిపోయిన జననాల రేటు**

**పురుషుల సగటు ఆయుష్షు 71, మహిళలకు 74**

**న్యూయార్క్, జూన్ 10:** జనాభాపరంగా ప్రపంచంలోనే ఈ ఏడాది కూడా భారత్ నంబర్ 1 స్థానంలో కొనసాగుతోంది ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యుఎన్ పిఎఫ్) పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా జనాభా 146 కోట్లకు చేరుకుంటుదని అంచనా వేసింది. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ (ఎస్ఒడబ్ల్యుపీ) పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు తెలిపింది. జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. భారత్‌లో సంతానోత్పత్తి ప్రధాన సమస్యగా ఉందని వివరించింది. సమితి నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత్‌లో జననాల రేటు 1.9గా ఉంది. ఏ దేశంలోనైనా సగటు రీప్లేస్‌మెంట్ రేటు కనీసం 2.1గా ఉండాలి. కానీ, భారత్‌లో సంతానోత్పత్తి రేటుపడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ >>2

# మంత్రుల శాఖల్లో మార్పులు!



మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

### మల్లికార్జున ఖర్గే, రాహుల్‌తో సిఎం రేవంత్ మంతనాలు
### కేబినెట్‌లో కీలక మార్పులుండవచ్చనే సంకేతాలు
### ముగ్గురు కొత్త మంత్రులకు ఇంకా ప్రకటించని శాఖలు
### హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్
### అధిష్ఠానం నుంచి భట్టికి కూడా పిలుపు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్10:** మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో శాఖల కేటాయింపు, మార్పులు చేర్పులపై ఢిల్లీలో మథనం కొనసాగుతోంది. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో చర్చలు జరపగా, తాజాగా అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుటాహుటిన మంగళవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు జరుగాతాయనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో కీలక మార్పులు ఉంటాయని తెలుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ పలువురి మంత్రుల శాఖలను మార్పులు చేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మోడీ 11ఏళ్ల పాలనా వైఫల్యాల్ని జనంలోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డికి ఖర్గే, రాహుల్ దిశానిర్దేశం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి ఎఐసిసి అగ్రనేతలతో సమావేశమయ్యారు.

మంత్రివర్గ విస్తరణతదనంతర పరిస్థితులను వారికి వివరించారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో పలువురు మంత్రుల శాఖల్లో మార్పులపైనా చర్చించినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం రేవంత్‌రెడ్డి వద్దే 11 శాఖలు ఉండగా కీలకమైన మున్సిపల్, హోం, విద్యాశాఖలు సైతం ముఖ్యమంత్రే చూస్తున్నారు. కొత్తవారికి కేటాయించే శాఖలపై సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది. ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణనను జనంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్రంలో రెండు బహిరంగసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి అధిష్ఠానానికి వివరించారు. ఈ సభలకు రావాలని ఖర్గే, రాహుల్‌గాంధీకి ఇప్పటికేన సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన తేదీలు ఖరారు చేయాలని కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాబోయే >>2

# త్వరలో తెలంగాణలో ఐఐఎం!
## కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ఐఐఎం ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. తెలుగు సెంటిమెంట్, సంస్కృతీ తనకు తెలుసని అన్నారు. ఒడిశాలో కూడా తెలుగు మాట్లాడేవారు ఉన్నారని తెలిపారు. ప్రధాని మోడీ 11 ఏండ్ల పాలనపై నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతుందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఆరు కోట్ల ఇండ్లు కట్టామని తెలిపారు. మరో రెండు కోట్ల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణలో వందల కిలోమీటర్ల రైల్వే, జాతీయ రహదారుల నిర్మాణం >>2


## భారత్ యువకునిపై అమెరికా పోలీసుల దాష్టీకం

**న్యూయార్క్, జూన్ 10:** ఎన్నోఆశలతో స్వయం సమృద్ధి లక్ష్యంగా అమెరికాలోకి అడుగుపెట్టిన భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం సర్వత్రా విమర్శల పాలవుతోంది. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన అతడ్ని సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. ఇదుకు సంబంధించిన వీడియో




వైరల్ అయ్యింది. ఈ ఘటనను భారతీయులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌లోని యుఎస్ రాయబార కార్యాలయం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుందని పేర్కొంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి తమ దేశంలోకి ప్రవేశించే హక్కు లేదని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. 'మా దేశంలోకి వచ్చే చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యుఎస్‌ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యూఎస్ చట్టాలను ఉల్లంఘించడాన్ని మేము సహించము. వారిని మా దేశంలోకి అనుమతించబోము' అని భారత్‌లోని యూఎస్ ఎంబసీ తన ట్వీట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, >>2

# విద్యుత్ ఉద్యోగులకు రూ. కోటి బీమా
## బ్యాంకర్లతో ఒప్పందం: డి.సిఎం భట్టి




మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు ప్రమాద బీమాపై బ్యాంకర్లతో ఒప్పందం కుదుర్చుకున్న డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 50 వేల మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుసుకున్నట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైరాబాద్ ప్రజాభవన్‌లో మంగళవారం ఆయన ప్రమాద బీమాపై బ్యాంకర్లతో ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల యోగక్షేమాల గురించి ఆలోచించి ఈ ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర జిడిపి పెరుగుదలకు విద్యుత్ శాఖ ఇందనంగా ఉపయోగపడే ప్రధాన విభాగమన్నారు. ఉద్యోగికి ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, అటువంటి పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చామని చెప్పారు.

శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు, నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరిగడంతో పాటు, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యాపరమైన ఆర్థిక సహాయం లోను రుణాలు అందించి చేయూతను ఇవ్వనున్నారని తెలిపారు. విద్య, వివాహ లోన్తో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. 2023తో పోలిస్తే 2025లో పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని వెల్లడించారు. గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకున్నారని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారి రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తున్నట్లు వివరించారు. గత పది ఏళ్ల ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవ >>2

## 'సినిమా సిటీ'కి భారీ ప్రణాళిక
### డిపిఆర్ సిద్ధం చేయాలని డి.సిఎం భట్టి ఆదేశం
### 14న గద్దర్ అవార్డుల ప్రదానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్10:** సినిమా సిటీ కి హైదరాబాద్ నగరాన్ని రాజధానిగా మార్చేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క సమాచార శాఖ కమిషనర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రులు, సబ్ కమిటీ సభ్యులైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదును సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా షూటింగ్ చేయాలంటే పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ వంటి వివిధ శాఖల నుంచి విడివిడిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది, ఫలితంగా >>2



# నేడు కమిషన్ విచారణకు కెసిఆర్
## కుంగిన మేడిగడ్డపై ఆయన సమాధానం ఏమిటో?

### వివాదాస్పదమైన ఈటల మాటలు
### పొంతనలేని హరీష్ జవాబులు
### మాజీ సిఎంకు సంఘీభావంగా భారీగా శ్రేణులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్10:** మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగిందని, కాళేశ్వరం నిర్మాణాన్ని కేబినెట్ ఆమోదించిందని, ఇటీవల ఆర్థిక శాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్ పిసి ఘోష్ కమిషన్ ఎదుట చెప్పిన మాటలు వివాదస్పద మయ్యాయి. మంత్రుల సబ్ కమిటీకి మేడిగడ్డ నిర్మాణానికి సంబంధమే లేదని అదే సబ్ కమిటీలో ఒక సభ్యునిగా ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈటల వ్యాఖ్యలను ఖండించారు. 2016 మార్చి 1న మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. రెండు వారాల తర్వాత 2016 మార్చి 15న రీ ఇంజనీరింగ్ ఆఫ్ ప్రాజెక్టులపై >>2



## మళ్లీ చురుకుగా రుతుపవనాలు
### బంగాళాఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల కదలికలో మార్పులు చోటు చేసుకున్నాయి. రుతుపవనాలు మళ్లీ చురుకుగా కదులుతున్నాయి. వీటితో పాటు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనాల ప్రభావంతో భారీ వర్షాలు కురువనున్నట్లు మంగళవారం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 11న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడునుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక జూన్ 14న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. వీటికి రుతుపవనాలు తోడవనున్నాయి. దీంతో రాష్ట్రంలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో దక్షిణాది రాష్ట్రాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని ఐఎండి హెచ్చరించింది. ఇక మంగళవారం నుండి 13వ తేదీ మధ్య రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. జూన్ 12న తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణ, >>2

## 7వేలు దాటిన కరోనా కేసులు
### 68 మంది మృతి

**న్యూఢిల్లీ,జూన్ 10:** దేశంలో కరోనా వ్యాప్తి రోజు రోజుకూ పెరుగుతోంది. గత 24 గంటల్లో 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. సోమవారం ఉదయం 8 గంటల నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకూ 324 మందికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. దీంతో దేశంలో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలకు పైబడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా కరోనాకేసులు 7644గా నమోదయ్యాయి. అలాగే కొనసాగుతున్న కేసులు కరోనాతో చికిత్స పొందుతున్నవారు 6815కు చేరారు. ఒక్కరోజులోనే 324 కేసులు పెరిగాయి. అత్యధికంగా నిన్న ఒక్కరోజే కర్ణాటకలో 136 మందికి పాజిటివ్‌గా తేలింది. ఆ తర్వాత గుజరాత్‌లో 129 కేసులు >>2

## బోగస్ విద్యాసంస్థల ఏరివేత
### తాజాగా నాలుగు సంస్థలకు నోటీసులు
### జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్
### ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి రాష్ట్రంలో కొనసాగుతున్న బోగస్ విద్యా సంస్థల కట్టడికి చర్యలు ప్రారంభించింది. గతంలో వేరే రాష్ట్రంలో కొనసాగుతున్న అగ్రికల్చర్ యూనివర్సిటీ పేరుతో హైదరాబాద్‌లో అడ్మిషన్లు తీసుకుని విద్యార్థులను మోసం చేసిన సమయంలో వారిపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యేలా చూసిన ఉన్నత విద్యా మండలి.. తాజాగా గుర్తింపు లేకుండా కొనసాగుతున్న 4 విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 13లోగా పూర్తి వివరాలను ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. జులై మొదటి వారంలో ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి చేపడుతున్న కార్యక్ర >>2



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న చైర్మన్ బాలకిష్టారెడ్డి

# రాష్ట్రంలో యుఎఇ పెట్టుబడులు



మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్న యుఎఇ కంపెనీల ప్రతినిధులు

### రాష్ట్రానికి చెందిన ఐదు కంపెనీలతో శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ ఒప్పందాలు
### రూ. 2125 కోట్ల పెట్టుబడులు, 5020 మందికి ఉపాధి: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో యుఎఇకు చెందిన శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రూ.2125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు రాష్ట్రానికి చెందిన అయిదు స్థానిక కంపెనీలతో ఈ రెండు సంస్థలు మంగళవారం సచివాలయంలో అవగాహన ఒప్పందం చేసుకున్నాయన్నారు. కొత్తగా మరో 5020 మంది తెలంగాణ యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం అని ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. 18 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. యేడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చామని, ఫలితంగా ప్రైవేట్ రంగంలో లక్షమందికిపైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి అని మంత్రిపేర్కొన్నారు. ఈ ప్రయాణంలో ఈరోజు మరో గొప్ప >>2



విదేశీ పర్యటనలకు వెళ్లివచ్చిన ఎంపీల బృందంతో మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ

# విదేశ పర్యటనలు చేసిన ఎంపిల బృందంతో ప్రధాని భేటీ

**న్యూఢిల్లీ,జూన్ 10:** ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత, భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌తో ప్రధాని మోడీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈబృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి. ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బిజెపి, ఒకటి జెడి(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు.

కాంగ్రెస్, డిఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు. వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బిజెపి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జెడి(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డిఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఎఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు. ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షిద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# బోగస్ విద్యాసంస్థల ఏరివేత

>> మాలపై ఆయన మంగళవారం మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు కొన్ని విద్యా సంస్థలపై తమకు ఫిర్యాదు చేశారని.. వారి ఫిర్యాదు మేరకు తాము నాలుగు విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆయా సంస్థలకు గుర్తింపు ఎవరిచ్చారు.. ఏ యూనివర్సిటీ తరపున అడ్మిషన్లు తీసుకుంటున్నారు.. ఎప్పటి నుంచి అనుమతులు ఉన్నాయి.. తదితర పూర్తి వివరాలను ఇవ్వాలని పేర్కొంటూ ఈ నెల 3న నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ నెల 13 లోపుగా వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొనట్టు తెలిపారు. వారి ఇచ్చే సమాధానం మేరకు తాము తదుపరి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తామని తెలిపారు. బోగస్ విద్యా సంస్థలు వేరే యూనివర్సిటీ పేరు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నాయని.. వాటిలో ఉన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నట్టు తమకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని.. ఈ నేపథ్యంలోనే పూర్తి వివరాలను ఇవ్వాలని ఆయా విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. బోగస్ విద్యా సంస్థల్లో, యుజిసి, ఎఐసిటిఇ గుర్తింపు లేని సంస్థల్లో విద్యార్థులు చేరకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇఏపి(ఎ్) సెట్-2025కి సంబంధించిన కౌన్సెలింగ్‌ను జులై మొదటి వారంలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఆగస్టు 4లోపుగా ఎఐసిటిఇ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను పూర్తిచేయాలని సూచించిన నేపథ్యంలో జులై మొదటి వారంలో కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే బి కేటగిరి సీట్లకు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై ప్రభుత్వానికి ప్రతిపాదించామని తెలిపారు. అలాగే బి కేటగిరి సీట్ల కౌన్సెలింగ్ గత ఏడాది జులై 31కి జారీ చేసిన నేపథ్యంలో ఈ ఏడాది కూడా అంతకంటే ముందే జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. డీమ్డ్ టు బి యూనివర్సిటీలపై కేసు హైకోర్టులో కొనసాగుతోందని తీర్పు అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ విద్యార్థులకు 142 క్రెడిట్స్‌తో సిలబస్‌ను రూపొందించనున్నట్టు తెలిపారు. వారం రోజుల్లో యూనివర్సిటీ విసిలతో సమావేశం నిర్వహించిన తుది నిర్ణయం ప్రకటించనున్నట్టు తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు ఉన్నత విద్యలో తీసుకునే కోర్సులు తద్వారా వారికి ఉండబోయే కెరీర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మొబైల్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. త్వరలోనే దీనిని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై అధ్యయనం చేశామని.. వాటిపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని తెలిపారు. కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వం సూపర్‌విజన్ చేయడం కోసం కోచింగ్ సెంటర్ల వివరాలను ఇవ్వాలని సూచించిన నేపథ్యంలో కోచింగ్ సెంటర్లపై అధ్యయనం చేసినట్టు తెలిపారు.

# గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ వాయిదా

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 1388 గ్రూప్-3 పోస్టులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ వాయిదా పడింది. ముందుగా గ్రూప్-2 నియామకాలన ప్రక్రియను పూర్తి చేసిన తరువాత.. గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించాలని ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్(టిజిపిఎస్‌సి)కి విజ్ఞప్తి చేయడంతో.. కమిషన్ ఈ నెల 18 నుంచి నిర్వహించాల్సిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను వాయిదా వేస్తున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రూప్-3 పోస్టుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం తాత్కాలికంగా వాయిదా వేయబడిందని.. తదుపరి తేదీలను తగిన సమయంలో ప్రకటిస్తామని కమిషన్ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 18 నుంచి జులై 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కొనసాగించనున్నట్టు కమిషన్ ఈ నెల 6న ఒక ప్రకటనలో తెలిపింది.

# విచారణకు కెసిఆర్

>> అధ్యయనానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం నియమించింది. ఈ విషయాన్ని మంత్రి తుమ్మల ఆధారాలతో సభా బయటపెట్టారు. 9వ తేదీన కమిషన్ ఎదుట హాజరైన మాజీ నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీష్‌రావు కూడా పొంతనలేని సమాధానాలిచ్చారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ, వ్యాప్కోస్ సూచించినందుకే మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించినట్లు హరీష్‌వు కమిషన్ ఎదుట వాంగ్మూలమిచ్చారు. కానీ 2015 ఏప్రిల్ 2వ తేదీనాడే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించేందుకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారీ చేయాలని ఇరిగేషన్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి లెటర్ రాశారు. దాని ఆధారంగా 2015 ఏప్రిల్ 13న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించేందుకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారుచేసే బాధ్యతను కన్సల్టెన్సీ కంపెనీకి అప్పగిస్తూ ప్రభుత్వం అనుమతిస్తూ జీవో ఇచ్చింది. కన్సల్టెన్సీ సూచనల ఆధారంగా మేడిగడ్డ నిర్మించిందని హరీష్ రావు చెప్పిన మాటలకు.. ప్రభుత్వం ఉత్తర్వులకు పొంతన లేకపోవటం గమనార్హం. మేడిగడ్డ నిర్మించాలని ముందుగానే డిసైడయిన ప్రభుత్వం.. అక్కడ డిపిఆర్ తయారీ చేసే బాధ్యతనే వాప్కోస్కు అప్పగించిందని అర్థమవుతోంది. దీంతో పిసి ఘోష్ కమిషన్ ఎదుట ఎవరు నిజాలు చెబుతున్నారు.. ఎవరు అబద్ధాలాడుతున్నారనే.. ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ బుధవారం విచారణ కమిషన్ ఎదుట ఏమని వాంగ్మూలమిస్తారనే ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రాజెక్టుకు ఎంచుకున్నస్థలం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు స్థలం మార్పు, డిజైన్లలోపం, నాణ్యతలోపం, నిర్వహణ లేకపోవటం, బ్యారేజీ కుంగిపోవటం.. కేబినేట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన ఆరోపణలు, ప్రాజెక్టు పూర్తి కాకముందే బిల్లుల చెల్లింపులు, వీటితో పాటు విజిలెన్స్, ఎన్డీఎస్ఏ లేవనెత్తిన అంశాలపై కెసిఆర్ ఏం సమాధానమిస్తారనేది ఆసక్తి రేపుతోంది. కాళేశ్వరం కమిషన్ విచారణ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో మరోసారి హరీష్‌రావు భేటీ అయ్యారు. మంగళవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీష్‌రావు... కెసిఆర్‌తో సమావేశమయ్యారు. బుధవారం ఉదయం 11-30 గంటలకు కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుకానున్నారు. దీంతో కమిషన్ ముందు చెప్పాల్సిన అంశాలపై హరీష్ రావుతో కెసిఆర్ చర్చించినట్లు సమాచారం. కాగా, నిన్న జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు హరీష్ రావు విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. విచారణ తర్వాత నేరుగా ఫామ్ హౌస్‌కు వెళ్లిన హరీష్ రావు, కెసిఆర్‌తో దాదాపు 5 గంటల పాటు భేటీ అయ్యారు. మంగళవారం కూడా కెసిఆర్‌తో భేటీ అయిన హరీశ్‌రావు కమిషన్ వద్ద మాట్లాడాల్సిన అంశాలను, సమర్పించాల్సిన పత్రాలను సిద్ధం చేసినట్లు సమాచారం. కమిషన్ ఆరా తీస్తున్న ప్రధానమైన అంశాలేంటీ? కెసిఆర్ అడిగి తెలుసుకున్నారని సమాచారం.

ఈ నేపథ్యంలో బుధవారం ఓపెన్ కోర్టు విచారణలో కెసిఆర్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. కాగా, కెసిఆర్ విచారణ నేపథ్యంలో ఆయనకు సంఘీభావం ప్రకటించేందుకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు,నాయకులు తరలి రావాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌కు చేరుకొని జిల్లాల నేతలకు ఫోన్లు చేశారని సమాచారం. విచారణ జరిగే బిఆర్కే భవన్ వరకు భారీగా కార్యకర్తలు మోహరించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన సాగర హారాన్ని తలపించేలా కార్యకర్తలను మోహరింప చేసేందకు బిఆర్ఎస్ ప్లాన్ చేసినట్లు సమాచారం. కెసిఆర్ బిర్కే భవన్‌లోకి ఎంట్రీ అయినప్పటి నుంచి బయటికి వచ్చే వరకు భారీగా జనాలు బయట ఉండేలా బిఆర్ఎస్ ప్లాన్ చేసింది.

# యుఎఇ పెట్టుబడులు

>> అడుగు ముందుకు వేశామని అన్నారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా దూసుకెళ్తున్న తెలంగాణ పురోగతిలో భాగస్వామ య్యేందుకు ముందుకొచ్చిన యుఎఇకి చెందిన ప్రముఖ కంపెనీలు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్‌ను ప్రభుత్వం తరఫున సాదరంగా ఆహ్వానిస్తున్నాం అని అన్నారు. శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్‌లో రూ.1360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్‌లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్‌లో రూ.255 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి అని తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమే. రాబోయే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్ టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో లో మరో రూ.24వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంసిద్ధత వ్యక్తం చేశాయి అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ రెండు కంపెనీలు రాబోయే మూడేళ్లలో బయోటెక్ రంగంలో తినుబండారాల్లో చక్కెర శాతాన్ని తగ్గించడం, యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్ మెంట్ ఉత్పత్తులు, పబ్లిక్ సెక్టార్‌లో ఫోర్త్ సిటీ, ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి, తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన వీరికి ప్రత్యేక ధన్యవాదాల్లు అని చెప్పారు. కొందరు రాష్ట్రానికి పెట్టుబడులు రావడంలేదు, పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వారికి మేం తీసుకొస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉద్యోగాలు కనిపించడం లేదా..? ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలి అని కోరారు. ఇక్కడి యువత ప్రతిభే మాకున్న పెద్దఆస్తి. డిగ్రీ, ఇంజనీరింగ్ పట్టా తీసుకుని బయటికొచ్చే విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదనే ఫిర్యాదు పారిశ్రామికవేత్తల నుంచి తరచూ వస్తుందన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. మీ అందరి భాగస్వామ్యంతో కోర్సులకు రూపకల్పన చేసి.. మీకు కావాల్సిన మానవ వనరులను రెడీమేడ్ గా అందిస్తున్నాం. మీకు ఖర్చు, శ్రమ తగ్గిస్తున్నాం అని పారిశ్రామికవేత్తలకు వివరించారు.

తెలంగాణ ఒక రాష్ట్రం కాదు. అవకాశాల గని. ప్రతిభకు కేరాఫ్ అడ్రస్. కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలకు కేంద్రం అన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు గమ్యస్థానం. మీ ఎదుగుదలే మా రాష్ట్రాభివృద్ధి అని నమ్మే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. అందుకే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని వారిని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాయ్ డిన్ రోచ్, శైవ గ్రూప్ ఛైర్మన్, సిఈఓ అమిత్ జగన్నాథ్ వర్మ, టారనిస్ కేపిటల్ సిఈఓ నికోలస్ ఎస్.బింగ్ హామ్, రివలేషన్స్ బయోటెక్ ఎండి రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజాం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ సిఈఓ సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పాండురంగా రావు తమ్మినేని, యంత్ర టెక్ కంట్రోల్స్ సిఈఓ సమీర్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్10:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. హరీష్‌రావుపై దాఖలైన ఎన్నికల పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఎన్నికల సమయంలో తప్పుడు వివరాలను వెల్లడించాడని చక్రధర్‌గౌడ్ హైకోర్టులో పిటిషన్ వేశాడు. మంగళవారం చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. హరీష్ రావు తరుఫున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాంచందర్‌రావు వాదనలు వినిపించారు. పిటిషనర్ ఎలాంటి ఆధారాలు నిరూపించకపోవడంతో న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది.

## తెలంగాణలో ఐఐఎం!

>> యాలకు సైతం అనుమతి ఇచ్చాం. నెలనెలా ప్రతి వ్యక్తికి కేంద్రమే ఐదు కిలోల ఉచిత బియ్యం ఇస్తుందని తెలిపారు. సమ్మక్క సారక్క విశ్వవిద్యాలయం, నవోదయ విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు ఏర్పాటు చేశామని, చిరువ్యాపారులకు ముద్రయోజనకింద గ్యారంటీ లేకుండా లోన్స్ ఇస్తున్నామని తెలిపారు.

## రుతుపవనాలు

>> ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు, గోవా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్, మరి కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## రూ. కోటి బీమా

>> డంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడి పోయామన్నారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం కలిగి ఉన్నామన్నారు. అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్‌వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని వివరించారు.

## పోలీసుల దాష్టీకం

>> రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కుచెందిన ఓవిద్యార్థి న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అక్కడి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నేలపై పడుకోబెట్టి, చేతులకు బేడీలు వేశారు. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరే కంగా అమెరికాలోకి ప్రవేశించావని చెప్తూ తిరిగి వెనక్కిపంపించారు. ఎయిర్‌పోర్ట్‌లో ఈ వీడియో తీసిన కునాల్ జైన్ అనే ప్రవాస భారతీయుడు సోషల్‌మీడియాలో పోస్ట్‌చేశాడు. కలలను సాకారం చేసుకోవడానికి వచ్చానని, ఎవరికీ హాని తలపెట్టేందుకు రాలేదని, విద్యార్థి బోరున విలపిస్తున్నా పట్టించుకోకుండా నేరస్థుడి పట్ల వ్యవహరించినట్టు ప్రవర్తించారని చెప్పాడు.

## వారం - వర్జ్యం

తేది : 11-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు
పౌర్ణమి మ.11.11
జ్యేష్ఠ రా.8.08
వర్జ్యం ఉ.9.17-ఉ.11.00
దు.ఉ.11.42- మ.12.34
శుభసమయం : ఉ.6.15-6.50
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

మేషం:వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైై చికాకులు పెట్టినా జీవిత భాగస్వామి సాయంతో పూర్తిచేస్తారు.

వృషభం : శ్రమకు తగిన ఫలితం కష్టమే. బంధువుల నుండి శుభవార్తలు అందు కొంటారు.

మిథునం: ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

కర్కాటకం : ముఖ్యమైన వ్యవహారాలు సత్తనడకన సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

సింహం:సంతానంనకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

కన్య :నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు.

తుల : కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. మాట పట్టింపులు ఏర్పడతాయి.

వృశ్చికం:నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.


ధనుస్సు: బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వివాహ యత్నాలు కొంతవరకు కలిసివస్తాయి.

మకరం: విద్యార్థులకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుండును.

కుంభం:సంతానం నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. షేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

మీనం :సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కొత్త మంత్రులు వాకిటిశ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, డిప్యూటీ స్పీకర్ రాంచంద్ర నాయక్ మంగళవారం డిప్యూటీ సిఎం భట్టిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న దృశ్యం

# మన జనాభా 146 కోట్లు

>> భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతోందని యూఎన్ కితాబిచ్చింది. ప్రస్తుతం భారతదేశ జనాభా 146 కోట్ల దరిదాపుల్లో ఉంది. రాబోయే 40 ఏళ్లలో భారత జనాభా 170 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరొచ్చు. ఆ తర్వాతి నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని సమితి విశ్లేషించింది. భారత్‌లోని 68 శాతం జనాభా 15 నుంచి 64 ఏళ్లలోపు వయో వర్గానికి చెందినది. ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్. అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూప్‌లో ఉండటం అనేది భారత్‌కు కలిసొచ్చే అంశం. వర్కింగ్ ఏజ్‌లోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతిని సాధిస్తుంది. భారత జనాభాలో 10-24 ఏళ్లలోపు వారు 26శాతం, 14 ఏళ్లలోపు వారు 24శాతం, 10-19 ఏళ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు. 65 ఏళ్లకుపైబడిన వారు భారత్‌లో కేవలం 7 శాతం మందే ఉన్నారు. ప్రజల ఆయుష్షు పెరుగుతున్నందున రాబోయే కొన్ని దశాబ్దాల్లో 65 ఏళ్లకుపైబడిన వయో వర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగొచ్చు. 2025 నాటికి భారత దేశంలోని పురుషుల సగటు ఆయుష్షు 71 ఏళ్లుగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉంది.ప్రపంచ దేశాల్లో సంతానోత్పత్తి సంక్షోభం ఏర్పడిందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. కుటుంబ నియంత్రణ చర్యలు, గర్భనిరోధక సాధనాల వినియోగం, లైంగిక ఆరోగ్యం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎవరికి వారుగా సంతానోత్పత్తి నిర్ణయాలను తీసుకోవాలని నివేదికలో పేర్కొంది. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వారి వ్యక్తిగత సంతానోత్పత్తి లక్ష్యాలను గుర్తించలేకపోయారని, జనాభా అంశంలో ప్రస్తుతానికి ఇదే నిజమైన సంక్షోభమని అని సమితి హెచ్చరించింది. 1970వ దశకం నాటికి భారతీయ మహిళల సగటు సంతానోత్పత్తి రేటు ఐదుగురు పిల్లలని, కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని యూఎన్ఎఫ్ భారత విభాగం ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నర్ తెలిపారు. భారత ప్రభుత్వం చొరవ వల్ల మహిళల్లో అన్ని రకాల అవగాహన పెరిగింది. ఇప్పుడు భారతీయ మహిళలు సగటున ఇద్దరు పిల్లలకే జన్మనిస్తున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో సంభవించే మహిళల మరణాలు తగ్గిపోయాయి. అయితే ఈవిషయంలో భారత్‌లోని వివిధ రాష్ట్రాలు,కులాలు, ఆదాయవర్గాల్లో తేడాలున్నాయి.

సంతానం ఎంత మంది ఉండాలనే దానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. సంతానోత్పత్తిలో ప్రజలకు స్వేచ్ఛను కల్పిస్తూ, ఆర్థిక ఉన్నతిని సాధించే గొప్ప అవకాశం భారత్ ఎదుట ఉందని ఆండ్రియా పేర్కొన్నారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభాతగ్గుదల ప్రారంభం అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు. 1960లో భారతీయ జనాభా 44 కోట్లు ఉండేదని, ఆ సమయంలో మహిళలు కనీసం సగటున ఆరుగురిని కనేవారని, అప్పట్లో గర్భనిరోధక విధానాలు తక్కువ అని, ప్రాథమిక విద్య కూడా తక్కువగా ఉండేదన్నారు. కానీ రిప్రొడక్టివ్ హెల్త్‌కేర్‌పై అవగాహన పెరగడంతో ఫెర్టిలిటీ రేటు తగ్గుతూ వచ్చిందన్నారు. ప్రస్తుతం సాధారణ భారతీయ మహిళ ఇద్దరికి జన్మనిస్తోందని రిపోర్టులో పేర్కొన్నారు. 1970లో అయిదుగుర్ని కనేవాళ్లు, ఇప్పుడు ఆ సంఖ్య రెండుకు చేరిందని, పునరుత్పత్తి ఆరోగ్య విషయంలో భారతీయ మహిళల్లో అవగాహన పెరిగిందని యూఎన్ఎఫ్‌పీఏ ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నర్ తెలిపారు. మెటర్నటీ మోర్టాలిటీ కూడా తగ్గినట్లు తేల్చారు.

# మంత్రుల శాఖల్లో మార్పులు!

>> రోజుల్లో కాంగ్రెస్ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఖర్గే, రాహుల్‌గాంధీలు రేవంత్‌కు దిశానిర్దేశం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టంచేశారు. బిజెపి వైఫల్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేలా చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు అధిష్ఠానం పిలుపు మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లారు. ఇదే సమయంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు కూడా అధిష్ఠానం నుంచి పిలుపు అందింది. భట్టి మంత్రుల సమావేశంలో ఉండగా ఫోన్ రాగా, శాఖల మార్పులపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. వెంటనే ఢిల్లీకి రమ్మని కబురు అందింది. మంత్రివర్గంలో శాఖల కేటాయింపుపై అధిష్ఠానంతో చర్చలు వారు కూడా భాగస్వామ్యం కానున్నట్లు తెలుస్తోంది. జూన్ 8న మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, వివేక్‌కు ఇంకా శాఖలు కేటాయించలేదు. ఈ ముగ్గురికి శాఖల కేటాయింపుతో పాటు మిగతా సీనియర్ మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేర్పులు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే 11 శాఖలు ఉండగా కీలకమైన మున్సిపల్, హోమ్, విద్యాశాఖలు సైతం ఆయనే చూస్తున్నారు. సీనియర్ మంత్రులకు శాఖల్లో మార్పులు చేయడమా? లేకుంటే కొత్తవారికి శాఖలు కేటాయింపుతోనే సరిపెడతారా? అనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అలాగే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న మరో మూడు మంత్రి పదవుల భర్తీపై కూడా చర్చించనున్నారని సమాచారం. మంత్రివర్గంలో చోటు వస్తుందని ఆశించిన పలువురు సీనియర్లు అలక మీద ఉన్నారు. వీరిని రాష్ట్ర కాంగ్రెస్ ఇప్పటికే బుజ్జగించింది. ఈ విషయం కూడా హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. సిఎంతో పాటు మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో ఉండటంతో ఎవరి శాఖలు మారుతాయని జోరుగా రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

# 'సినిమా సిటీ'కి భారీ ప్రణాళిక

>> సినీ పరిశ్రమ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ సమస్యను పరిష్కరించేందుకు సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల నుంచి ఇవ్వాల్సిన అనుమతులను ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఒక అధికారిని నియమించి వారి ద్వారా అన్ని శాఖల నుంచి అనుమతులు త్వరితగతన ఇప్పించేలా సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో షూటింగులు జరగడం మూలంగా పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాలు ఇతర వస్తువులు అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు మంజూరు చేసింది, ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి వాటి వివరాలను వచ్చే సమావేశం నాటికి తీసుకురావాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించారు. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ పై ఏర్పాటుచేసిన ఆర్‌సిఎస్ కమిటీనీ వచ్చే సమావేశానికి పిలిపించాలని సూచించారు. ఈనెల 14న ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఫంక్షన్ ను న భూతో.. న భవిష్యత్తు అన్నట్టుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ రంగ ప్రముఖుల అందరిని ఆహ్వానించాలని, తెలుగు సినిమాతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సినీ నటులను గుర్తించి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. సమావేశంలో ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు, హోం శాఖ స్పెషల్ సిఎస్ రవి గుప్తా, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఎఫ్డిసి డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 7వేలు దాటిన కరోనా కేసులు

>> వెలుగు చూశాయి. కేరళలో 96 మందికి పాజిటిగా తేలింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం కేరళలో అత్యధికంగా 2053 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,109 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 747 కేసులు, ఢిల్లీలో 691, కర్ణాటకలో 559 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. తాజా కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6,815కి పెరిగింది. గత 24 గంటల్లో మూడు మరణాలు సంభవించాయి. ఢిల్లీ, జార్ఖండ్, కేరళలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ముగ్గురు మరణించారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 68కి పెరిగింది. ఇక ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా వైరస్ నుంచి 7644 మంది కోలుకున్నారు. మరోవైపు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది సంసిద్ధతను తనిఖీ చేసేందుకు కేంద్రం మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. అన్ని దవాఖానాలలో ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్స్, వెంటిలేటర్లు, ఇతరఅత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్స్ ఎన్‌బీ1.8.1 కారణంగా తెలుస్తున్నది. తాజాగా ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇండియన్ సార్స్ కోవ్2 జినోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) డేటా ప్రకారం.. దేశంలో ఈ వేరింట్ కేసులు 163 రికార్డయ్యాయి. మహారాష్ట్రలో అత్యధికంగా 89 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత తమిళనాడు (16), కేరళ (15), గుజరాత్ (11), ఆంధ్రప్రదేశ్ (6), మధ్యప్రదేశ్ (6), పశ్చిమ బెంగాల్ (6) కేసులు వెలుగు చూశాయి.

# రాష్ట్రంలో తగ్గనున్న బీరు, మద్యం ధరలు!

### టిజిబిసిఎల్ నోటిఫికేషన్‌కు అనూహ్య స్పందన

### 92 కంపెనీలు, 604 కొత్త బ్రాండ్ల రాక

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో మద్యం ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉంది. టిజిబిసిఎల్ నోటిఫి కేషన్‌కు అనూహ్యంగా 92 కంపెనీలు, 604 కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టడానికి ఆసక్తి చూపాయి. అందులో భారతీయ, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ పరిణామం మార్కెట్లో పోటీని పెంచుతుందని, ధరలు తగ్గవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బీర్ సరఫరా సమస్యలు, యుబిఎల్ బకాయిలు వంటివి గతంలో కొరతకు దారితీశాయి. అయితే ప్రభుత్వ చర్చలతో సరఫరా తిరిగి ప్రారంభమైంది. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పారదర్శకంగా విధానాలను అనుసరిస్తూ, ధరల సవరణ, నాణ్యతపై దృష్టి సారించింది. త్వరలోనే మద్యం ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు, ప్రభుత్వవర్గాలు అంచనా వేస్తున్నాయి.

రాష్ట్రంలో మద్యం మార్కెట్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిబిఎల్) నూతన మద్యం బ్రాండ్ల ప్రవేశానికి గత ఫిబ్రవరిలో జారీచేసిన నోటిఫికేషన్‌కు అసాధారణ స్పందన లభించింది. ఈ పరి ణామం మార్కెట్‌లో పోటీని గణనీయంగా పెంచు తుందని, ఫలితంగా బీరు, మద్యం ధరలు తగ్గుతాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. టిజిబిఎల్ ఆహ్వానించిన దరఖాస్తులకు అనూ హ్యమైన స్పందన లభించడం రాష్ట్ర మద్యం రంగంలో నూతన అధ్యాయానికి సంకేతమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మొత్తం 92 కంపెనీలు 604 కొత్త బ్రాండ్లను తెలంగాణ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టేందుకు ఉత్సాహం చూపాయి. వీటిలో 331 భారతీయ మద్యం బ్రాండ్లు కాగా, 273 విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ విస్తృత శ్రేణి ఎంపికలు వినియోగదారులకు అనేక ప్రయోజనాలను చేకూరుస్తాయి. కొత్తగా 47 కంపెనీలు 386 బ్రాండ్లను ప్రతిపాదించగా, ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న 45 సరఫరా కంపెనీలు మరో 218 బ్రాండ్లను ప్రవేశపెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 51 కంపెనీలు1,031 రకాల మద్యాన్ని టిజిబిఎస్‌లకు సరఫరా చేస్తున్నాయి. ఈ కొత్త బ్రాండ్ల రాకతో వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి




వస్తాయి. బీర్ సరఫరాలో గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించడంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్) వంటి ప్రముఖ బీర్ తయారీ సంస్థ సరఫరాను నిలిపివేయడంతో మార్కెట్‌లో కొరత ఏర్పడింది. టిజిబిసిఎల్‌కి యుబిఎల్ నుంచి సుమారు రూ.658 కోట్ల బకాయిలు, అలాగే మొత్తం మద్యం రంగానికి రూ.3,600 కోట్ల బకాయిలు ఉన్నట్లు సమాచారం. అయితే, ఇటీవల ప్రభుత్వం యుబిఎల్ మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో కింగ్‌ఫిషర్, హైనెకెన్ వంటి ప్రముఖ బ్రాండ్ల సరఫరా తిరిగి ప్రారంభమైంది. బకాయిల చెల్లింపును దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. గత ప్రభుత్వం నుంచి సుమారు రూ.2,400 కోట్ల బకాయిలు వారసత్వంగా వచ్చాయని అధికారులు వెల్లడించారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మద్యం మార్కెట్‌ను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా విస్తరించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. కొత్త బ్రాండ్ల ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్‌లో నిర్వహించడంతో పాటు, దరఖాస్తులను పది రోజుల పాటు ప్రజల అభిప్రాయాల కోసం అందుబాటులో ఉంచాలని టిజిబిఎల్ నిర్ణయించింది.

ధరల సవరణపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సిఫారసుల ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. సంస్థల సరఫరా సామర్థ్యం, నాణ్యతను కూడా నిశితంగా పరిశీలిస్తారు. ఈ చర్యలన్నీ మార్కెట్ స్థిరత్వానికి దోహదపడటమే కాకుండా, వినియోగదారులకు అధిక ఎంపికలను అందిస్తాయి. దీంతో ధరలుతగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించే అవకాశం ఉంది. 2024-25ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ రూ.34,600 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

కొత్త బ్రాండ్ల ప్రవేశంతో వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు లభించడమే కాకుండా, కంపెనీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొంటుంది.

ఇది దీర్ఘకాలంలో ధరల స్థిరీకరణకు, లేదా తగ్గుదలకు దారితీయవచ్చు. రాష్ట్ర ఆదాయంలో మద్యం అమ్మకాలు కీలక పాత్ర పోషిస్తాయి కాబట్టి, ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, వినియోగదారుల సౌకర్యానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

## నేడు ఇ సెట్-2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

### 93.87 శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన టిజి ఈ సెట్-2025 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఈ సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో నిర్వహించి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నారు. ఈ సెట్-2025లో 93.87 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్-2025 పరీక్ష మే 12న 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించగా.. ఫలితాలను మే 24న ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలోలో విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మెటలార్జికల్ ఇంజినీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్-2025కి 19,672 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 18,928 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 17,768 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్‌కి బాలురు 12,326 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,835 మంది హాజరైతే అందులో 10,972 మంది(92.71శాతం) అర్హత సాధించారు. బాలికల విషయానికొస్తే 7346 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 7093 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 6796 మంది(95.81శాతం)అర్హత సాధించారు.

## ఓటర్లకు అందుబాటులో పోలింగ్ కేంద్రాలు

### సిఇఒ సుదర్శన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైద రాబాద్, జూన్ 10:** రాష్ట్రంలో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లను విడగొట్టి కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటువేసే సదుపాయం కల్పించాలన్నారు. ఓటర్ ఐడీలో మార్పులు, చేర్పుల విషయంలో ప్రజలకు బీఎల్‌ఓలు సహకరించాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ కార్యాలయము
టెండర్ నోటీసు సంఖ్య.T5/01/2025-26 (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్ - మల్కాజ్‌గిరి తేది: 09.06.2025
మేడ్చల్ జిల్లాలో (35) పనులకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించనైనది. పనులు : 35 పనులు. అంచనా విలువ : (సుమారు) రూ.190.26 లక్షలు. దరఖాస్తు తీసుకొనుటకు చివరి తేది: 17.06.2025 సాయంత్రం 5.00 గంటల వరకు. టెండర్ షెడ్యూల్ పొందుటకు చివరి తేది: 17.06.2025 సాయంత్రం 5.00 గంటల వరకు. టెండర్ వేయు తేది: 18.06.2025 సాయంత్రం 3.00 గంటల వరకు. టెండర్ తెరచు తేది: 18.06.2025 సాయంత్రం 3.30 గంటలకు. మరిన్ని వివరాలు ఈ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించబడిన టెండర్ నోటీస్‌లో లభించును.
సం/-. జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్- మల్కాజ్‌గిరి.
DIPR.NO. 3396-PP/CL/ADVT/1/2025-26 తేది: 10.06.2025

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము దుబ్బాక, సిద్దిపేట జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం
లేఖ నం. F1/45/2025, తేది: 10.06.2025
దుబ్బాక మున్సిపాలిటీ కమిషనర్ "పొడి వ్యర్థాల సేకరణ కేంద్ర నిర్వహణ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వర్తించడం" మరియు చికెన్, మటన్, చేపల ఇతర మాంసపు వ్యర్థాల సేకరణ, ఇంటింటా కుటుంబాల వ్యర్థ పదార్థాల తగిన తేడా చేసి సేకరణ, వర్తక వ్యర్థపదార్థ సేకరణ పద్ధతి మరియు వినియోగ సామర్థ్యం నిర్ధారణ తర్వాత సవివర నివేదిక దాఖలు చేయడానికి పేరొందిన అనుభవం గల, సాంకేతికంగా, ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేని సంస్థలు, కంపెనీలు, వర్తక స్థలాల నుండి ఏజెన్సీల జాబితాలో చేర్పు నిమిత్తం ఆసక్తి వ్యక్తీకరణ (EOI) కోరుతున్నారు. ఈ ఆసక్తి వ్యక్తీకరణ పొడి వ్యర్థాల సేకరణ కేంద్రాల నిర్వహణను క్రమబద్దీకరించడం, ఇంటింటా వేరుచేసే పద్ధతి మూలాలను గురించి మరియు స్వచ్ఛ దుబ్బాక మున్సిపాలిటీ సాధించడానికి సమస్యల పరిష్కారానికి సూచనలు ఆసక్తి వ్యక్తీకరణ యొక్క ప్రయోజనమై కోరబడుతుంది. ఆసక్తి గల ఏజెన్సీలు EOI డాక్యుమెంట్‌తో కూడా ఈ క్రింద పేర్కొన్న 1) ఏజెన్సీ యొక్క రిజిస్ట్రేషన్ 2) మన వ్యర్థాల నిర్వహణలో కనీసం 5 ఏళ్ల అనుభవం 3) GST రిజిస్ట్రేషన్ 3) PCB ధృవీకరణ కంపెనీ ప్రాసెసింగ్ ప్లాంట్స్‌తో MOU లతో సహా, దుబ్బాక మున్సిపాలిటీ కమిషనర్ పేరిట తీసిన 2000/- డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా దాఖలు/అందజేయవలెను. EOI దాఖలుకు చివరి తేది: .06.2025 మ.3.00గం. వరకు. తదుపరి విచారణలకు మున్సిపల్ కమిషనర్, దుబ్బాక మున్సిపాలిటీ ఫోన్ నం. 9390988378 మరియు సానిటరీ ఇన్స్పెక్టర్, దుబ్బాక మున్సిపాలిటీ ఫోన్ నం. 9666652224ను సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం దుబ్బాక.
DIPR.NO. 3335-PP/CL/ADVT/1/2025-26 తేది: 10.06.2025

## ఆర్టీసీ బస్‌పాస్ చార్జీల పెంపుపై నిరసనలు

### ఎమ్మెల్సీ కవిత అరెస్టు, చాంద్రాయణగుట్ట పిఎస్‌కు తరలింపు

### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బస్‌భవన్ ముట్టడి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 10, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్‌భవన్ వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్‌భవన్ ముట్టడి కార్య క్రమానికి పిలుపునిచ్చింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వ ర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో చిక్కడపల్లి పోలీసులు జోక్యం చేసుకున్నారు. బస్‌భవన్ ముట్టడికి బయలుదేరిన ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్య కర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కవితను చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు 300 రూపాయలకుపైగా అదనపు భారంపడే అవకాశం ఉంది' అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తెలుగు సినిమాలో తెలంగాణ భాష, యాస అంటే అవహేళనగా చూసేవాళు. కానీ ఇప్పుడు తెలంగాణ యాస లేకపోతే సినిమా హిట్ అవ్వలేదు. ఇప్పుడున్న సిఎం కనీసం జై తెలంగాణ అన్న నినాదం చెయ్యలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ గురించి మన భాష, యాస గురించి ప్రపంచానికి తెలియజేశారని, రానున్న రోజులో బోనాల పండగ సందర్భంగా ప్రతి బోనం మీద జై తెలంగాణ నినాదాన్ని రాయాలని, ఫోన్ లిఫ్ట్ చేసి హాలో అనే బదులు జై తెలంగాణ అనాలని అన్నారు.



ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తున్న చిక్కడపల్లి పోలీసులు

## స్వయంగా ముఖ్యమంత్రే గవర్నర్‌ను ఆహ్వానించారు

### కర్ణాటక రాజ్‌భవన్ ప్రకటనతో ముదురుతున్న వివాదం

**బెంగళూరు, జూన్ 10:** ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా బెంగళూరులోజరిగిన తొక్కిసలాట ఇపుడు గవర్నర్ ముఖ్యమంత్రిలమధ్య వివాదంగా మారింది. విధాన్‌సౌదలో జరిగిన కార్యక్రమాన్ని తాము ఏర్పాటుచేయలేదని, సీఎం సిద్ధరామయ్య ప్రకటించిన క్రమంలో కీలక పరిణామాలు వెలుగులోకి వచ్చాయి. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌ను స్వయంగా ముఖ్యమంత్రే అధికారికంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది. తొలుత ఆర్సీబీ టీమ్‌కు రాజ్‌భవన్‌లో ఆతిథ్యం ఇవ్వాలని భావించారని, గవర్నర్ కార్యాలయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సంప్రదించి సమన్వయం చేయాలని కోరింది. అయితే అందుకు బాదులు రాష్ట్ర ప్రభుత్వమే విధాన సౌదలో నిర్వహించాలని నిర్ణయించిందని సీఎస్ తెలిపారు. విధానసౌధలో నిర్వహించే ఆర్సీబీ ఆటగాళ్ల అభినందన కార్యక్రమంలో పాల్గొనాలని గవర్నర్‌ను సీఎం అధికారికంగా ఆహ్వానించారని తెలిపింది. తొక్కిసలాట చిన్న స్వామి మైదానం వద్ద చోటుచేసుకుందని, విధానసౌధ వద్ద కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు లేవనిప్రభుత్వం చెపుతోంది. ఈ



విషాదాన్ని రాజకీయ లబ్దికోసం ప్రతిపక్షాలు వాడుకుంటున్నాయని ఆరోపించింది.

మా ప్రభుత్వం ఈ తొక్కిసలాటకేసును తీవ్రంగా పరిగణిస్తోందని సిద్ధరామయ్య చెప్పారు. కేవలం తాను ఆహ్వాని తుడిని మాత్రమేనని రెండుగంటలు ఆలశ్యంగా తనకు తొక్కిసలాట సమాచారం అందిందని ముఖ్యమంత్రి పోలీసుల సస్పెన్షన్‌ను సమర్థిం చుకున్నారు. ఇక విధానసౌధలో వేడుకకు క్రికెట్‌వర్గాలనుంచి ఆహ్వానం వచ్చిందని రాష్ట్రప్రభుత్వం తరపున కాదని తనను మైదానం వద్ద ఆహ్వానించలేదని తెలిపారు. ఆర్సీబీ వేడుకకు ముందే పరిపాలన సంస్కరణల కార్యదర్శి జి సత్యవతితో సహా ఉన్నతాధికారులు, అసెంబ్లీ భద్రతచసే డిసిపి ఎంఎన్ కరిబవసనగౌడ లేఖరాసారు.

అందులో ఆక్రికెట్ జట్టుకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. విధానసౌధలో కార్యక్రమం నిర్వహిస్తే లక్షలాదిమంది అభిమానులు వచ్చే అవకాశం ఉందన్నారు. సిబ్బంది కొరత కారణంగా వారిని నియంత్రించడం కష్టం అన్నారు. స్టేడియంలోకి వచ్చే పాస్‌లన్నింటినీ నిలిపివేయాలని సూచించారు. అయినా కూడా ఆర్సీబీ వేడుకలు నిర్వహించారు.

## జాతీయ భద్రత సలహాబోర్డు సభ్యుడిగా సతీష్‌రెడ్డి



**న్యూఢిల్లీ, జూన్ 10:** జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఎబి) సభ్యుడిగా డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డి నియామక మయ్యారు. రెండు సంవత్సరాల పాటు ఆయన బోర్డు సభ్యుడిగా కొనసాగనున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రా మాజీ చీఫ్ అలోక్ జోషి నేతృత్వంలోని జాతీయ సలహా బోర్డును ఏర్పాటు చేసిన విసయం తెలిసిందే. ఈ బోర్డు ప్రధాని నేతృత్వంలోని జాతీయ భద్రతా కౌన్సిల్‌కు పలు సూచనలు చేస్తుంది. జాతీయ భద్రతా సలహా బోర్డును ఇటీవలే పునర్వవస్థీకరించి రా మాజీ చీఫ్ అలోక్ జోషి నేతృత్వంలోని బోర్డును ఏర్పాటు చేసింది. ఈ బోర్డులు ఏడుగురు సభ్యుల్లో ఆరుగురిని ఇప్పటికే కేంద్రం నియనించింది. ఇందులో మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, ఆర్మీ సదరన్ మాజీ కమాండర్ లెఫ్టినెం ట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మోంటీ ఖన్నా, విశ్రాంతి ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ విదేశాంగ శాఖ అధికారి బీ వెంకటేశ్‌వర్మను బోర్డు సభ్యులను నియమించింది. తాజాగా రక్షణ రంగ నిపుణుడు, డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డికి సైతం చోటు కల్పించింది. ప్రస్తుతం ఆయన ఏపీ ప్రభుత్వ సలహాదారుగా కొనసాగుతున్నారు.

SALE PROCLAMATION - CUM-E-Auction
GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE, DEPARTMENT OF FINANCIAL SERVICES
DEBTS RECOVERY TRIBUNAL-2-AT HYDERABAD
1ST Fooor, Triveni Complex, Abids, HYDERABAD - 500 001. Ph: 040-24756467.

RP No. 610 of 2024 Date: 14.05.2025

PROCLAMATION OF SALE UNDER RULES 38,52(2) OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961 READ WITH THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993.

**(CH 1)** The South Indian Bank Ltd Banjara Hills Branch, Plot No. 13, Road No.10, Banjarahills, Hyderabad Rep. By Its Branch Manager **Certificate Holder**

**(CD 1)** M/s Saboo Vehicles Private Limited Rep. By Its Director 3-6-476, Himayath Nagar, Hyderabad-500029

**(CD 2)** Mr Prashant Saboo Director Of Saboo Vehicles Pvt.Ltd., 3-5-141/2, Ramkote, Eden Bagh, Nampally-500001

**(CD 3)** Mr K Veerender Reddy Director of Saboo Vehicles Pvt.Ltd., Plot No.19 And 20, Waheb Nagar Extension, Sikh Village, Secunderabad, Tirumalagiri Manovikas Nagar Hyderabad, Telangana-500009 **Certificate Debtors**

**WHEREAS a Recovery Certificate bearing RP No. 610/2024 dated 21.08.2024 was issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal-II, Hyderabad, under Sec.19(22) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993.**

**WHEREAS** the undersigned initiated recovery proceedings in RP No. **12/2024** for recovery of **Rs. 6,83,75,727.57 (Rupees Six Crore Eighty Three Lakhs Seventy Five Thousands Seven Hundred Twenty Seven And Paise Fifty Six Only)** with interest, costs, etc specified in the Recovery Certificate aforesaid and the Second and Third Schedules to the Income tax Act, 1961, from the Certificate Debtors

And whereas the undersigned has ordered the sale of the mortgaged/attached property mentioned in the schedule annexed hereto in satisfaction of Recovery Certificate.

And whereas on the **16.07.2025** (the date fixed for sale), there will be due there under a sum of **6,83,75,727.57 (Rupees Six Crore Eighty Three Lakhs Seventy Five Thousands Seven Hundred Twenty Seven And Paise Fifty Six Only)** [Decree Amount) plus interest and cost payable as per Recovery Certificate issued by Hon'ble Presiding Officer, DRT (less amount already recovered, if any) from **M/s Saboo Vehicles Private Limited & Others.**

NOTICE is hereby given that in the absence of any order of postponement, the said property shall be sold on **16.07.2025** by e-auction and the bidding shall take place through **"Online Electronic Bidding"** through the **website https://bankauctions.in by the Service Provider "M/s 4 Closure", & Contact No 040-23736405, 8142000064, Mail id: info@bankauctions.in.**

For more details contact **Vishalendra Chary Padala, Chief Manager, The South Indian Bank Ltd, Rigional Office, Building No 157/6, 1st Floor, Chai Complex, Staff Road, Gunrock enclave, Sikh Village, Diamond point, Secunderabad, Mobile No.9000297130, 8281668321, Mailid: vishalendra@sib.co.in** for query, Inspection of Schedule Property, perusal of copies of the title deeds and latest Encumbrance Certificate to exercise due diligence and satisfy themselves about title of the property under Auction Sale.

**TERMS AND CONDITIONS : 1.** The sale will be of the immovable property as mentioned in the schedule. **2.** The reserve price below which the properties shall not be sold is **Lot No.1 Rs.75,00,000/-, Lot No.2 Rs.75,00,000/-, Lot No.3 Rs.80,00,000/- 3.** The properties will be put for auction on **16.07.2025** as per details annexure. ,**4.** No Officer or other person, having any duty to perform in connection with this sale shall however, either directly or indirectly bid for, acquire or attempt to acquire any interest in the property sold. The sale shall be subject to the conditions prescribed in the Second Schedule to the Income Tax Act, 1961, and the income tax certificate proceedings Rules 1962, the rules made there under. **5.** Bidders are advised to go through the website https://bankauctions.in_for detailed terms and conditions of auction sale, procedure and application form etc... before submitting their Bids for taking part in the e-auction sale proceedings. **6.** The particulars specified in the annexed schedule have been stated to the best of the information of the undersigned but the undersigned shall not be answerable for any error, mis-statement or omission in this proclamation. **7.** The highest bidder shall be declared to be the purchaser of the property provided always that he is legally qualified to bid and provided further that the amount bid by him is not less than the reserve price. It shall be in the discretion of the undersigned to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate so as to make it inadvisable to do so. **8.** The EMD to the extent of 10% reserve price shall be deposited by the bidder by 14.07.2025 either by RTGS/NEFT/Funds Transfer to credit of Account No.0413073000000587 Name of the Account: The Authorised Officer and IFSC Code: SIBL0000413 or by Demand Draft/Pay Order in favour of "Registrar", DRT-2, Hyderabad **9.** The successful bidder shall have to pay 25% of the purchase consideration after adjustment of 10% EMD on being knocked down by next day i.e by 3.00 PM in the said account as per details mentioned in Para 8 above. If the next day is Holiday or Sunday, then on next working day. Balance 75% of the purchase consideration is to be remitted within 15 days from the date of auction. **10**. In addition to the above, the purchaser shall also deposit poundage fee with Registrar, DRT-2 Hyderabad @ 2% up to Rs. 1000/- and @ 1% of the excess of the said amount of Rs. 1000/- through DD in favour of "Registrar DRT-2 Hyderabad". **11.** In case of default of payment within the prescribed period, the deposit, after defraying the expenses of the sale, may, if the undersigned thinks fit, shall be forfeited to the Government and the defaulting purchaser shall forfeit all claims to the property or to any part of the sum for which it may subsequently be sold. The property shall be resold, after the issue of fresh proclamation of sale. **12.** Purchaser bidding for the property shall ensure to abide by the prevailing applicable laws. The property is being sold on: "As is where is" and "As is what is" condition. The bidders should make their own enquiries regarding ownership, encumbrances, charges or statutory dues such as taxes etc.. with respect to the property. It shall be deemed that the bidders have done their own due diligence before submitting the bids. **13.** The property is being sold on "As is where is & As is what is basis". **14.** The undersigned reserves the right to accept or reject any or all bids if found unreasonable or postpone the auction at any time without assigning any reason.

**Specification of property**

**Description of Lot-1 property**

**Item No.1** : Property covered by Sale Deed No.2664/2013:- All that the 1575.00 Sqft residential Space of the total proposed construction in the First Floor of the House Premises number 3-6-428/A, Situated at Himayatnagar, Hyderabad (as per the sanction plan issued by GHMC) along with 50 Sq yards of undivided share of land our of 290.00 Sq yards (inclusive of common areas and Balconies in the building complex) and along with parking and bounded as Flat Boundaries: North: Open area along with setback, South: Open space left as setback, East: Open space left as setback, West: Open space left as setback, Land Boundaries: North: Property bearing Municipal No: 3-6-427/2 & common area, entrance, South: Property bearing Municipal No:3.6, East: Property bearing Municipal No:3-6-427/3, West: Property bearing Municipal Nor 3-6-429/1&2

**Description of Lot-2 property**

**Item No.2** : Property covered by Sale Deed No.3713/2017:- All that the Flat No.301, on the third floor admeasuring 1575.00 Sqft (inclusive of common areas and Balconies in the building complex) along with 95 Sq yards of undivided share of land out of 290.00 Sq yards and along with parking in the premises number 3-6-428/A (PTI No:1090320678), Situated at Himayatnagar, Hyderabad bounded as: Flat Boundaries: North: Open area along with setback, South Open space left as setback, East: Open space left as setback , West: Open space left as setback, Land Boundaries: North: Property bearing Municipal No: 3-6-427/2 & common area and entrance, South: Property bearing Municipal No: 3-6-432, East: Property bearing Municipal No: 3-6-427/3, West: Property bearing Municipal No: 3-6-429/182.

**Description of Lot-3 property**

**Item No.4** : Property covered by Sale Deed No.1333/2017:- All that Flat bearing No: P1, on Fouth Floor with area of 3200 Sq Ft (including common area) and Two Car parking space 200 Sq Ft (100 Sq Ft for each car parking) together with undivided share of land area admeasuring 40.00 Sqyards constructed in Plot No: 1 and 2, in Sy No: 84 and 85 situated at Chinna Thokatta Village, now known as Ananth Nagar Colony, Bowenpally, Secunderabad Cantonment and bounded on the: Flat Boundaries: North: Flat No: P2, East Corridor, South Balcony, West: Open to sky,

**DETAILS OF AUCTION**

| LOT NO | TIME OF AUCTION | LAST DATE OF BID SUBMISSION | TIME OF AUCTION | RESERVE PRICE | 10% EMD AMOUNT | BID INCREMENT AMOUNT |
|---|---|---|---|---|---|---|
| Lot No.1 | 16.07.2025 | 14.07.2025 | 11:00 AM - 11:30 AM | 75,00,000/- | 7,50,000/- | 1,00,000/- |
| Lot No.2 | | | 11:30 AM - 12:00 Noon | 75,00,000/- | 7,50,000/- | 1,00,000/- |
| Lot No.3 | | | 12:00 Noon - 12:30 PM | 80,00,000/- | 8,00,000/- | 1,00,000/- |

Given under my hand & seal of this Tribunal at on this 14th day of May 2025

(PRASANT KANKRANIA)
RECOVERY OFFICER
DEBT RECOVERY TRIBUNAL-2 HYDERABAD-500001.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that M/S Sanghi Poly Zips Pvt Ltd., M/s K.M.S Constructions Pvt Ltd., M/s Sanghi Plantations Ltd., M/s SZF Pvt Ltd., M/s Sanghi Textiles Pvt. Ltd and M/s Sanghi Spinners India Ltd., having entered into Agreement of Sale dt.05.08.2006 to sell the lands mentioned in the schedule, totally admeasuring Ac.685.05 Guntas, in favour of my client **M/s SANGHI SEZ PVT LTD,** rep by its Director. My client subsequently validated the said agreement with the District Registrar Ranga Reddy District vide proceeding No.5609/AR/07. The vendors of my client also executed a memorandum of understanding in favour of my client on the same day. Subsequently the vendors of my client also executed deeds of confirmation dt.13.09.2006 in favour of my client and further the vendors of my client confirmed the possession of my client over the said land. The Govt of India by GO No.1475, dt. 12.12.2006, my client **M/S SANGHI SEZ PVT LTD,** granted permission for setting up a SEZ for Information Technology, etc. The vendors of my client having inducted my client into the actual, physical and vacant possession of the same, now the below 4 Companies by suppressing the subsisting Agreement of Sale in favour of my client are offering the schedule mentioned lands for sale, development and mining etc, to cause loss to my client. In view of the said facts, the general public are hereby cautioned not to negotiate and enter into any transactions with below 4 companies in respect of the schedule mentioned property. Inspite of this public notice, if any person deals with the said companies in respect of the schedule mentioned property, they will be doing so at their own risk and costs.

SCHEDULE PROPERTY

The lands agreed to be sold by M/s Sanghi Poly Zips Pvt Limited: Land admeasuring Ac.70.24 Gts, covered by Sy Nos.278, 296, 297, 298, 420, 421, 422, 423, 426, 427, 428, 429, 430, 508 & 509, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Plantations Limited: Land admeasuring Ac.117.26 Gts, covered by Sy Nos.21, 129, 130, 262, 263, 264, 269, 270, 271, 277, 279, 280, 281, 282, 285, 287, 288, 289, 290, 292, 294, 296, 297, 300, 415, 420, 428, 429, 430, 432, 439 & 498, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s SZF Pvt Limited: Land admeasuring Ac.73.02 Gts, covered by Sy Nos. 296, 297, 298, 420, 421, 423, 426, 430, 431, 432, 497, 508 & 509 situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Spinners India Limited: Land admeasuring Ac. 33.26 Gts, covered by Sy Nos.67/9, 166, 167/2, 167/7, 167/8, 167/10, 363, 364, 369, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.

Sd/- T.RADHAKISHAN RAO
Advocate
Plot No.26, H.No. 2-3-930, Road No.2, Arunodaya Colony, Nagole, Hyderabad 500 068.
Phone : 9866599013

PUBLIC NOTICE

It is hereby informed to the general public that M/S Sanghi Industries Ltd, M/S Sanghi Leathers Pvt Ltd, M/s Sanghi Zip Fasteners Pvt Ltd, M/s Sanghi Textiles Pvt. Ltd, M/s Sanghi Plantations Ltd, M/s Sanghi Spinners India Limited & M/s Sanghi Poly Zips Pvt Ltd, having entered into Agreement of Sale to sell the lands mentioned in the schedule, totally admeasuring Ac.652-22 Guntas, in favour of my client **M/s SANGHI SEZ PVT LTD,** rep by its Director, vide registered Agreement of Sale bearing Document No.7496/2007, dt.04.06.2007, have inducted my client into the actual, physical and vacant possession of the same and also conferred all the powers to deal with the said lands including sale. The said 7 Companies suppressing the subsisting Agreement of Sale in favour of my client are offering the schedule mentioned lands for sale, development and mining etc, to cause loss to my client. In view of the said facts, the general public are hereby cautioned not to negotiate and enter into any transactions with above said 7 companies in respect of the schedule mentioned property. Inspite of this public notice, if any person deals with the said companies in respect of the schedule mentioned property, they will be doing so at their own risk and costs.

SCHEDULE PROPERTY

The lands agreed to be sold by M/s Sanghi Industries Limited: Land admeasuring Ac.26.32 Gts, covered by Sy Nos.661 & 571, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Leathers Pvt Limited: Land admeasuring Ac.31.35 Gts, covered by Sy Nos.385, 397 & 402, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Zip Fasteners Pvt Limited: Land admeasuring Ac.28.27Gts, covered by Sy Nos.510, 508, 422 & 440, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Textiles Pvt Limited: Land admeasuring Ac.71.02 Gts, covered by Sy Nos 397, 417, 380, 381, 382, 384, 386, 367, 389, 390, 391, 393, 394, 395, 396, 398, 399, 401, 403, 404, 407 & 416 situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Plantations Limited: Land admeasuring Ac.33.33 Gts, covered by Sy Nos.22, 416, 428 & 430, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Spinners India Limited: Land admeasuring Ac.457.17 Gts, covered by Sy Nos.357, 382, 423, 425, 426, 514, 515, 523, 524, 525, 533, 534, 535, 536, 538, 539, 540, 541,542, 544, 577, 578, 579, 580, 581, 598/LU, 610, 577, 578, 579, 580, 581, 422, 430, 517, 519, 556, 575, 576, 432, 22, 375/EE, 409/E, 411/E, 412/EE, 537 & 439, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Poly Zips Pvt Limited: Land admeasuring Ac.2.36 Gts, covered by Sy No.498, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.

Sd/- T.RADHAKISHAN RAO
Advocate
Plot No.26, H.No. 2-3-930, Road No.2, Arunodaya Colony, Nagole, Hyderabad 500 068.
Phone : 9866599013

PUBLIC NOTICE

It is hereby informed to the general public that M/s Sanghi Industries Ltd, M/s Sanghi Spinners India Ltd & M/s Sanghi Textiles Pvt Ltd, having entered into Agreement of Sale to sell the lands mentioned in the schedule, totally admeasuring Ac.1123.17 Gts, in favour of my client **M/s SANGHI SEZ PVT LTD,** rep by its Director, vide registered Agreement of Sale bearing Document No.7497/2007, dt.04.06.2007, have inducted my client into the actual, physical and vacant possession of the same and also conferred all the powers to deal with the said lands including sale. The said 3 Companies suppressing the subsisting Agreement of Sale in favour of my client are offering the schedule mentioned lands for sale, development, mining, etc., to cause loss to my client. In view of the said facts, the general public are hereby cautioned not to negotiate and enter into any transactions with above said 3 Companies in respect of the schedule mentioned property. Inspite of this public notice, if any person deals with the said companies in respect the schedule mentioned property, they will be doing so at their own risk and costs.

SCHEDULE PROPERTY

The lands agreed to be sold by M/s Sanghi Industries Limited: Land admeasuring Ac.325.12 Gts, covered by Sy Nos.675/AA, 676/AA, 605, 661/RU, 675/A 676/A, 575/A, 575/AA, 576/A, 576/AA, 580/A, 580/AA, 581/A, 581/AA, 582/A, 583/A, 577/A, 577/AA, 578/A, 578/AA, 579/A, 579/AA, 584/A, 590/A, 590/AA, 587/A, 587/AA, 589/AA, 585/A, 585/AA, 586/A, 586/AA, 529, 531, 517, 518, 519, 515, 592, 593, 594, 595, 662, 596/A, 596/AA, 597/A, 597/AA, 610, 570, 571, 542 & 556, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Spinners India Limited: Land admeasuring Ac.788.10 Gts, covered by Sy Nos.559, 561, 560, 558, 559, 605, 661/RU, 663, 606/A, 606/AA, 606/E, 662, 552, 553, 554, 555, 562, 574, 602, 601, 680/A, 681/A, 674/A, 673, 678/A, 678/U, 598/A, 598/E, 598/U, 599/AA, 677/A, 677/AA, 678/RUU, 678/LU, 679/AA, 679/E, 679/EE, 682/A, 682/EE, 682/U, 682/UU, 597/A, 597/AA, 597/U, 680/AA, 680/E, 679/EE, 682/A, 682/EE, 682/U, 682/UU, 597/A, 597/AA, 597/U, 680/AA, 680/E, 680/EE, 680/U, 680/UU, 680/RU, 680/RUU, 680/LU, 681/E, 681/EE, 681/U, 678/A, 678/AA, 678/E, 678/EE, 678/UU, 678/RU, 674/U, 674/UU, 674/RU, 674/RUU, 674/LU, 681/A, 681/AA, 674/A, 674/E, 674/EE, 677/E, 677/EE, 677/U, 677/UU, 677/RU, 677/RUU, 677/LU, 569/A, 572/A, 569/AA, 572/AA, 684, 673, 634, 690/AA, 686/AA, 687/AA, 690/AA, 691, 692, 693, 695, 566, 567, 609, 659, 665, 660, 632, 633, 608, 596/A, 596/AA, 596/E, 596/EE, 596/U, 596/UU, 596/RU, 596/RUU, 596/LU, 597/E, 597/EE, 597/UU, 597/RU, 597/RUU, 597/LU, 677/A, 677/AA, 685, 573, 689, 686, 668, 651, 652, 543, 551, 712, 713, 715/A, 716/A, 717/AA, 714/A, 566, 591, 592, 593, 510, 557, 506, 545, 546, 532, 607, 513 & 569/A, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.
The lands agreed to be sold by M/s Sanghi Textiles Private Limited: Land admeasuring Ac.9.32 Guntas covered by Sy No. 569/A, situated at Koheda village, Hayath Nagar Mandal, Ranga Reddy District.

Sd/- T.RADHAKISHAN RAO
Advocate
Plot No.26, H.No. 2-3-930, Road No.2, Arunodaya Colony, Nagole, Hyderabad 500 068.
Phone : 9866599013

pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-IV-A ఇ-వేలం-స్థిరాస్తి/ల యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
B.O.: బంజారాహిల్స్ : 4వ అంతస్తు పోర్లీ డేవిడ్సన్ షోరూం పైన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034
B.O.: కూకట్‌పల్లి : MCH No-15-24-173, రోడ్ నెం-1, కెపిహెచ్‌బి కాలనీ, 2వ అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072
[illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/ హామీదారు/ చట్టబద్ద వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేది (B) | స్వాధీనత తేది (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) |
|---|---|---|---|
| NHL/HYD/0319/671264 వేన్సర్గో న్యూట్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆకుల వేణు/తుంకి రాఘవేందర్‌రావు/ ఆకుల ప్రతిమ/శ్రీకాంత్ సుంకి B.O.: బంజారా హిల్స్ | రూ. 7,86,38,174.2 & 20-01-2022 | భౌతికంగా స్వాధీనత | షెడ్యూల్-1 ఐటమ్-1. TS రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నం. 121/... 143లో 2303.5 చ.గజాలు కొలత ... [illegible] |
| NHL/HYDK/0120/767202 టి అరుణ్ కుమార్, తిరునగరి రాజ్యలక్ష్మి/తిరునగరి శోభారాణి/ శ్రీ రాజ్యలక్ష్మి లేడీస్ ఎంపోరియం B.O.: కూకట్‌పల్లి | రూ. 63,94,034.28 & 12-12-2024 | భౌతికంగా స్వాధీనత | 5-9-103/2, ఎంప్లాయీస్ కాలనీ, ... Alt కాంటాక్ట్ నం. 8686613014, ... హైదరాబాద్, తెలంగాణ 500087 ... [illegible] |
| NHL/HYDK/1219/784980 శ్రీ కృష్ణ ఎంటర్ ప్రైజెస్, పి. వెంకటేశ్వర రెడ్డి / అనంతరామయ్య శ్రీనివాసుల, B.O.: కూకట్‌పల్లి | రూ. 5,59,34,31 8.94 & 13-05-2024 | భౌతికంగా స్వాధీనత | యూనిట్ నం.103, 1వ అంతస్తు, ... నం. 6/3/1090/బి/1 లేక్ షేర్ టవర్స్, ... హైదరాబాద్, తెలంగాణ-500082, ... [illegible] |

[illegible]
మొబైల్ నంబర్: 9703801419/9948562888/7428193765 టోల్‌ఫ్రీ నెం.- 1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com
ప్రదేశము : బంజారా హిల్స్, కూకట్‌పల్లి తేది : 11.06.2025

వార్త

సంబంధి కాకపోయినప్పటికీ ఎవడు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు, అతడే మిత్రుడు, అతడే గతి, అతడే ఆశ్రయం.

-గ్లిబ్బర్

# సయోధ్యకు మసక!

అగ్రరాజ్యాధిపతి ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ల మధ్య రానురాను దూరం పెరిగిపోతోంది. ఆది నుంచి ట్రంప్ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాల విషయాల్లో మస్క్‌కు భిన్నాభిప్రాయాలున్నాయని అంతా అనుకునేవారు. కానీ ఆ నేపథ్యంలోనే మస్క్‌ను కట్టడి చేయాలనే ఉద్దేశ్యంతో ట్రంప్ వ్యూహాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' వారిద్దరి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రధాన కారణంగా విశ్లేషించుకోవచ్చు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని భారత దేశానికి విస్తరించే క్రమంలో కూడా ఎందుకో మస్క్ ప్రయత్నాల పట్ల ట్రంప్ విముఖంగా ఉండేవారనే విషయం ఇప్పుడిప్పుడే అర్థమౌతోంది. మస్క్‌పై ఆధిపత్యం సాధించే క్రమంలో 'రాయితీల్లేకుండా విద్యుత్ వాహనాల బిల్' ప్రవేశ పెట్టారు. అదే మస్క్ తీవ్ర అసహనానికి గురవడానికి కారణమైంది. మొన్నటి అమెరికా ఎన్నికల్లో వారిద్దరిదీ విడదీయరాని బంధం. అలాంటిది ప్రస్తుతం వారిద్దరి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు అంతర్జాతీయ సమాజం లో చర్చనీయాంశాలు అవుతున్నాయి. కానీ వారిద్దరి మధ్య సయోధ్య ఇక గాలిలోని దీపమే. తొలుత డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసి యన్సీ( డోజ్) నుంచి తప్పించినందుకే మస్క్‌కు తనపై ఆగ్రహమని స్వయంగా ట్రంపే చెప్పారు. దానిపైనే చర్చోపచర్చలు సాగుతున్నాయి. వేలాదిమంది ఉద్యోగుల తొలగింపు ద్వారా ట్రెజరీకి నిధులనుమిగులుస్తున్నానని, అలాగే లక్షల కోట్ల విదేశీ నిధులను నిలిపి వేస్తూ ఆర్థిక శాఖను పరిపుష్టం చేస్తున్నట్లు మస్క్ ఫీలవుతున్నారు. వారి మిత్రబేధానికి బయట వారెవరూ కారణం కాదనేది సుస్పష్టం. విధానాల్లో వేర్వేరు ఆలోచనలే వారిని దూరం చేస్తున్నట్లు విశదమోతోంది. రిపబ్లికన్ లైతే ఇద్దరూ కలిసి పనిచేయడంవల్ల అమెరికాకు మంచిదని కోరుకుంటున్నారు. డెమోక్రటిక్‌లకు నిధులిస్తే తమ బంధానికి తుది ఘడియలు సమీపించినట్లేనన్న ధోరణితో ట్రంప్ ప్రవర్తిస్తున్నారు. తాను ప్రతిపాదించిన బిల్లును వ్యతిరేకించే డెమోక్రటిక్ సభ్యులకు ఏమాత్రం ఆర్థిక సహకారం అందించినా తీవ్ర పరిణామాలుంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఇదిలాఉండగా ట్రంప్ విధానాలన్నీ తిరోగమనానికి దారి తీస్తాయని మస్క్ విమర్శించడం వారి మధ్యదూరం తగ్గకపోవడానికి మరో బలమైన కారణం. ప్రతిపాదిత బిల్లులో విద్యుత్ వాహనాల రాయితీలు ఎత్తివేత ప్రధానాంశం. దీనివల్ల తొలుత ఇబ్బంది పడేది మస్క్ సంస్థ 'టెస్లా'యే. విద్యుత్ వాహనాలపై రాయితీలు తగ్గించడమే కాకుండా ప్రభుత్వ వ్యయంలో కొత్త విధిస్తూ ట్రంప్ ఏకపక్షంగా బిల్లు తెచ్చారన్నది మస్క్ వాదన. గత ఎన్నికల ప్రచారంలో తాను ఆర్థికంగా, నైతికంగా మద్దతు ఇచ్చానని అందుకు మూడు వందల మిలియన్ల డాలర్లు కుమ్మరించానని మస్క్ మండిపడ్డారు. ప్రపంచ స్థాయిలో ట్రంప్, మస్క్ లిద్దరూ ఘటికులే, ఘనాపాఠీలే, రాజకీయాలను బాగా ఔపోసన పట్టినవారే, బహుముఖ ప్రజ్ఞావంతులే. ఎప్పుడో అప్పుడు వీరిద్దరి స్నేహానికి బీట్లు పడతాయని అనుకుంటున్నదే. కానీ కేవలం ఏడాదిలోనే అవి బదాబదలౌతాయనిఎవరూ ఊహించలేదు. ట్రంప్ నిర్ణయాల వల్ల మస్క్ వ్యాపారాలతోపాటు షేర్ మార్కెట్ దారుణంగా పతనమై భారీ నష్టాలు వచ్చాయి. 14శాతం మేర టెస్లా షేర్లు పడిపోయాయి. దీంతో 153 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో 13 లక్షల కోట్లు)కు పైగా నష్టం వాటిల్లింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ డాలర్ల మార్కు కంటే దిగువకు పడిపోయి, 916 బిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. టెస్లా సంపద ఒక్కరోజులోనే ఇంతటి స్థాయిలో తరిగిపోవడం సంస్థచరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం. ట్రంప్ విధానాలు ఇలానే కొనసాగిస్తే అమెరికా దివాలా తీస్తుందని, ట్రంప్‌ను గద్దె దించాలనే వరకు మస్క్ వెళ్లాడు. ట్రంప్ కూడా ఏ మాత్రం తగ్గకుండా మస్క్ వ్యాపారాలపై ఆంక్షలు విధిస్తున్నాడు. వీరి మధ్య వైరం ఆ దేశ అంతరిక్ష ప్రాజెక్టుల భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్‌కు నాసా, అమెరికా రక్షణ విభాగం నుంచి సుమారు 22 బిలియన్ల విలువైన కాంట్రాక్టులు ఉన్నాయి. మస్క్ సమాఖ్య ఒప్పందాలను రద్దు చేస్తామని ట్రంప్ బహిరంగంగా బెదిరించడంతో అంతరిక్ష సమాజం ఉలిక్కిపడింది. ఇది అమెరికా అంతరిక్ష ప్రోగ్రాంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికాకు చెందిన కీలకమైన డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ సేవలను నిలిపివేస్తామని మస్క్ సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి అమెరికా నుంచి వ్యోమగాములను, సరుకులను తీసుకెళ్లే ఏకైక వ్యోమనౌక డ్రాగన్ క్యాప్సూల్. ట్రంప్‌ఎప్స్టీన్ వీడియో బయటకు వస్తోందంటూ మస్క్ చెప్పడం కూడా ట్రంప్ జీర్ణించు కోలేకపోతున్నారు. దీనివల్ల ఇక వారి మధ్య స్నేహం చిగురించే పరిస్థితి లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై లైంగిక కేసులున్న నేపథ్యంలో ఆయన్ను అభిశంసించాలని, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అతని స్థానంలో నియమించాలని ఎలాన్ మస్క్ ప్రకటించారు. ట్రంప్ను అభిశంసించాలన్న డిమాండ్ని మస్క్ ఎత్తుకోవడం అమెరికాలో సంచలనంగా మారింది. తాజాగా ది అమెరికా పార్టీ అంటూ మస్క్ జేసిన పోస్ట్‌కు 80.4 శాతం మంది దానికి అనుకూలమని మస్క్ వ్యాఖ్యానించడంతో ట్రంప్ కు చిర్రెత్తుకొచ్చింది. ఈ సందర్భంగానే ట్రంప్ అభిశంసనకు మద్దతు ఇస్తానంటూ తొలుత పోస్ట్ పెట్టిన మస్క్ ఆ వెంటనే ఉపసంహరించుకున్నారు. ఇవన్నీ వారి మధ్య సఖ్యత కుదరని, తీసుకురాలేని అంశాలు. ప్రస్తుతం వీరి మధ్యనున్న వైరుధ్యాలు అమెరికాకే పరిమితమైతే పర్లేదు. కానీ భారత దేశం మీద ప్రభావం పడితే మనకూ ఇబ్బందే!

మాట్లాడటానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు. ఎమర్సన్

# ప్రజావాక్కు



### కుటుంబ వ్యవస్థను పరిరక్షించాలి

ఈ మధ్యకాలంలో మన దేశంలో విడాకుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నదనే విషయం గమనార్హం. పురాతన కాలంలో "వివాహం ఒక శాశ్వత బంధం" అన్న భావన గట్టి స్థితిలో ఉండేది. కానీ ఆధునిక జీవనశైలి, స్వాతంత్ర్య అభిమానం, ఆర్థిక స్వావలంబన, భావోద్వేగాలపై నియంత్రణ లోపం వంటి కారణాల వల్ల దంపతుల మధ్య మనస్పర్థలు, అపార్థాలు పెరుగుతున్నాయి. దీని ఫలితంగా విడాకులు సాధారణం అయ్యాయి. ఇటీవల యువత ఎక్కువగా స్వతంత్రంగా బతకాలని కోరుకుంటున్నారు. వారు సంబంధాల్లో సమానత్వాన్ని, గౌరవాన్ని కోరుతున్నారు – ఇది చాలా హేతుబద్ధమైన కోరిక. కానీ ప్రతిఒక్కరూ తమ బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరం ఉంది. చిన్నచిన్న విభేదాలు పెద్దసమస్యలుగా మారడం, పెద్దలను మర్చిపోయి అసహనం చూపడం వంటి వ్యవహారాలు సంబంధాలను కలుషితంచేస్తున్నాయి. కుటుంబ వ్యవస్థ మన సంస్కృతికి మూలస్థంభం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు రాత్రిపూట డ్యూటీలు వద్దు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల విద్యాభివృద్ధికి చాలా కృషిచేస్తుంది. ఇటీవల కాలంలో లెక్చరర్ ఉపాధ్యాయుల 9210పోస్టులను భర్తీచేసింది. అందులో వికలాంగులకు నైట్ స్టడీ విధుల నుండి 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం మినహాయింపు ఇవ్వాలి. శారీరక వికలాంగులు దృష్టిలోపం వికలాంగులు నైట్ స్టడీ వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. పొద్దంతా డే డ్యూటీలు చేసి రాత్రిపూట నైట్ స్టడీ చేయడం ఇబ్బందికరంగా ఉంటుంది. డ్యూటీలు ముగిసిన తర్వాత రాత్రిపూట ఇండ్లకు చేరడం చాలా కష్టమవుతుంది.

- రాపాక రవీందం, జనగాం

### డబ్బుకు లోకం దాసోహం

డబ్బు లేనిదే ఏ పని సాధ్యం కాదంటే అతిశయోక్తికాదు. ఇప్పుడు మాటకన్నా డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. సమాజంలో పలుకుబడి రావాలంటే తప్పకుండా నాలుగు అక్షరముక్కలు నేర్చుకోవాలి. శ్రమ, పట్టుదలతో తమకు తోచిన రంగంలో రాణిస్తే కీర్తి ప్రతిష్టలు వెతుక్కుంటూ వస్తాయనడంలో సందేహం లేదు.

- ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

### అత్యంత అవమానకరమైన వ్యాఖ్య

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాహ' అనికదా వేదవాక్కు. ఆంధ్రలో తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకులుగా భావిస్తున్నజర్నలిస్టులు ఆరాష్ట్ర రాజధాని అయిన అమరావతిని వేశ్యా వాటికతో పోల్చారు. ఇది అత్యంత అవమానకరమైన వ్యాఖ్య. అమరావతి బౌద్ధఆరామం. పవిత్రమైన నేల. ఇటువంటి హేయమైన కామెంట్లు చేసిన వారికేమి శిక్ష వేయాలి? ఆంధ్ర ప్రభుత్వం నేరస్తుల మీద సరైన చర్యలు తీసుకోవడం లేదని పార్టీ ప్రముఖులు, గత ప్రభుత్వం వలన అనేక విధాలుగా కష్టపడ్డ నష్టపడ్డ ప్రజలు వాపోతున్నారు. ఇలా ఎంతకాలం? అప్పుడే ఏడాది గడచి పోయింది. ఘోరంగా ఓడిపోయిన పార్టీ ప్రజలలోబలాన్ని పుంజుకోవడానికిచేయని ప్రయత్నమేదీ లేదు. అంత ఫాస్టుగా నాయుడి గారి ఉమ్మడి ప్రభుత్వం కనిపించడం లేదు. ఇలాగే కాలం వెళ్ళబుచ్చితే నాలుగేళ్ల తరువాత రాబోయే ఎన్నికల్లో ప్రజల మనసులు మారితే రాజకీయం కూడా మారవచ్చు. తస్మాత్ జాగ్రత్త.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పిల్లలపై డిజిటల్ దుష్ప్రభావం

ఇప్పటి డిజిటల్‌యుగంలో మొబైల్స్, ట్యాబ్‌లు, టీవీలు వంటి గ్యాడ్జెట్ల వాడకం పిల్లల జీవితంలో భాగమైపోయింది. అయితే దీనివల్ల వారిఆరోగ్యంపై, చదువుపై, ప్రవర్తనపై అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయి. ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడపడం ద్వారా కంటిచూపు సమస్యలు, శారీరక జడత్వం పెరుగుతోంది. ఆన్‌లైన్ గేమ్స్, యూట్యూబ్ వీడియో లు వంటి వినోదాల వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గుతోంది. అలాగే, సోషల్ మీడియా వల్ల పిల్లల్లో అసహనం, ఒత్తిడి ఏర్పడుతోంది ఆత్మ విశ్వాసం తగ్గుతుంది కొన్నిసార్లు. డిజిటల్ ప్రపంచానికి పరిమితి ఉండాలి, తల్లిదండ్రులు గమనించాలి, పిల్లలకు సమయపాలన, నైతిక విలువలు నేర్పాలి. అప్పుడే ఈ టెక్నాలజీ వారి అభివృద్ధికి తోడ్పడుతుంది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### బస్సు చార్జీలు తగ్గించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడం జరిగింది. దీంతో సామాన్య ప్రజానీకానికి ఆర్థిక భారం అవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలి. అదే విధంగా బస్సుల సంఖ్య పెంచాలి. అలాగేరాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యము కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రభుత్వ బడులకు పునర్వైభవం లేదా?

*ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా దానిప్రభావం అంతగాలేదు. విద్యార్థులకు బిల్డింగులు లాంటి మౌలికవసతులు, అనేక సౌకర్యాలు సమకూర్చినా తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలను వదిలిపెట్టి ప్రైవేటు పాఠశాలలో చేర్పించడానికి సుముఖత చూపడం దేనికి సంకేతం? తమ పిల్లలబంగారు భవిష్యత్తు కోసం కష్టార్జితమైన లక్షలరూపాయలు ప్రైవేట్ పాఠశాలలకు ధారపోయడానికైనా తల్లిదండ్రులు సిద్ధపడుతున్నారు. ఇది ప్రభుత్వ పాఠశాలల చేతగానితనమా లేక ప్రైవేట్ పాఠశాలలు చురుకుగా పనిచేసి అడ్మిషన్లు పొందుతున్నాయా? దీనిపై ఒక సమగ్రమైన అధ్యయనం జరగాలి. అసర్ గణాంకాలు మన వ్యవస్థలోని డొల్లతనాన్ని బహిర్గతపరిచాయి. ఇకనైనా మేలుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పటి మాటగా చెప్పుకోవాల్సిన రోజులు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలలను పునరుజ్జీవింప జేయాలి. వాటికి ప్రాణం పోసి నిలబెట్టాలి.*

శ్రీశ్రీ కుమార్

దేశాభివృద్ధిలో మానవ వనరుల పాత్ర ఎనలేనిది విద్యను మానవ వనరుగా నాటి ప్రభుత్వం గుర్తించి విద్యాశాఖను మానవ వనరుల శాఖగా నామకరణం చేసింది. వార్షిక విద్యాస్థితి నివేదిక (అన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జరిగే ఎన్రోల్మెంట్ అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనం జరిపి ఒక నివేదిక సమర్పించడం ఆనవాయితీ. 26 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 65 జిల్లాల్లో నిర్వహించిన ఈ సర్వే 3 నుండి 16 సంవత్సరాల వయసున్న విద్యార్థుల విద్యా స్థితి ఇంకా వారి అభ్యసన స్థాయిలను అధ్యయనం చేసింది. దాదాపు 18,000 గ్రామాల్లో చదువుతున్న 6,50,000 మంది విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొనడం గమనార్హం. ముఖ్యంగా కోవిడ్ తర్వాత అభ్యసన స్థాయిలపై జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో కొంత పెరుగుదల కనపడినప్పటికీని ఇంకా ఈ పరిస్థితి ఆశాజనకంగా లేదనేది వాస్తవం. ప్రాథమిక స్థాయి అక్షరాస్యత, గణాంక జ్ఞానం ఈ సర్వేలో అధ్యయనం చేయబడిన ముఖ్యమైన అంశాలు. వీటితో పాటుగా డిజిటల్ అక్షరాస్యత కూడా సర్వేలో భాగం చేశారు. ఈ సంస్థ 2007 నుండి అధ్యయనం చేసి నివేదికలు సమర్పిస్తున్నది. 2025 ఫిబ్రవరిలో సమర్పించిన నివేదిక చాలా విస్తుపోయే విషయాలను బహిర్గతం చేయగాసంబంధిత మంత్రులు, విద్యాశాఖ అధికారులు, విద్యావేత్తలు దీని గురించి ఎక్కువగా చర్చించకపోవడం మరింత ఆశ్చర్యకరం. బాధ్యత వహించవలసిన వారు మౌనం వహించడం వ్యవస్థ దయనీయస్థితిని తెలియజేస్తున్నది. విద్యాశాఖ దౌర్భాగ్యాన్ని కూడా దాటి చెబుతున్నది. ఈ సర్వేప్రకారం 76.6 శాతం మంది మూడో తరగతి విద్యార్థులు, 55.2శాతం ఐదవ తరగతి విద్యార్థులు, 32.5శాతం మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు తమ స్థానిక భాషలో రెండవ తరగతి స్థాయి పుస్తకాలు చదవలేని దుస్థితిలో ఉన్నారంటే మన దేశంలోని విద్యా ప్రమాణాల స్థాయి ఏదశలో ఉందో ఊహించుకోవచ్చు. 3-5 తరగతులలో 66శాతం మంది సామాన్య గణితంలో ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా 8వ తరగతి విద్యార్థులు సైతం రెండవ తరగతి పాఠ్యాంశాలను చదవగలిగిన వారు కేవలం 67.5శాతం అనేది గమనార్హం. ప్రాథమిక గణితంలో మాత్రం అంటే అంకెలు గుర్తించడం, రెండంకెల తీసివేతలు చిన్న భాగహారాలు చేయడంలో కొంత మెరుగుదల కనిపించడం విశేషం. ఇక డిజిటల్ లిటరసీ 14-16 వయసుల మధ్య 89శాతం విద్యార్థులకు ఇంటి వద్ద స్మార్ట్‌ఫోన్ అందుబాటులో ఉండగా 31.4శాతం విద్యార్థులకు సొంత స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన నివేదికలో కొంత తగ్గుముఖం వెనుకబాటుతనం స్పష్టంగా కనబడుతున్నాయి. ప్రాథమికోన్నత తరగతులలో చదవడం అంకగణిత నైపుణ్యాల్లో గణనీయమైన సంఖ్యలో వెనుకబడి ఉన్నారు. 3-8 తరగతుల విద్యార్థులు కనీస గుణితాలు సాధారణ భాగహారాలు చేయడంలో విఫలమవుతున్నారు. కంప్యూటర్ల లభ్యత కూడా కేవలం తొమ్మిది శాతం మాత్రమే ఉన్నది. ఇది జాతీయ స్థాయి సగటు కంటే 27.4శాతం తక్కువగా ఉండటం శోచనీయం. డిజిటల్ అక్షరాస్యతలో ప్రావీణ్యత కలిగి ఉండటం ఉపశమనం కలిగించే విషయం. ఇక విద్యార్థుల నమోదు విషయానికొస్తే 6 నుండి 14 వయసున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో 66.8శాతం ఉండగా తెలంగాణలో అది 59.8శాతం మాత్రమే ఉండటం బాధాకరం. సర్వే 9 జిల్లాల్లో జరగగా అత్యల్పంగా 47.9శాతం నిజామాబాద్ జిల్లాలో నమోదైంది. ఇక అభ్యసన స్థాయిలను పరిశీలిస్తే మూడు ఐదో తరగతి విద్యార్థులు కేవలం 18 శాతంమంది రెండవ తరగతి వాచకం చదవగలుగుతున్నారు. 49 శాతం



మంది మాత్రమే కనీస గణితం చేయగలిగే పరిస్థితిలో ఉన్నారు. 6-8 తరగతి విద్యార్థులను పరిశీలిస్తే వారిలో కేవలం 46.4శాతం మంది రెండవ తరగతి పాఠ్యాంశాలు చదవగలుగుతున్నారు. 34.7శాతం మంది ప్రాథమిక గణితం చేయగలుగుతున్నారు. 8వ తరగతి విద్యార్థుల్లో 56.4 శాతం రెండవ తరగతి వాచకం చదవగలరు. 41.1శాతం మాత్రమే సామాన్య గణితం చేయగలుగుతున్నారు. ఈ గణాంకాలు అన్ని జాతీయ స్థాయి సామర్థ్యాల కన్నా తక్కువగా ఉండటం గమనార్హం. మరికొన్ని విషయాలు ప్రభుత్వాలు జీర్ణంచేసుకోలేని విధంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 4.47 లక్షల మంది విద్యార్థులు ఎన్రోల్మెంట్ తగ్గగా ప్రైవేటు పాఠశాలల్లో 5.37 లక్షల మంది కొత్తగా నమోదు కావడం ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన విషయం. ప్రజలకు ప్రభుత్వం కన్నా ప్రైవేటు రంగంలో నడుస్తున్న పాఠశాలలు మెరుగన్న అభిప్రాయం బలపడితే భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో ఉనికి మనుగడ ప్రశ్నార్థకమవుతాయి. సాలీనా బడ్జెట్లో పది శాతం బదులుగా 6-7 శాతం నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పనలో వెనుకబడి ఉండడం ప్రథమ కారణం అవుతుంది. మానవ వనరులు ముఖ్యంగా ఉపాధ్యాయుల కొరత ప్రభుత్వ పాఠశాలల్లో స్పష్టంగా కనబడుతోంది. వారిని దశల వారీగా నియమించడంతో పదవి విరమణ చెందుతున్న వారి స్థానంలో లేదా ఖాళీల్లో ఉపాధ్యాయుల నియామకం ఇంకా పూర్తిస్థాయిలో జరగడంలేదు. ప్రతిఏడూ వేల సంఖ్యలో నియామకాలు జరుపుతున్నామని చెప్పుకోవడమే గాని దాని ఫలితం భౌతికంగా ఎక్కడా కనబడదు. అంటే కేటాయింపులు నియామకాలు అంతాఅంకెల గారడీయేనా అనే సందేహం కలుగుతుంది. పాఠశాలల్లో బోధనా నిర్వహణను తనిఖీ చేసే యంత్రాంగం కొరవడింది అనడంలో ఎట్టి సందేహం లేదు. కేవలం పుస్తకాలపంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకంవంటి వాటిపై అధికార యంత్రాంగం తమ 'శక్తియుక్తులు' ధారపోస్తున్నారే కానీ తరగతి గదిలో బోధనలను పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వడం లేదు. కంప్యూటర్ విద్య అవసరాన్ని గ్రహించి వాటిని ఉపయోగించే నైపుణ్యాలు విద్యార్థులకు నేర్పే సిబ్బందిని పాఠశాలల్లో నియమించాలి. లేదంటే కంప్యూటర్లు అలంకారప్రాయం అవుతాయి. 6500 పాఠశాలల్లో ఒకే ఒక్క ఉపాధ్యాయుడు పద్ధతిలో నడుస్తుండటం ఏ పరిస్థితికి నిదర్శనం? వారాంతపు శిక్షణలు, వేసవి శిక్షణలు మొక్కుబడిగా కాక ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో నిర్వహించాలి. అనుభవజ్ఞుల విద్యావేత్తలసలహాలు సూచనలు తీసుకొని వాటిని అమలుపరచాలి. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో పేరెన్నికగన్న విద్యాసంస్థలను సందర్శించి అక్కడి బోధనా పద్ధతులను, ప్రణాళికలను ఇతర విధానాలను అధ్యయనం చేసి మదింపుచేసి వాటిని కూడా మనకు తగిన విధంగా అమలు చేయడానికి సిద్ధపడాలి. విద్యార్థుల నమోదుకోసం టీచర్లు బడిబాట లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. కానీ అవి 'మొక్కుబడి' బాట కాకూడదు. అది ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలి. ముఖ్యంగా కోవిడ్ తర్వాత విద్యార్థుల్లో వచ్చిన మానసిక పరివర్తనను గ్రహించి బోధన జరగాలి. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే ఉన్నతమైనవని సమాజంలో ఒక అభిప్రాయాన్ని బలంగా తీసుకురావాలి. నేటి ఐఏఎస్ అధికారులు అనేకమంది ప్రభుత్వ బళ్లలో చదివిన వారే. నేటి తల్లిదండ్రులు ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలో చదివినవారే. వారికి తిరిగినమ్మకాన్ని కలిగించి విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలి. అందుకు విద్యాశాఖలోని ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా గ్రహించి పని చేస్తేఫలాలు ఫలితాలు ఆలస్యంగానైనాచేతికి వస్తాయి. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా దానిప్రభావం అంతగాలేదు. విద్యార్థులకు బిల్డింగులు లాంటి మౌలికవసతులు, అనేక సౌకర్యాలు సమకూర్చినా తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలను వదిలిపెట్టి ప్రైవేటు పాఠశాలలో చేర్పించడానికిసుముఖత చూపడం దేనికి సంకేతం? తమ పిల్లలబంగారు భవిష్యత్తు కోసం కష్టార్జితమైన లక్షలరూపాయలు ప్రైవేట్ పాఠశాలలకు ధార పోయడానికైనా తల్లిదండ్రులు సిద్ధపడుతున్నారు. ఇది ప్రభుత్వ పాఠశాలల చేతగానితనమా లేక ప్రైవేట్ పాఠశాలలు చురుకుగా పనిచేసి అడ్మిషన్లు పొందుతున్నాయా? దీనిపై ఒక సమగ్రమైన అధ్యయనం జరగాలి. అసర్ గణాంకాలు మన వ్యవస్థలోని డొల్లతనాన్ని బహిర్గతపరిచాయి. ఇకనైనా మేలుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పటి మాటగా చెప్పుకోవాల్సిన రోజులు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలలను పునరుజ్జీవింప జేయాలి. వాటికి ప్రాణం పోసి నిలబెట్టాలి. పాలకులు, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు అందరూ ఇందులో భాగస్వాములు కావాలి. ●

# 'కల్తీ నెయ్యి'లో అసలు సూత్రధారులెవరు?

గరిమెళ్ల రామకృష్ణ

తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి ప్రసాదంలో లడ్డూకి భక్తుల్లో అచంచల భక్తి, విశ్వాసాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీ! స్వామివారి లడ్డూ ప్రసాదంకి వినియోగిస్తున్న నెయ్యి గతంలో కర్ణాటక ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న (నందిని బ్రాండ్)డైరీ నుంచి సరఫరా చేసేవారు. ఆ క్రమంలో 2023లో ఆ డెయిరీ సంస్థ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడమనీ, టిటిడికి తక్కువ ధరకు నెయ్యి సరఫరా చెయ్యలేమని టెండర్ల దశలోనే వైదొలిగారు. టెండర్లను దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఏఆర్ డైరీ, వైష్ణవి డైరీలను ముందు పెట్టి ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన భోలే బాబా ఆర్గానిక్ డైరీ ప్రైవేట్ లిమిటెడ్ నెయ్యి సరఫరా చేయడం, అందులో కల్తీజరిగిందన్న ఆరోపణలు పెద్దయెత్తున రావడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం మారడం రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పెద్దయెత్తున చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణకు రాష్ట్రప్రభుత్వం నియమించిన సిట్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కేంద్ర దర్యాప్తు సంస్థ సి.బి.ఐ. నేతృత్వంలో మరో దర్యాప్తు బృందం చేపట్టిన విచారణలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని దర్యాప్తు బృందం విచారణలో వెల్లడి అయినట్లు సి.బి.ఐ న్యాయవాది నిందితుల బెయిల్ పిటిషన్ల విచారణ సందర్భంగా రాష్ట్ర హైకోర్టుకి తెలియపరిచారు. భోలే బాబా డైరీకి అసలు పాల సేకరణ, నెయ్యి ఉత్పత్తి చేసే వ్యవస్థే లేదని, వారు సరఫరా చేసింది పామాయిల్‌తో కొన్ని రసాయనాలు కలిపి నకిలీనెయ్యి సర ఫరా చేసినట్లు సి.బి.ఐ. దర్యాప్తులో తేలిన వైనం స్పష్టం అయింది. ఇక్కడ దేవస్థానం అధికారులు అలా కోట్ చేసిన తక్కువ ధరలకు కల్తీ లేని నెయ్యి సరఫరా చేయడం సాధ్య మేనా అనేది కనీసం విచారించలేదు! వాళ్లు సరఫరా చేస్తు న్నది కల్తీ నెయ్యి అని పరీక్షల్లో బహిర్గతమైన తర్వాత ఆ ధరలకు ఎలా సరఫరా చేయగలరు అన్న ప్రశ్న ఉత్పన్నం అయింది. అంటే టెండర్లను ఆమోదించే దశలోనే ఇలాంటి మౌలిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. అయితే ఇక్కడ మనం గమనించవలసిన మరో అంశం సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి టిటిడి దేవస్థానం మాజీ ఈవో, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం తాను నెయ్యిలో కల్తీ జరుగుతుందనీ ల్యాబ్ రిపోర్ట్ ద్వారా స్పష్ట మైందని హెచ్చరించినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. రుచి, శుచితో పాటు లడ్డు పవిత్రతను దేవస్థానం పాలకమండలి కాపాడాలి. కల్తీ నెయ్యి ద్వారాస్వామి వారికి అపచారం జరిగిందని అందుకు ప్రాయశ్చిత్తం కోసం వేడుకుంటున్నానని మీడియా ముందు సుబ్రహ్మణ్యంఆవేదన వెలిబుచ్చారు. ఇక్కడ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా న్యాయస్థానాలు, ప్రజా ప్రతినిధులు ఇలా దేశంలో ఎన్ని సంస్థలు డైరీల పేరుతో కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారు, వాటిపై నిఘా ఉందా? ఈ భోలే బాబా డైరీ ఇతర సంస్థలకు సరఫరా చేసిన కల్తీ నెయ్యిపై విచారణ చేయాలి కదా? ఇదే డైరీలు దేశంలోని ఇతర దేవాలయాలకు సరఫరా చేసిన నెయ్యిపై ఎవరు విచారించాలి? స్వామివారికి సంబంధించిన భక్తుల మనోభావాలకు భంగం కలిగింది. అసలు ఇలాంటి కల్తీ నెయ్యి వాడకం వలన ప్రజారోగ్యం మాటేమిటి? ఒక్క నెయ్యి మాత్రమే కాదు, పాలు కూడా పెద్దయెత్తున నకిలీ పాలు దేశవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి. వీటి నాణ్యతా ప్రమాణాలు పరీక్షించడానికి తగినన్ని పరీక్షశాలలే లేవు? ఆంధ్రప్రదేశ్‌లో కల్తీపాల నిర్ధారణకు హైదరాబాద్‌లో పరీక్షించాలి అంటే మనం నాణ్యతా ప్రమాణాల విషయంలోఎంత ఉదాసీనంగా ఉన్నామో ఆశ్చర్యం కలుగుతుంది! సంవత్సరాల తరబడి కల్తీనెయ్యి సరఫరా చేస్తూ అన్నిస్థాయిల్లో వ్యాపారానికి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నడిపిస్తున్నవారు పరీక్షశాల ఇచ్చే నివేదికలు కూడా తమకు అనుకూలంగా వచ్చేలా జాగ్రత్త పడలేరని చెప్పే పరిస్థితి ఉందా? అంతే కాదు, ఆ సంస్థ ఇప్పటికీ అదే వ్యాపారం కొనసాగిస్తుందా లేక మూతపడిందా అన్నది ఎవరికీ తెలియదు, పట్టదు? ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇప్పటికి మూడు డైరీల బాగోతం మాత్రమే బయటపడింది, దేశంలో ఇంకా ఇలాంటిఎన్ని డైరీలు ఉన్నాయో సమాధానం లేని ప్రశ్న. ఇప్పటికైనా పాలకులు, న్యాయ స్థానాలు పాలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు, తగినంతమంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించ డంపై దృష్టి పెట్టాలి. పాలకులు బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో తిరుమల కల్తీనెయ్యి వ్యవహారం ఒక ఉదాహరణ! ●

# నేతల ప్రచారంలోనే పేదరిక నిర్మూలన!

ఫిరోజ్ ఖాన్

భారతదేశంలో గత పదకొండేళ్లలో దేశంలో తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని ప్రపంచ బ్యాంక్ ఒక నివేదికను విడుదల చేసింది. 26.9 కోట్ల మంది అత్యంత పేదిరకం నుంచి బయటకు వచ్చారని పేర్కొంది. 2011-12లో 34.4 కోట్లమంది తీవ్ర పేదరికంలో ఉండగా, 2022-23 నాటికి ఈసంఖ్య 7.5కోట్లు మాత్రమే అని పేర్కొంది. ఇదే విషయాన్ని అధికార పార్టీ మీడియా, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారంచేస్తున్నది. ప్రధాని మోడీ సైతం తన ప్రసంగాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెబుతున్నారు. అయితే అసలు పేదరికం నిర్వచనం పైనే అనేక విమర్శలు ఉన్నాయి. పేదరికం తగ్గితే మరి 80 కోట్ల మందికి ఉచిత రేషన్, ఉపాధి హామీ వంటి పనులు ఇంకా ఎందుకు కొనసాగుతున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రపంచ బ్యాంక్ డేటాలో అత్యంత పేదరికానికి రోజుకు రూ. 2.15 డాలర్లు (2022-23 ధరల ప్రకారం) అంటే రూ.200లోపు వ్యయం చేసే వారిని పరిగణనలోకి తీసుకున్నది. అంటే నెలకు సుమారు రూ.5200 వ్యయం చేసే శక్తిఉండడం. ఈ కేటగిరిలో 2011-12లో 16.2 శాతం మంది ఉండగా, ఇది 2.3శాతానికి తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 18.4నుండి 2.8శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 10.7 నుంచి 1.1శాతానికి తగ్గింది. దీంతో రూరల్ అర్బన్ పేదరిక వ్యత్యాసం 7.7నుంచి 1.7 శాతానికి తగ్గింది. లోయర్ మిడిల్ ఇన్‌కమ్ పేదరికం అంటే రోజువ్యయం 3.65 డాలర్లు (సుమారు రూ.300) కంటే తక్కువ నుంచి 37 కోట్ల మందికి పైగా బయటపడ్డారని పేర్కొంది. అంటే నెలకు రూ. 8,800 ఖర్చు చేసే శక్తి ఉన్నవారు. అయితే ఇక్కడ పేదరికం నిర్వచనమే తప్పుగా తీసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రోజుకు అన్ని రకాల ధరలు పెరుగుతుండగా.. పేదరికాన్ని లెక్క వేయడానికి తీసుకునే ప్రామాణికాలే తప్పుగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రకారమే తీసుకున్నా.. 2011-12లో 60.18 శాతం మంది ప్రజలు రోజుకు 3.65 డాలర్లు (రూ.300 వరకు) సంపాదనతో జీవించేవారు. 2022-23 నాటికి ఈ సంఖ్య 28.1శాతానికి తగ్గింది. అంటే ఆ నివే



దిక ప్రకారమే చూసుకున్నా ఇప్పటికీ 35 కోట్ల మందికిపైగా ప్రజలు పేదరికంలో ఉన్నట్టే. పేదరికం తగ్గిందని ఓ వైపు ప్రగల్భాలు పలుకుతూనే.. మరోవైపు 80 కోట్ల మందికి (దేశ జనాభాలో 55శాతం) ఉచిత రేషన్‌పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. ఒక వేళ పేదరికం తగ్గితే ఇంత మందికి ఉచిత రేషన్‌పంపిణీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా 30 శాతం కుటుంబాలు ఉపాధి హామీ పథకం పనులపై ఆధారపడి జీవిస్తున్నాయి. 2011-12లో చేసిన సర్వేలతో పోల్చుకుంటే 2022-23 చేసిన హౌస్‌హోల్డ్ కన్స్యూమర్ ఎక్స్ పెండిచర్ సర్వేలో శాంపిలింగ్ డిజైన్, డేటా సేకరణ, రీకాల్ పీరియడ్‌లలో తీవ్ర వ్యత్యాసమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మరోవైపు 2017-18 సర్వే డేటాను ప్రభుత్వం 'డేటా క్వాలిటీ' కారణాలతో విడుదల చేయలేదు, ఇది డేటా పారదర్శకతపై సందేహాలను లేవనెత్తుతున్నది. పేదరికాన్ని ఆదాయం ఆధారంగా కాకుండా వినియోగ వ్యయం ఆధారంగా లెక్కించడం ద్వారా ఇది రోజువారీ కూలీలు, స్వయం ఉపాధి వారి ఆర్థిక అస్థిరతను దాచిపెడుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండావినియోగ ఆధారిత జినీ కోఎఫిషియంట్ (వినియోగ వ్యయంలో ఆర్థిక అసమానతలు) 2011-12లో 28.8 శాతం ఉండగా, ఇది 2022-23కి వచ్చేసరికి 25.5కి తగ్గిందని ప్రపంచబ్యాంకు తెలిపింది. అదే సమయంలో ఆదాయ ఆధారిత జినీ కోఎఫిషియంట్ (ఆదాయ అసమానతలు)2004లో 52 శాతం ఉండగా, 2023లో ఇది 62 శాతానికి పెరిగింది. అంటే ఆదాయ, వ్యయాల్లో పూర్తి వ్యతిరేక దృశ్యం మనకు కనిపిస్తుంది. మరోవైపు 40 శాతానికి పైగా సంపదను దేశంలోని ఒక శాతం జనాభా మాత్రమే కలిగిఉండగా, 6.4శాతం సంపదను దిగువన ఉన్న 50 శాతం మంది జనాభా కలిగి ఉన్నారు. రానున్న ఏడాదికాలంలో జరిగే ఆరురాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పేదరికం తగ్గుదల అనే అంశాన్ని ఒక ప్రొపగండాలా అధికార పార్టీ ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. ముఖ్యంగా బిహార్‌లో వచ్చేనవంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఇక్కడ పేదరికం అనేది ప్రధాన సమస్య. పేదరికం తగ్గించామనే అంశం ద్వారా ఇక్కడ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు 2026 మే నుంచి ఆగస్ట్ మధ్యలో అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడా ఈ అంశాన్ని లేవనెత్తి ప్రజలను తమవైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ●

# సీల్డ్‌కవర్ నివేదికకు హైకోర్టు ఓకే

## చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట కేసులో తదుపరి విచారణ రేపటికి వాయిదా




**బెంగళూరు, జూన్ 10:** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనపై దాఖలైన కేసులో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు కొంత గడువు ఇచ్చింది. ఈ దుర్ఘటనపై నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఏజీ) చేసిన అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. జూన్ 4వ తేదీన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద అశేష జనసందోహం పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, చాలా మంది గాయపడ్డారు. ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు, పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇవాళ ఈ కేసు విచారణకు రాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి వి. కామేశ్వర్ రావు, జస్టిస్ సి.ఎమ్. జోషిలతో కూడిన ధర్మాసనం ముందు అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి తమ వాదనలు వినిపించారు. ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఇప్పటికే ఒక న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, నెల రోజుల్లోగా ఆ కమిషన్ నివేదిక సమర్పించనుందని ఆయన కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి బెయిల్ హియరింగ్‌లు కూడా జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో కోర్టులో ఏవైనా వాంగ్మూలాలు ఇస్తే, వాటిని నిందితులు తమకు అనుకూలంగా వాడుకునే అవకాశం ఉందని శెట్టి వివరించారు. అందువల్ల ప్రభుత్వ స్పందనను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఏజీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం అందుకు అంగీకరిస్తూ విచారణను వాయిదా వేసింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో సంబంధిత పోలీస్ అధికారులను సస్పెండ్ చేసినట్లు కూడా ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాలు, జోక్యం చేసుకోవాలంటూ వస్తున్న అభ్యర్థనల నేపథ్యంలో ఈ కేసుపై తదుపరి విచారణను కర్ణాటక హైకోర్టు జూన్ 12న చేపట్టనుంది. అయితే కేసు విచారణలో కర్ణాటక ప్రభుత్వం, సిఎంలనుద్దేశించి ఘాటు వ్యాఖ్యలుచేసింది. ఆర్సీబీ వేడుకలు నిర్వహించాలని ఎప్పుడు ఎక్కడనిర్ణయం తీసుకున్నారని, ట్రాఫిక్ కట్టడిచేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టారని, ప్రజలను,గుంపులను నియంత్రించే చర్యలు ఏమిటి,ఆర్సీబీ విజయోత్సవ వేడుకలకు స్టేడియం దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పాట్లుచేసారా, వేడుకలకు ఎంతమంది ఉం డవచ్చని ముందుగా ఎందుకు అంచనావేయ లేదు. గాయపడినవారికి వైద్యసాయం అందిందా. వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు ఎంతసమయం పట్టింది, 50వేలు అంతకంటే ఎక్కువమంది వచ్చినపుడు నియంత్రించేందుకు మీవద్ద ఉన్న ప్రణాళికలేమిటి, ఈ కార్యక్రమ నిర్వహణకు అనుమతి కోరారా అంటూ ప్రశ్నలు కురిపించింది.



# ఉక్రెయిన్‌పై మరో భీకర దాడి

## 315 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా

**మాస్కో, జూన్ 10:** ఉక్రెయిన్‌పై రష్యా వరుస డ్రోన్ దాడులతో విరుచుకుపడుతోంది. ఇన్నాళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో భీకర దాడులు చేస్తోంది. రాత్రి వేళ ఉక్రెయిన్‌పై 315 షాహెద్ డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 34 మంది తీవ్రంగా గాయపడినట్లు కీవ్ వాయుసేనను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 315 డ్రోన్లతోపాటు ఉత్తర కొరియాకు చెందిన కెఎన్-23 బాలిస్టిక్ క్షిపణులు, ఐదు ఇస్కాండర్-కె క్రూయిజ్‌లను ప్రయోగించింది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌ను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించింది. 213 డ్రోన్లు, ఏడు క్షిపణులను నేత కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. రాడార్స్ నుంచి 64 డ్రోన్లు అదృశ్యం అయినట్లు మీడియా పేర్కొంది. రష్యా దాడులతో దక్షిణ నగరంలో ఉన్న ప్రసూతి ఆస్పత్రి, వైద్య పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

కాగా 479 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా మరోసారి భీకర దాడులు నిర్వహించింది. ఇటీవల జరిగిన దాడిలో 20 క్షిపణులను ప్రయోగించిందని మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్లు కీవ్ వాయుసేన వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణులను మార్గమధ్యంలోనే తమ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్లు వెల్లడించింది.

# నీప్రియుడుతోనే పోవచ్చుగా..నా అన్నను ఎందుకు చంపేశావ్

## రఘువంశీ సోదరి ఇన్‌స్టాలో ఉద్వేగం

**పాట్నా,జూన్ 10:** అగ్ని సాక్షిగా వివాహమాడిన భర్త కంటే ప్రియుడే ఎక్కువని అనుకుంటే అతడితోనే వెళ్లిపోవచ్చు కదా.. అన్యాయంగా నా అన్నను ఎందుకు చంపావ్?' అంటూ రాజా రఘువంశీ సోదరి శ్రస్తి రఘువంశీ తన వదిన సోనమ్ ను ప్రశ్నించారు. రాజా హత్యతో తీవ్ర విషాదంలో మునిగిన రఘువంశీ కుటుంబం.. పోలీసుల విచారణలో బయటపడుతున్న వాస్తవాలతో వేదనకు గురవుతోంది. తన సోదరుడిని కిరాయి హంతకులతో వదినే చంపించిందని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు శ్రస్తి తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శ్రస్తి తన మనోవేదనను పంచుకున్నారు. సోనమ్‌కు ఆమె ప్రియుడే ఎక్కువని అనుకుంటే ఇంట్లో నుంచి పారిపోయే అవకాశం ఉందని గుర్తుచేశారు. రాజా, సోనమ్ ఇద్దరిని అడిగి తెలుసుకున్నాకే తన తల్లిదండ్రులు వారికి వివాహం చేశారని చెప్పారు. అప్పటికే ప్రియుడు ఉన్నప్పుడు, ప్రియుడితోనే కలిసి ఉండాలని అనుకున్నపుడు సోనమ్ తన అన్నతో వివాహానికి ఎందుకు ఒప్పుకుందని శ్రస్తి ప్రశ్నించారు. ఆమె తల్లిదండ్రులు బలవంతం చేస్తే పెళ్లికి ఒప్పుకుందని అనుకుంటే పెళ్లయ్యాక కూడా తన ప్రియుడితో పారిపోవచ్చు. కానీ సోనమ్ అవేమీ చేయకుండా అన్యాయంగా తన సోదరుడిని చంపించిందని శ్రస్తి ఆరోపించారు. మా అన్నయ్య ఏడు జన్మలు తోడుంటానని సోనమ్‌కు ప్రమాణం చేశాడు, కానీ ఆమె ఏడు రోజులు కూడా మా అన్నతో ఉండలేకపోయింది. నా సోదరుడు ఏం తప్పు చేశాడని చంపేశావ్? నీకు వేరొకరు నచ్చితే వారితో పారిపోవచ్చు కదా ఎందుకు చంపావ్ ఒకరికి సోదరుడిని, మరొకరికి కొడుకును ఎందుకు దూరం చేశావ్ అంటూ ఇన్ స్టాలో ఓ వీడియో సందేశం పోస్టు చేస్తూ శ్రస్తి కన్నీటి పర్యంతమయ్యారు.

కాగా సోనమ్‌కు రాజ్ కుష్వాహ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని, అతడితో కలిసే ఈ హత్యకు పథకం రచించిందని ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. కుష్వాహ్‌తో పాటు మరో ముగ్గురు నిందితులు ఆకాష్ రాజ్‌పుత్, విశాల్ అలియాస్ విక్కీ, ఆనంద్‌లను మధ్యప్రదేశ్‌లో అరెస్ట్ చేసినట్లు మేఘాలయ డీజీపీ ఇడాశిష నాన్‌గ్రాంగ్ ధ్రువీకరించారు. భర్త హత్యలో సోనమ్ ప్రమేయం ఉందని, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఆయన వెల్లడించారు. రఘువంశీ మృతదేహం లభ్యమైన వారం రోజుల తర్వాత సోనమ్ లొంగిపోవడం గమనార్హం. అయితే, ఈ ఆరోపణలను సోనమ్ తండ్రి తీవ్రంగా ఖండించారు. తన కుమార్తె అమాయకురాలని, మేఘాలయ పోలీసులు ఆమెపై తప్పుడు కేసు బనాయించి ఇరికించారని ఆరోపించారు. ఈ కేసుపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలుస్తానని తెలిపారు. తనను ఎవరో కిడ్నాప్ చేసి, దోచుకోవడానికి ప్రయత్నించారని సోనమ్ ఫోన్‌లో చెప్పిందని, తాను ఘజియాబాద్‌కు ఎలా వచ్చానో కూడా తనకు తెలియదని వాపోయినట్లు ఆయన వివరించారు. ఈ పరస్పర విరుద్ధమైన వాదనలతో కేసు మరింత సంక్లిష్టంగా మారింది. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో లొంగిపోయిన సోనమ్ తనను ఎవరో కిడ్నాప్ చేసి, దోచుకోవడానికి ప్రయ త్నించారని ఫోన్‌లో చెప్పిందని, తాను ఘజియాబాద్‌కు ఎలా వచ్చానో కూడా తనకు తెలియదని వాపోయినట్లు ఆయన వివరించారు.

# హైకమాండ్ ఆదేశాలతో కర్ణాటకలో మళ్లీ కులగణన



**బెంగళూరు, జూన్ 10:** కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని భావిస్తోంది. అధిష్ఠానం ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మంగళవారం సూచనప్రాయంగా ప్రకటించారు. అయితే కులగణన అంశంపై సమీక్ష జరిపేందుకు ఈ నెల 12న కర్ణాటక మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఇదిలా ఉంటే కర్ణాటకలో 2015లోనే అప్పటి ప్రభుత్వం కులగణన జరిపింది. హెచ్ కాంతారాజ్ నేతృత్వంలో కర్ణాటక రాష్ట్ర బిసి కమిషన్ ఈ సర్వేను నిర్వహించింది. ఆ సమయంలో కోటి 35 లక్షల ఇళ్లను సర్వే చేశారు. 51 ప్రమాణాల ఆధారంగా 5.98 కోట్ల మంది డాటాను సేకరించారు. అయితే రాజకీయపరమైన కారణాలు, ఇతర కారణాల దృష్ట్యా ఆ నివేదికను సీల్డ్ కవర్‌లోనే ఉంచారు. ఈ యేడాది ఏప్రిల్‌లో కేబినెట్ ముందుకు ఆ నివేదిక వచ్చింది. అప్పటి నుంచి దశలవారీగా కేబినెట్ భేటీ అవుతూ కర్ణాటక సోషియో ఎకనిమక్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేపై చర్చలు జరుపుతోంది. అయితే ఆ నివేదికలోని ఒబిసి రిజర్వేషన్లను 51 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో లింగాయత్, వక్కలింగ కులాలు ఈ నివేదికను తోసిపుచ్చుతున్నాయి. మరోవైపు మళ్లీ కులగణన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఇటు రాజకీయ వర్గాలు, అటు మేధోవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ముఖ్యంగా టీచర్లను సర్వేలో భాగం చేయడం వల్ల అకడమిక్ ఇయర్‌కు విఘాతం కలిగే అవకాశం ఉందని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జనగణతోపాటే కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణన జరపాలని అనుకుంటుండడం విశేషం. కేబినెట్ సబ్‌కమిటీ లేదంటే లెజిస్లేటివ్ కమిటీ ద్వారా కులగణన సర్వేపై తుది నిర్ణయం తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# లాస్ ఏంజెల్స్‌లో పెరిగిన ఉద్రిక్తతలు

## నేషనల్ గార్డ్స్‌కు తోడు పోలీసులు కూడా రంగప్రవేశం

## రబ్బరు బుల్లెట్లు, లాఠీఛార్జి, భయంకర శబ్దాలప్రయోగం






**లాస్ ఏంజెల్స్, జూన్ 10:** అక్రమ వలసదారుల అరెస్టుతో అమెరికాలోని లాస్ ఏంజెల్స్ నగరంలో నిరసనలు మరింతగా పెరుగుతున్నాయి. వరుసగా నాల్గో రోజు వేలాది మంది జనం వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. అక్రమ వలసదారులను అరెస్టుచేసే క్రమంలో అనుసరిస్తున్న విధానాలను అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వలసదారులతోపాటే ప్రజలు కూడా ట్రంప్ చర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. దీనితో పరిస్థితులను అదుపు చేసేందుకు నేషనల్ గార్డ్స్‌కు సహాయంగా, పెంటగాన్ 700 మంది మెరైన్స్‌ను మోహరించింది. మరోవైపు లాస్ ఏంజెల్స్‌లో జరుగుతున్న నిరసనలను అడ్డుకోవడానికి అదనంగా మరో 2000 మంది నేషనల్ గార్డ్స్‌ను మోహరించడానికి ట్రంప్ ఉత్తర్వులు ఇచ్చారని అధికారులు తెలిపారు. అయితే ఈ అదనపు దళాలను అక్కడకు తరలించడానికి ఒకటి లేదా రెండు రోజులు పట్టవచ్చని ఓ అధికారి తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాన్ని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసన్ తీవ్రంగా ఖండించారు. నిరసనకారులను అదుపు చేసేందుకు అదనంగా 2000 మంది నేషనల్ గార్డ్స్‌ను మోహరించడం మా దళాలను అగౌరపరచడమే అవుతుందని ఎక్స్ వేదికగా అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రజా భద్రత గురించి కాదు. ఇది ప్రమాదకరమైన అధ్యక్షుడి అహాన్ని తెలియజేస్తోందని న్యూసమ్ ఘాటు విమర్శలు చేశారు. నేషనల్ గార్డ్‌లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఇలా అక్రమంగా నేషనల్ గార్డ్‌లను మోహరించడం తమ రాష్ట్ర సార్వభౌమత్వాన్ని కాలరాయడమే అని న్యూసమ్ అక్షేపించారు. దీనిపై కోర్టులో దావా వేయనున్నట్లు తెలిపారు. ఇది చట్ట విరుద్ధమని, అనైతికమని, రాజ్యాంగ విరుద్ధమని న్యూసమ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయకుండా అక్కడ నేషనల్ గార్డులను నేరుగా మోహరించడం గత కొన్ని దశాబ్దాల్లో ఇదే ప్రథమం కావడం గమనార్హం. ట్రంప్ తీసుకున్న ఇలాంటి దుందుడుకు చర్యలవల్లే ఆందోళనలు మరింత పెరిగాయని న్యూసమ్‌తో పాటు, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ విమర్శించారు. ఆందోళనకారులను అడ్డుకునేందుకు భద్రతా దళాలు బాష్పవాయువు, రబ్బర్ బుల్లెట్లను, పొగ బాంబులను, చెవులు చిల్లులు పడే శబ్దాలను ప్రయోగించాయి. దీనితో నిరసనకారులు ప్రతిదాడులకు దిగారు. పలు మార్గాలను దిగ్బంధించారు. ఒకదశలో తమను తాము రక్షించుకునేందుకు పోలీసులు వంతెన కింద వెళ్లి దాక్కోవాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో అనేకమంది ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. లాస్ ఏంజెలెస్‌లో నేషనల్ గార్డులను మోహరించాలనే ట్రంప్ నిర్ణయాన్ని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గట్టిగా సమర్థించారు. కాలిఫోర్నియా గవర్నర్, లాస్ ఏంజెలెస్ మేయర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన పోస్టును మస్క్ షేర్ చేశారు. జేడీ వాన్స్ పోస్టులను కూడా మస్క్ రీపోస్టు చేశారు.

# గ్రెటా థన్‌బర్గ్‌ను వెనక్కి పంపిన ఇజ్రాయెల్





**టెల్‌అవీవ్, జూన్ 10:** గాజాలో మానవతాసాయం అందించేందుకు ఓ నౌకలో బయల్దేరి వెళ్తుండగా స్వీడిష్ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్‌సహా 12 మందిని ఇజ్రాయెలీ సైన్యం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆమెను దేశం నుంచి వెనక్కి పంపినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. గ్రెటాను ఫ్రాన్స్‌కు పంపిస్తున్నామని, అక్కడి నుంచి స్వీడన్‌కు వెళ్తుందని పేర్కొంటూ ఇజ్రాయెల్ విదేశాంగశాఖ ఆమె ఫొటోను ఎక్స్‌లో పోస్టు చేసింది. ఆంక్షలను ఉల్లంఘించి తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించినందుకుగాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. గ్రెటా, మరో ఇద్దరు కార్యకర్తలు, ఓ జర్నలిస్టు ఇజ్రాయెల్‌ను విడిచి వెళ్లడానికి అంగీకరించడంతో వారిని ఫ్రాన్స్‌కు పంపించామని ఇజ్రాయెల్‌లోని లీగల్ రైట్స్ గ్రూప్ అదాలా పేర్కొంది. ఇతర కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లడానికి నిరాకరించడంతో వారిని నిర్బంధంలో ఉంచి అధికా రులు విచారిస్తున్నారని తెలిపింది.

గాజా పౌరుల కోసం ఆహారం, బేబీ ఫార్ములా తీసుకొని గ్రెటా థన్‌బర్గ్, మెంబర్ ఆఫ్ యూరోపియన్ పార్లమెంట్ రీమా హసన్‌తోపాటు మొత్తం 12 మంది జూన్ 6న సిసిలీ ప్రాంతం నుంచి ఓ నౌకలో బయల్దేరారు. మంగళవారం సాయంత్రానికి గాజా చేరుకోవాల్సి ఉండగా సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ ఆర్మీ అంతర్జాతీయ జలాల్లో వీరిని అడ్డుకుంది. అనంతరం నౌకను ఇజ్రాయెల్ పోర్టుకు మళ్లించాయి. గాజా నలువైపులా ఆంక్షలు ఉండటంతో వీరి నౌకను అదుపులోకి తీసుకున్నట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. అయితే అది సాయం అందించడంకోసం వస్తోన్న నౌక కాదని, కేవలం సెలబ్రిటీల 'సెల్ఫీ'యాత్ర అని ఇజ్రాయెల్ విదేశీ మంత్రిత్వశాఖ ఆరోపించింది.

# కమల్ సహా ఆరుగురు రాజ్యసభ అభ్యర్థులు ఏకగ్రీవం



**చెన్నై,జూన్ 10:** మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి ఆరుగురు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార డీఎంకే నుంచి ముగ్గురు, ప్రతిపక్ష ఏఐడీఎంకే నుంచి ఇద్దరు, ఎంఎన్‌ఎం నుంచి కమల్ హాసన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల పరిశీలన తర్వాత డీఎంకే, ఏఐడీఎంకే, ఎంఎన్‌ఎం సభ్యుల నామినేషన్ పత్రాలు ఆమోదం పొందినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం ఏడుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతీ అభ్యర్థికి సుమారు 10 మంది ఎమ్మెల్యేల మద్దతు తెలపాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే స్వతంత్ర అభ్యర్థులకు ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో నామినేషన్ తిరస్కరణకు గురైంది. నామినేషన్ల విత్ డ్రాకు జూన్ 12వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలోనే ఈనెల 12న రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆ ఆరుగురికి సర్టిఫికెట్లు అందజేయనున్నారు. అంతకుముందు శుక్రవారమే రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు కమల్ హాసన్. చెన్నై సెక్రటేరియట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఆయనతో పాటు ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మా, ఎస్ఆర్ శివలింగం సైతం డీఎంకే తరఫున నామినేషన్ వేశారు. మరో ఇద్దరు అన్నా డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. తమిళనాడులో త్వరలో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2025 జూలై 25న ముగియనుండడంతో జూన్ 19న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలోనే జూన్ 2న ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 9న ముగిసింది. ఆరు సీట్లకు గానూ 3 స్థానాల్లో డీఎంకే, రెండు స్థానాల్లో అన్నాడీఎంకే, ఒక స్థానానికి డీఎంకే మిత్రపక్షమైన ఎంఎన్‌ఎంకు పోటీ చేశాయి.

# స్కూలులో విద్యార్థి కాల్పులు, 11 మంది మృతి

## స్వయంగా కాల్చుకొని విద్యార్థి ఆత్మహత్య

**గ్రాజ్(ఆస్ట్రియా),జూన్ 10:** ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్ షుట్జెన్‌గాస్సె పాఠశాలలో ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో 11మంది మరణించగా, మరికొందరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పాఠశాల భవనం లోపలి నుంచి తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందింది. ఆస్ట్రియా ప్రభుత్వ ప్రసార సంస్థ వివరాలను చూస్తే ఈ కాల్పుల్లో కనీసం 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్యను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. మరణించిన వారిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. కాల్పులు జరిపిన విద్యార్థి కూడా మరణించిన వారిలో ఉన్నాడని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే ఖర్ వెల్లడించారు. డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సె లోని ఫెడరల్ అప్పర్ సెకండరీ పాఠశాలలో ఈ కాల్పులు జరిగాయని ఆస్ట్రియా పోలీసులు సోషల్ మీడియా పోస్టులో ధృవీకరించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, పాఠశాలను పూర్తిగా ఖాళీ చేయించి, విద్యార్థులు, సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పోలీసులు ఎక్స్ ద్వారా తెలిపారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ మంచి వ్యక్తి

## ప్రశంసించిన ఎరాల్ మస్క్



**మాస్కో, జూన్ 10:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ తండ్రి ఎరాల్ మస్క్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పుతిన్ చాలా మంచి వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై మీడియా తప్పుడు కథనాలు ప్రచురితం చేస్తోందని ఆరోపించారు. రష్యాలో నిర్వహించిన ఫోరం ఆఫ్ ద ఫ్యూచర్ 2050 కార్యక్రమంలో ఎరాల్ మస్క్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'పుతిన్ నిలకడ స్వభావం కలిగినవారు. ఒక మంచి మనిషి. కానీ, పాశ్చాత్య మీడియా ఆయనతోపాటు రష్యాపైనా బురద జల్లుతోంది. శత్రుదేశంలా చిత్రీకరించేందుకు అవాస్తవ కథనాలు ప్రసారం చేస్తోంది. ఆయన గురించి ప్రచురితమైన ఆ వార్తలన్నీ అర్థం లేనివి'అని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈవ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, యుకె పార్లమెంట్ మాజీ సభ్యుడు జార్జ్ గల్లోవే, అమెరికా రేడియో హోస్ట్ అలెక్స్ జోన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్‌ల మధ్య విభేదాలు తీవ్రంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై ఎరాల్ మస్క్ ఇటీవల స్పందించారు. గత కొన్ని నెలలుగా పరిపాలనకు సంబంధించిన విషయాల్లో మస్క్, ట్రంప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్నారు. అయితే ట్రంప్ తీసుకువచ్చిన బిల్లు నేపథ్యంలో మస్క్ తీవ్ర అసహనానికి గురయ్యాడనిఅ ందుకే అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయంలో వారిద్దరి మధ్య గొడవ వచ్చిం దన్నారు. ఇరువురూ వివాదాలను పక్కనపెట్టి కలిసి పని చేయాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు.

# రూ.100 కోట్ల విలువైన ఆస్తులు జప్తు

## ముడా కుంభకోణంలో ఇడి దర్యాప్తులో వేగం


**బెంగళూరు,జూన్ 10:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92ఆస్తులను తాత్కాలికంగా జప్తుచేసింది. ఇప్పటి వరకు రూ.400 కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకారసంఘాల పేరుతో నమోదయ్యాయని ముడా అధికారులతో సహా పలువురు బడావ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది.

# ఇప్పటికైనా డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోండి

## ప్రధాని మోడీకి ఖర్గే ఘాటైన లేఖ

**న్యూఢిల్లీ,జూన్ 10:** లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంటడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఘాటుగా లేఖ రాశారు. ఆలస్యం చేయకుండా వెంటనే ఈ పదవికి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలని కోరారు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉండటం ప్రజాస్వామ్య సూత్రాలను విరుద్ధం. అలాగే రాజ్యాంగంలోని నిబంధనలను కూడా ఉల్లంఘించినట్లు అవుతుంది. మొదటి నుంచి 16వ వరకు అన్ని లోక్‌సభల్లో డిప్యూటీ స్పీకర్ ఉన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి. స్పీకర్ తర్వాత లోక్‌సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్‌దే. కొత్తగా ఏర్పడిన లోక్‌సభ రెండో లేదా మూడో సమావేశంలో డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నుంచి డిప్యూటీ స్పీకర్‌ను నియమించడం సంప్రదాయం అని లేఖలో ఖర్గే పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో వరుసగా రెండు పర్యాయాలు ఈ పదవి ఖాళీగా ఉండటం ఇదే మొదటిసారని మల్లికార్జున ఖర్గే అన్నారు. 17వ లోక్‌సభలో ఈ పదవికి ఎన్నిక జరగలేదని, ప్రస్తుతం కొనసాగుతున్న 18వ సభలోనూ ఇదే కొనసాగుతోందని పేర్కొన్నారు. ముందుగా చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని సభ సంప్రదాయాలకు, మన పార్లమెంట్ ప్రజాస్వామ్యసూత్రాలకు అనుగుణంగా వెంటనే లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

# బీహార్‌లో బోగస్ పోలీస్‌స్టేషన్: యేడాదిపాటు యధేచ్ఛగా దందాలు



**పూర్ణియా,(బీహార్), జూన్ 10:** నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి, దాదాపు ఏడాదిపాటు యథేచ్ఛగా అక్రమ కార్యకలాపాలు కొనసాగించిన షాకింగ్ ఘటన బీహార్‌లో వెలుగులోకి వచ్చింది. నిందితుడు రాహుల్‌కుమార్ షా పూర్ణియా జిల్లా పరిధిలోని మోహని గ్రామంలో ఈ నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటుచేశాడు. గ్రామీణ రక్షాదళ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ స్థానిక యువతను నమ్మించి వారి నుంచి లక్షలరూపాయలు వసూలు చేశాడు. కానిస్టేబుల్, చౌకీదార్ వంటి పోస్టుల పేరుతో ఈ అక్రమ నియామకాలు చేపట్టాడు. ఒక్కో యువకుడి నుంచి రూ.2,500 నుంచి రూ. 5,000వరకు దండుకున్నట్టు తెలుస్తోంది. ఇలా డబ్బులు చెల్లించిన వారికి పోలీసు యూనిఫాంలు, లాఠీలు, నకిలీ గుర్తింపు కార్డులు కూడా అందజేశాడు. వారితో గ్రామాల్లో పెట్రోలింగ్ చేయించడం, మద్యం అక్రమ రవాణాపై దాడులు నిర్వహించడం వచ్చిన డబ్బులో కొంత భాగం తాను ఉంచుకుని, మిగిలిన మొత్తాన్ని నకిలీ ఉద్యోగులకు పంచిపెట్టేవాడు. అంతేకాకుండా స్వాధీనం చేసుకున్న మద్యాన్ని లంచాలు తీసుకుని తిరిగి వారికే అప్పగించేవాడు. అయితే, ఇటీవల ఈ వ్యవహారం గుట్టురట్టవడంతో ప్రధాన సూత్రధారి అయిన రాహుల్ కుమార్ షా పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే సంక్షేమ పథకాలు

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** సదరం సర్టిఫికెట్ల జారీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, అందుకే అర్హులు చాలా మంది నష్ట పోయారని మంత్రి సీతక్క ఆరోపించారు. బేగంపేట లోని టూరిజం ప్లాజాలో సదరం ధ్రువీకరణ పత్రాల కోసం వైకల్య గుర్తింపుపై డాక్టర్లకు వర్క్ షాప్ నిర్వహించారు. మంగళవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్లకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత అనుభవాల దృష్టిలో దివ్యాంగులకు వైకల్యాన్ని గుర్తించేందుకు డాక్టర్లకు రాష్ట్ర చరిత్రలో మొదటి సారి వర్క్ షాపును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతో వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉంది అనే అంశాన్ని డాక్టర్లు పక్కాగా గుర్తించి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 38 ఆస్పత్రుల్లో సదరం సర్టిఫికెట్ల జారీ కోసం అంగవైకల్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఒక్కో ఆస్పత్రికి పది లక్షల చొప్పున మొత్తం రూ.3.8 కోట్లను రిలీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ ఇవ్వకపోతే వారికి తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందని అన్నారు. ఈ సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేయూత పెన్షన్, ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి స్వయం ఉపాధి పథకాలకు సదరం సర్టిఫికెట్స్ ఆధారమన్నారు. అందుకే డాక్టర్లు మానవతను జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దివ్యాంగులకు ఆత్మగౌరవం దక్కాలంటే డాక్టర్లు పక్కాగా పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచనలిచ్చారు. అర్హులు ఎవరు నష్టపోకూడదని, వైద్య వృత్తి అంటే ప్రాణం పోసే వృత్తి అని చెప్పారు. 21 రకాల వైకల్యాలను గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తున్నామని చెప్పారు. వైకల్యాన్ని సరిగ్గా నిర్ధయించేందుకు డాక్టర్లకు ఓరియంటేషన్ ఇప్పిస్తున్నామన్నారు. ఎంతో అనుభవం ఉన్న వైద్య నిపుణులతో డాక్టర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సర్టిఫికెట్ల ఆధారంగానే దివ్యాంగులకు ఉపాధి, ఉద్యోగం, ఆత్మగౌరవం లభిస్తుందన్నారు. ఈ పవిత్ర యజ్ఞంలో దివ్యాంగు లందరికి డాక్టర్లు అండగా నిలవాలన్నారు. దివ్యాంగుల పరికరాల కోసం ప్రతి సంవత్సరం రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఓరియంటేషన్ కార్యక్రమానికి 200లకు పైగా డాక్టర్లు హాజరైనట్లు చెప్పారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టిన సిఎం రేవంత్

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాకట్టు పెడుతున్నాడని రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్ రెడ్డి టూర్లు వేస్తున్నారని అన్నారు. 46వ సారి హస్తినకు వెళ్లడని సెటైర్లు వేశారు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఒక అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా మారిందని అన్నారు. ఆనాడు ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న అంజయ్యను అవమానిస్తే తెలుగు ప్రజలు తిరగబడ్డారని అన్నారు. కానీ నేడు రేవంత్ హైకమాండ్ దగ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం దెబ్బతింటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెబుతారని లక్ష్మణ్ అన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ



బిసిల భవిష్యత్ కార్యాచరణపై జరిగిన సదస్సులో పాల్గొన్న ఆర్. కృష్ణయ్య, మధుసూదనాచారి, తాడూరి శ్రీనివాస్, గుజ్జ సత్యం తదితరులు

# బిసిలకు అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విమర్శ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలసీ వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు అన్యాయం చేస్తున్నారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. మంగళవారం 'తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వ మద్ధతు కోసం భవిష్యత్ కార్యాచరణ' అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బిసి విధానాలను అమలుచేస్తూ తన మంత్రివర్గంలో 27 మంది బిసిలకు మంత్రిపదవులు కల్పించారు. సిఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పి స్తామన్నారు. దీనిప్రకారం ఆయన మంత్రివర్గంలో ఆరుగురికి అవకాశం కల్పించాల్సి ఉండిపోయి ముగ్గురు బిసిలకు మాత్రమే మంత్రిపదవులు కల్పిం చారని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి బిసిల పట్ల తన వైఖరి మార్చుకోకుంటే ఉప్పెన వస్తుందని ఆయన హెచ్చరించారు. శాసనమండలి బిఆర్ఎస్ పక్ష నాయకుడు మధుసూదనాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి లను రెండోశ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలు అసమానతలకు గురవుతున్నారని, పాలకవర్గం కుట్రలకు బలైపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెన్‌సెస్‌ను శాస్త్రీయ బద్ధంగా చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. సమావేశంలో బిసి నేతలు నీలం వెంకటేష్, రాజేందర్, శారదాగౌడ్, అనంతయ్య, పి.సతీష్, కోల జనార్ధన్, ఎ.రాజు నేత, మణికంఠ, భాస్కర్, లింగస్వామి, ఆదిమల్లేశం తది తరులు పాల్గొని మాట్లాడారు.

# ప్రతి జిల్లాలో మోడల్ ఇంక్లూజివ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సెటా వినతి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి కార్యాలయానికి లేఖ రాసిన మంత్రి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ మోడల్ ఇంక్లూజివ్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఈటిఏ) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని ఆయన క్యాంప్ కార్యాలయంలో సెటా ప్రతినిధులు కలిసి.. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మోడల్ ఇంక్లూజివ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ వినతిపత్రంపై స్పందించిన మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక అవసరాల గల విద్యార్థుల కోసం వెంటనే స్పందిస్తూ సంబంధిత విషయంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి పర్సనల్ సెక్రటరీ ప్రవీణ్ పి నాయర్‌కి లేఖ రాసినట్టు తెలిపారు.

తాము సమర్పించిన లేఖకి స్పందించి కేంద్ర విద్యా శాఖ మంత్రికి లేఖ రాసినందుకు సెటా రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రివర్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు. స్పెషల్ ఎడ్యుకేషన్ రంగానికి ఇది ఒక నూతన దిక్సూచి అవుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.



బంజార గిరిజనుల జీవన చిత్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్

# 'బంజార గిరిజనుల జీవన చిత్రం' ఆవిష్కరణ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 10, ప్రభాతవార్త:** గిరిజనుల స్థితిగతులపై '1961లో బంజార గిరిజనుల జీవన చిత్రం' 1973లో రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ నేటి తరానికి ఉపయోగపడేలా తెలుగు అనువధించి ప్రచురించిన పుస్తకాన్ని టిజెఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ఆవిష్కరించారు. దీంతోపాటు ఆంగ్ల పుస్తకం 'బంజార ట్రిబస్ ఇన్ 1961ని' కూడా ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ బంజార రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆ పుసకాలను ఆవి ష్కరించిన కోదండరామ్ మాట్లాడుతూ గిరిజన జాతుల గత (1961), నేటి పరిస్థితులు వారి జీవన విధానంపై రచయిత సవివరంగా తెలుసుకుని ఇలాంటి మరో పుస్తకాన్ని తీసుకురావాలని కోరారు. ఈ పుస్తకాలు గిరిజనుల అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిస్తాయని, ఈ పుస్తకాలను ప్రభుత్వ అధికారులకు అందించి, బంజార గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. పుస్తకం అనువాదకులు ప్రొఫెసర్ జాటోత్ రాజారామ్ మాట్లాడుతూ బంజారల జీవితాలకు సంబంధించి అన్ని వివరాలు ఈ పుస్తకంలో పొందు పరిచి ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక కార్యదర్శి డిఎస్ఎస్ఆర్ కృష్ణ అధ్యక్షత వహించగా, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబునాయక్, ఆంగ్ల మూల సహసంపాదకుడు ముడావత్ రామునాయక్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల దాడుల్లో 1,188 మద్యం బాటిళ్ల సీజ్

## స్పెషల్‌డ్రైవ్‌లో రూ. 25 లక్షల మద్యం స్వాధీనం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఎన్‌డీపీఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ) పై వారం రోజుల పాటు చేపట్టిన స్వషల్ (డ్రెవ్ సక్సెస్ అయ్యింది. ఈ నెల 3 నుంచి 9 వరకు తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో రూ. 25 లక్షల విలువ చేసే లిక్కర్, బీర్, దేశీదారు మద్యాన్ని ఎక్సైజ్ శాఖ సీజ్ చేశారు. ఈ దాడుల్లో ఎస్‌టిఎఫ్, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ టీమ్‌లతో పాటు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలిసి నిర్వహించిన దాడుల్లో 64 కేసులు నమోదు చేశారు. 33 మందిని అరెస్టు చేసి 19 వాహనాలను సీజ్ చేశారు. దాడుల్లో 1188 మద్యం బాటిళ్లు, 22 లీటర్ల బీరు బీటిళ్లు, 21 లీటర్ల దేశీదారులిక్కర్‌ను ఎక్సైజ్ శాఖ సీజ్ చేశారు.

స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా.. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ డెరెక్టర్ షానవాజ్ ఖాసీం ఇచ్చిన అదేశాల మేరకు ఢిల్లీ, గోవా నుంచి వచ్చె రైళ్లలో ఎస్ టి ఎఫ్ టీమ్‌లు తనిఖీలు నిర్వహించి మద్యం బాటిళ్లను పట్టుకున్నారు.

సికిందకాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానం వచ్చిన వారి బ్యాగులను తనిఖీలు నిర్వహించిన క్రమంలో 40 మద్యాం బాటిళ్లను పట్టుకున్నారు. గోవా నుంచి వాస్కోడిగామా రైలును ఎస్ టి ఎఫ్ టీమ్‌లతోపాటు వికారాబాద్‌కు చెందిన ఎక్సైజ్, డీటిఎఫ్ సిబ్బంది కలిసి జరిపిన దాడుల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ మద్యం పట్టుకున్నారు. ఏసీ రంగారెడ్డి, శంషాబాద్ డీటిఎఫ్‌జరిపిన దాడుల్లో పెద్ద మొత్తంలో ఎన్‌డీపీఎల్ మద్యం పట్టుబడింది. గోవా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న మద్యంతోపాటు డిఫెన్స్ మద్యం బాటిళ్లను పెద్ద మొత్తంలో పట్టుకున్నారు. శంషాబాద్, సరూర్‌నగర్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్, సంగారెడ్డి, మెదక్, వరంగల్ అర్బన్, కరీంనగర్‌లో ఎక్సైజ్‌శాఖ దాడులు నిర్వహించి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ ను పట్టుకున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డెరెక్టర్ ఆధ్వర్యంలో గత వారం రోజుల్లో ఎస్‌టి ఎఫ్, ఎన్‌ఫోర్స్, డిటిఎఫ్ టీమ్‌లతోపాటు ఎక్సైజ్ యంత్రాంగం చేపట్టిన దాడులు మంచి పలితాలు ఇచ్చాయి. ఇదేతీరును అన్నిటీమ్‌లు నిరంతరం దాడులు నిర్వహించి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టాలి. నాన్‌పెయిడ్ లిక్కర్‌ను వినియోగదారులు ఎవ్వరు వినియోగించ వద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ షానవాజ్ ఖాసీం అధికారులను ఆదేశించారు.

# ఆషాఢ బోనాలకు భారీ ఏర్పాట్లు

## 26న తొలి బోనం గోల్కొండలో నిర్వహణ

### ఏర్పాట్లపై మంత్రులు కొండా సురేఖ, పొన్నం సమీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం 28 దేవాలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. బోనాల నిర్వహణకు బడ్జెట్ లోటు కూడా లేదని, ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. మరిన్ని నిధులు అవసరమైతే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయిస్తామని, ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వెల్లడించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇబ్బంది పడ్డారని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పద్భందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జూన్ 26న తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత బల్కంపేట, ఉజ్జయిని మహంకాళీ, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది. ఆలయాల్లో నెలకొన్న సమస్యలపై అందరి అభిప్రాయాలు సేకరిస్తూ బోనాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు మంత్రి కొండా సురేఖ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమన్వయ సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డీజీపీ జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావు, సిపి సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఉక్కు మనిషి.. మోడీ ట్రంప్ మనిషి

## కులాలు, మతాల చిచ్చు తప్ప పాలన తెలియని ప్రధాని

### యుద్ధవిమానాల లెక్క చెప్పడానికి జంకుతున్న మోడీ ప్రభుత్వం

### షాద్‌నగర్ సభలో బిజెపిపై పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ విసుర్లు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్ 9:** పాకిస్థాన్‌తో ధైర్యంగా భారత్ యుద్ధ రంగం లోకి దిగింది.. అమెరికా మధ్యవర్తిత్వాన్ని తిప్పికొట్టింది.. పాకిస్థాన్‌ను తేరు కోలేని దెబ్బ కొట్టింది.. అది ఇందిరమ్మ ఘనత.. ఆమె ఉక్కు మనిషి.. మరి మోడీ మనవాళ్లను కాపాడడంలో విఫలమయ్యారు. చంపిన వాళ్లను శిక్షిం చడంలో తోక ముడిశారు. చివరకు యుద్ధాన్ని కూడా అర్థాంతరంగా ఆపి ట్రంప్‌నకు దాసోహం అన్నారు. ఇందిరమ్మతో మోడీకి పోలిక ఏమిటి? మోడీ పదవుల కోసం పుట్టిన మనిషి.. గాంధీ కుటుంబం త్యాగాల కోసం పుట్టింది.. అని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. షాద్‌నగర్ లో మంగళవారం జరిగిన జైబాపు.. జైభీమ్.. జైసంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒవైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, మరోవైపు బయటి దేశాలకు ఊడిగం చేస్తున్న మోడీ నుండి ప్రజలను కాపాడేందుకు, దేశ సమగ్రతను ఆవిష్కరించేందుకు సమయం ఆసన్నమైందన్నారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి, దానినే రాజకీయంగా భావించే బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగాన్ని తొలగించి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశ సంపదలో 40 శాతం అంబానీలకు, ఆదానీలకు అంటగడుతూ దళిత వర్గాలకు మట్టిని మిగిలిస్తున్న హీనస్థితి, దీన స్థితి భారతీయ జనతా పార్టీదని ఆయన అన్నారు. అందుకే కులగణన ద్వారా ఎవరి శాతం ఎంతో తెలుసు కునేందుకు రాహుల్‌గాంధీ పట్టుపట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కి దక్కుతుందన్నారు. దేశానికి నిజమైన శత్రువులు మోడీ, అమిత్ షా అని ఆయన ఆరోపిం చారు. పాకిస్థాన్‌తో యుద్ధం అర్థాంతరంగా ఎందుకు ఆపాల్సి వచ్చిందో, అసలు ఎన్ని యుద్ధ విమానాలు నేల కూలాయో లెక్క చెప్పడానికి కూడా భయ పడుతున్న మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రంపు చెప్పగానే యుద్ధం ఆపడం వెనక ఆంతర్యం ఏమిటో ప్రజలు గుర్తిం చాలన్నారు. రాష్ట్రంలో పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే, అదే పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను



షాద్‌నగర్ సభలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

బీజేపీ సర్వనాశనం చేసిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్మన్ చల్లా నరసింహ్మా రెడ్డి, ఎన్‌టీయూసీ నాయకుడు కరుణాకర్, జై బాపు, జై భీమ్.. జై సంవిధాన్ ఇంచార్జి తారా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు

## జిప్లస్3 విధానంలో నిర్మాణం

### 16 ప్రాంతాలను గుర్తించిన అధికారులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌తో పాటుగా జిల్లాల్లోని ప్రధాన పట్టణాలు, నగరాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. నగరాల్లో జీ+3 విధానంలో ఇళ్లు నిర్మించనుంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని 16 మురికివాడల్లో ఇప్పటికే స్థలాలను గుర్తించారు. ఐఎస్ సదన్, దిల్‌సుఖ్‌నగర్‌లోని కొన్ని ప్రాంతాలు అనుకూలంగా ఉండగా.. మిగిలిన చోట్ల వివాదాలున్నట్లు గుర్తించారు. వివాదాలు పరిష్కారం అయిన తర్వాత.. ఆయా ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం గ్రామాల్లోని పేదలు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే కొందరు పనులు మొదలుపెట్టగా.. మరికొందరు ఇంటి నిర్మాణానికి రెడీ అవుతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పేదలకు ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. జీ+3 విధానంలో గృహాల నిర్మాణానికి స్థలాల అన్వేషణ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇళ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 16 మురికివాడల్లో గృహనిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికే కొన్ని స్థలాలను గుర్తించారు. వీటిలో ఐఎస్ సదన్ సమీపంలోని సరళాదేవినగర్, దిల్‌సుఖ్‌నగర్‌లోని పిల్లిగుడిసె ప్రాంతాల్లో జీ+3 నిర్మాణాలకు ఎలాంటి సమస్యలు లేవని నిర్ధారించారు. అయితే మిగిలిన 14 ప్రాంతాల్లో మాత్రం వివాదాలు, స్థానికంగా ఇబ్బందులు, కొన్నిచోట్ల కోర్టు కేసులు ఉన్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, గృహనిర్మాణ, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి మరోసారి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని నిర్ణయించారు.

జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ నిబంధనలకు అనుగుణంగా బ్లాకులను నిర్మించడానికి ఈ స్థలాలు సరిపోతాయా అన్నది కూడా ఈ సర్వేలో పరిశీలించనున్నారు. ఒక్కో బ్లాక్ నిర్మాణానికి కనీసం 500 గజాల స్థలం అవసరమని గృహనిర్మాణ శాఖ అంచనా వేస్తోంది. ఇందులో రోడ్డు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కోసం 150 గజాల స్థలం కేటాయించాలి. ఒక్కో బ్లాక్‌లో 16 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు వీలు ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం84 వేల ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే గుర్తించిన మురికివాడల్లో పరిమిత స్థలాలు ఉండటంతో, గ్రేటర్ పరిధిలోని మిగిలిన ప్రభుత్వ, మురికివాడల స్థలాలపై కూడా మరో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే తర్వాత ఎన్ని ప్రాంతాల్లో జీ+3 బ్లాక్‌లు నిర్మించనున్నారు, మొత్తం ఎన్ని ఫ్లాట్లు అందుబాటులోకి వస్తాయనే దానిపై గృహనిర్మాణ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. జిల్లాల్లోని పలు నగరాలు, పట్టణాల్లోనూ మురికివాడల ప్రజలకు జీ+3 విధానంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ తదితర ప్రాంతాల్లోని పేదల బస్తీల్లో ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి త్వరగా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లు, హౌసింగ్ పీడీలను ఉన్నతాధికారులు కోరారు.

# విద్యార్థుల బస్‌పాస్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

## విద్యార్థులకు ఆర్‌టిసి ఉచిత బస్‌పాసులు ఇవ్వాలి

### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) సోమవారం పెంచిన విద్యార్థుల బస్‌పాసులను వెంటనే ఉపసంహారించుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. విద్యార్థులకు ఆర్‌టిసి ఉచిత బస్‌పాస్‌లను ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్‌టిసి బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని.. పెంచిన చార్జీల మూలంగా వారిపై పెనుభారం పడుతుందన్నారు. ఆర్‌టిసి యాజమాన్యం నెలకు రూ. 400 ఉన్న బస్‌పాస్ చార్జీని రూ.600కి పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20శాతానికిపైగా చార్జీలను పెంచి పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని మండిపడ్డారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లను ఇవ్వకుండా ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్‌పాస్ చార్జీలను పెంచడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలను పెంచామంటే.. అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను కూడా పెంచాలని, ఆర్‌టిసిలో విద్యార్థులందరికీ ఉచిత బస్సుపాసులు ఇవ్వాలని.. పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# 91.83 లక్షలకు చేరిన కార్డుల సంఖ్య

# రేషన్‌బియ్యం తూకంలో కోతలతో డీలర్లకు వెతలు

**హైదరబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేసే ప్రక్రియ చౌకధరల దుకాణల డీలర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నది. తెలంగాణలో జూన్‌నెలలో 91.38లక్ష వైట్ రేషన్ కార్డుకలిగిన 3.10లక్ష మందికి జూన్, జూలై, ఆగస్టు మాసంకు సంబందించిన బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. ఒక్కొక్కరికి 18కిలోల బియ్యం చొప్పున ఇవ్వాల్సి ఉండగా అంత స్థాయిలో నిల్వలు రావడంలేదు. క్వింటాల్‌కు సగటున నాలుగు కిలోల బియ్యం తరుగు వస్తుండటంతో డీలర్లు ఇబ్బంది పడుతున్నారు. వంద క్వింటాళ్ళ బియ్యంకు డీలర్లు ఒక క్వింటాల్ నష్టపోతున్నట్లు ఆవేదన చెందుతున్నారు. గోదాం అధికారులు తూకం వేయాలని కోరుతున్న డీలర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తూకం కావాలని కోరుతున్న డీలర్లు ఉదయం 9గంటలకు రావాలని ఆదేశాలు జారీచేస్తున్నారు. వెళ్ళితే అధికారులు పదిన్నర తరువాత వస్తున్నారు. మండల స్థాయి నిల్వల కేంద్రంలో తూకం వేయకుండా నేరుగా డీలర్లకు రవాణా చేస్తున్నారు. గోనె సంచుల బరువుకు సరిపడా, బియ్యం ఇవ్వకపోవడంతో నష్టపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తూతూమంత్రంగా బియ్యం తూకం వేస్తున్నారు. రైస్ మిల్లుల నుంచి వచ్చిన లారీల నుంచి డీలర్లకు తరలించే వ్యాన్లలోకి నేరుగా బస్తాలు చేస్తున్నారు. సాధారణంగా రేషన్ దుకాణాల్లో కచ్చిత మైన తూకం వేస్తేనే ఈపాస్‌లో వివరాలు నమోదవుతుందన్న విషయం తెలిసిందే. ఇదే తరహాలోనే డీలర్లు తమ కోటా బియ్యం తీసుకోవాలన్నా మండల స్థాయి నిల్వల కేంద్రంలో ఈపాస్ యంత్రంలో వేలి ముద్ర వేయాల్సి ఉంటుంది. తూకంలో కొద్దిగా తేడా ఉన్న వారికి ఇవ్వాల్సిన కోటా మంజూరు కాదు. తక్కువ ఉంటే హమాలీ కార్మికులను యంత్రాలపై కూర్చోబెట్టి బరువు సర్దుబాటు చేస్తున్నారు. అప్పటికి సర్దుబాటు కాకపోతే మరో హమాలీ కార్మి కుడు తూకం సరిపోలే వరకు యంత్రంపై ఒత్తిడి పెంచుతుంటారని డీలర్లు అనుభవాలను వివరిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో జిల్లాలోని 2,90,402 కార్డులకు మూడు నెలల కాలానికి 16,748.667 మెట్రిక్ టన్నుల బియ్యం మంజూరైంది. వీటిని 566 దుకాణాలకు తరలించి.. ఈనెల ఒకటో తేదీ నుంచి నెలాఖరులోగా పంపిణీ చేయాలి. అధికారులు పంపిణీ వేగవంతం చేయడానికి తూకం వేయ కుండానే నేరుగా బస్తాలను రేషన్ దుకాణాలకు తరలిస్తున్నారు. గోనె సంచి బరువు 450 గ్రాములుంటుంది. ఆమేరకు బియ్యం నష్టపోతున్నారు. దీనిపై గతంలో డీలర్ల సంఘం ఆధ్వ ర్యంలో ఆందోళన నిర్వహించారు. తూకం వేయడానికి అధికారులు అంగీకరించిన ప్రస్తుతం మూడు నెలల కోటా కావడంతో తూకం వేసే పరిస్థితుల్లేవని గోదాం అధికారులు అంటున్నారు. రెండు తూకం యంత్రాలున్నాయని, మరో రెండు యంత్రాలు అవసరం అని వారు వాపోతున్నారు.

## యాదాద్రి పవర్ స్టేషన్ పనుల పురోగతిపై

# డి.సిఎం భట్టి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 10:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం ప్రజాభవన్‌లో యాదాద్రి థర్మల్ స్టేషన్ ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించారు. జూన్ 9న బిహెచ్ఇఎల్ సిఎండి, టిజిజెన్కో సిఎండి, బిహెచ్ఈఎల్ డైరెక్టర్లు వైటిపిఎస్ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని డిప్యూటీ సిఎంకు తెలియజేశారు. యూనిట్ 1, యూనిట్ 2 పనులు విజయవంతంగా పూర్తి అయ్యాయని, మిగతా మూడు యూనిట్ల పనులు తుది దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. యాదాద్రికి సంబంధించిన అన్ని యూనిట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. వైటిపిఎస్ మొత్తం అంచనా వ్యయం రూ.36,131.99 కోట్లు. ఇది పూర్తిగా దేశీయంగానే ఉత్పత్తి అయ్యే కోల్‌ను (సింగరేణి కాలరీస్ ద్వారా) వాడుతుంది. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. హై ఎఫిషియెన్సీ ఎలెక్ట్రో స్టాటిక్ ప్రీసిపిటేటర్లు (ఈఎస్‌పిఎస్), ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్ (ఎఫ్‌జిడి) యూనిట్లు, సెలెక్టివ్ కాటలిటిక్ రియాక్టర్లు (ఎస్‌సిఆర్), జీరో లిక్విడ్ డిస్చార్జ్ (జెఎల్‌డి) వ్యవస్థ టిజిజెన్కో రైల్వే వాహనాల ద్వారా డ్రై ఫ్లై ఏష్ రవాణా పనులను చేపట్టనున్నారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాక, రోడ్డు రవాణా భారం తగ్గించడంలో కూడా ఉపయుక్తంగా ఉంటుంది. వైటిపిఎస్ పూర్తయిన తర్వాత టిజిజెన్కో విద్యుత్ సామర్థ్యం 7980 మెగావాట్లకు పెరుగుతుంది. టిజిజెన్కో సిఎస్ఆర్ కార్యక్రమం కింద పలు అభివృద్ధి చర్యలను చేపడుతోంది. ఈ కార్యక్రమాల కోసం రూ.100.40 కోట్లు కేటాయించారు. ఇందులో ఇప్పటికే రూ.30 కోట్లు మంజూరు అయ్యాయి. తాల్ల వీరప్ప గూడెం, దామరచర్ల గ్రామాలను దాటి వెళ్లే కొత్త రహదారి నిర్మాణం ఆర్ అండ్ బి శాఖ ద్వారా చేపట్టబడింది. ఇది ప్లాంట్ నుండి డ్రై ఫ్లై ఏష్ రవాణాలో గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందు, ప్లాంట్‌లో పనిచేసే ఉద్యోగుల కోసం 2158 నివాస క్వార్టర్లు నిర్మాణంలో ఉన్నాయి.

# అర్చకుల సంక్షేమం కోసం పలు పథకాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అర్చక ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మంత్రి కొండా సురేఖ రూపొందించిన పలు కీలక పథకాలను హైదరాబాద్‌లో మంగళవారం విడుదల చేశారు. వీటిలో ఉపనయన భత్యం, గృహనిర్మాణ రుణాలు, వివాహాది శుభకార్య భత్యం, గ్రాడ్యుటి, పెన్షన్ ,హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగులందరూ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ పేర్లపై ప్రత్యేక విశేష పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించి, రాష్ట్రానికి సుభిక్షత, శాంతి కలగాలని ప్రార్థించారు. ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా బుక్కా, గులాల్ చల్లుతూ సంబరాలు జరుపుకున్నారు. మంత్రి రూపొందించిన పథకాలు దేవాదాయ శాఖ చరిత్రలో అపూర్వమైనవని, ఇవి అర్చక కుటుంబాల భద్రతకు మార్గదర్శకమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు, సిహెచ్. బద్రీనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి సురేష్, రూపుంజయ శర్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు లక్ష్యంగా కలిగి ఉన్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయిల్ పాం పంటను ప్రోత్సహించడంతో పాటు, విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. సిద్ధిపేట జిల్లాలో తలపెట్టిన ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మాణం పనులు జూలై నాటికి పూర్తవ్వాలని తెలిపారు. ఆయిల్ ఫెడ్ సంస్థ ఆర్థికంగా బలోపేతమౌతూ రైతుకు లాభాలను గడించేలా నిబద్ధతతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పాం నర్సరీల పర్యవేక్షణ సరిగా వుండాలని, నర్సరీ స్థాయిలోనే మొక్కలను సరిగా గుర్తించాలని అందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు అంతర్ పంటల విషయంలో సరైన అవగాహన కల్పించాలని అందుకు వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలన్నారు. వచ్చే దశబ్దానికి అన్ని విభాగాలలో సరిపడ నూతన సాంకేతిక గల ఉద్యోగులను నియమించాలని దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సంస్థ ద్వారా ఆయిల్ ఫెడ్ ఉత్పత్తులు మరియూ ఉప ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసి ఆర్థికంగా బలోపేతం చేసుకుని సంస్థను ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు.

# హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో 13వేల కి.మీ రహదారుల అభివృద్ధి

### ఆర్అండ్‌బి పరిధిలో 7947కి.మీ, పిఆర్ పరిధిలో 5190 కి.మీ రోడ్ల విస్తరణ

### తెలంగాణలో దశలవారీగా 28వేల కి.మీ నిడివిగల రోడ్లను హెచ్ఎఎం మోడల్‌లో అభివృద్ధి

**హైదరాబాద్, జూన్ 10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రహదారుల నిర్మాణంలో హైబ్రీడ్ యాన్యూటి మోడల్ అమలు చేస్తూ నూతన శకానికి ప్రజా ప్రభుత్వం నాంది పలికిందని ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రహదారులు, భవనాల శాఖ , పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని మొత్తం 28 వేల కిలోమీటర్ల రహదారులను దశలవారీగా హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ విధానంలో నిర్మించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలిదశలో ఆర్అండ్‌బి పరిధిలో 7947 కి.మి, పిఆర్ పరిధిలో 5190కి.మి నిడివి కలిగిన రోడ్లను హెచ్ఎఎం విధానంలో అభివృద్ది విస్తరణ చేపట్టాలని నిర్ధారించారు. ప్రస్తుతం రహదారుల నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే జరుగుతోంది. రహదారుల నిర్మాణంలో పెరిగిన వ్యయాలు, మారిన సాంకేతికత, ప్రభుత్వానికి ఉన్న ఇతర పనుల నేపథ్యంలో రహదారుల నిర్మాణంలో వివిధ నూతన పద్ధతులు వచ్చాయి. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో కొత్తగా రోడ్ల అభివృద్ధి కోసం ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఇపిసి), బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్ ఫర్(బిఓటి), హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ వంటి విధానాలు ఆచరణలోకి వచ్చాయి . ఇపిసి విధానంలో ప్రైవేటు సంస్థలు కావొచ్చు, కాంట్రాక్టర్లు రహదారుల డిజైన్లు, రహదారుల నిర్మాణానికి అవసరమైన సామగ్రి సేకరణ, రహదారి నిర్మాణం బాధ్యతలు తీసుకుంటారు. వారికి ప్రభుత్వాలు ఆ మొత్తం నిధులు చెల్లిస్తాయి. ఈ విధానంలో రహదారి నిర్వహణ, యాజమాన్యం, రహదారి నిర్మించిన సంస్థ లేదా కాంట్రాక్టర్‌కు ఉండవు. బిఓటి విధానంలో రహదారి నిర్మాణాన్ని ప్రైవేటు సంస్థలు లేదా కాంట్రాక్టర్లు తమ నిధులతో చేస్తారు. తర్వాత దాని నిర్వహణను మెయింటెనెన్స్ వారే చూస్తారు. రహదారి నిర్మాణానికి అయిన వ్యయాన్ని టోల్ గేట్ల ద్వారా వసూలు చేసుకుంటారు. తాము చేసిన వ్యయం రాబట్టుకున్న తర్వాత ఆ రహదారిని ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. హైబ్రిడ్ యాన్యూటి మోడల్ అంటు ఇటీవల బహుళ ప్రాచుర్యంలోకి వచ్చిన కాంట్రాక్టు విధానంఇపిసి, బిఓటిల కలయికతో ఏర్పడింది. ఈ విధానంలో రహదారి డిజైన్లు, ఆ మార్గంలో వాహనాల రాకపోకలు, ఏరకమైన నాణ్యతాప్రమాణాలతో ఆయా రహదారులు నిర్మించాలి. కల్వర్టులు, ఫ్లైఓవర్లు తదితరాల నిర్మాణాలపై ప్రైవేటు సంస్థలు లేదా కాంట్రాక్టర్లు పూర్తిగా తమ సొంత నిధులతో డీపీఆర్లు రూపొందిస్తారు. ఆ డిపిఆర్ లను పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే ప్రభుత్వం వాటిని ఆమోదిస్తుంది. హెచ్ ఎ ఎం విధానంలో రహదారుల నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు లేదా కాంట్రాక్టు సంస్థలు చేపడతాయి. పనులు కొంత సాగిన తర్వాత ప్రభుత్వం కొంతమేర నిధులు విడుదల చేస్తుంది. మొత్తంగా ఆ రహదారుల నిర్మాణంలో 40 శాతం నిధులను ప్రభుత్వం ఇస్తుంది. మిగతా 60 శాతం నిధులను ఆయా సంస్థలు తమ సొంత వనరులు లేదా బ్యాంకుల నుంచి రుణాల రూపంలో పొంది పనులు పూర్తి చేస్తాయి. కాంట్రాక్టు సంస్థలు వ్యయం చేసిన 60 శాతం నిధులను 10 నుంచి 15 ఏళ్లలో ఏటా కొంత మొత్తం చొప్పున వడ్డీతో కలిపి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ కాలంలో ఆయా రహదారుల నిర్వహణ, మరమ్మతులను ఆయా సంస్థలే చేపడతాయి. ఈ రహదారులపై ఎటువంటి టోల్ గేట్లు ఉండవు. ప్రజల నుంచి ఎటువంటి టోల్ వసూలు చేయరు. ప్రభుత్వానికి ఒకేసారి భారీగా వ్యయం చేసే ఇబ్బంది తప్పడంతో పాటు ఏటా కొంత మొత్తం చెల్లింపు ద్వారా ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. తెలంగాణలో ఆర్ అండ్ బి పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,300 కిలోమీటర్ల రహదారులను హెచ్ఎఎం విధానంలో మూడేళ్లలో దశలవారీగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హెచ్ ఎ ఎం తొలి విడతలో (ఫస్ట్ ఫేజ్) పీఆర్ పరిధిలో 7,947 కి.మీ, ఆర్ అండ్ బీ పరిధిలో 5,190 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపడతారు. హెచ్ఎంఎ మోడల్‌లో నిర్మించే రహదారుల గుర్తింపునకు అధికారులు ఒక యాప్ రూపొందించారు.

రాష్ట్రవ్యాప్తంగా అధికారులతో 30 సాంకేతిక, పరిపాలన నిపుణుల బృందాలను ఏర్పాటు చేశారు. ఇంజినీర్లు మూడు నెలల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. 93 రహదారులకు సంబంధించి ట్రాఫిక్ స్టడీ చేశారు. ప్రతి రహదారిపై ప్రతి 200 మీటర్లకు ఒక పాయింట్ ఏర్పాటు చేసుకొన్నారు. తొలిదశలో రహదారులపై మొత్తంగా 65 వేల పాయింట్లు గుర్తించి అక్కడ పరిస్థితులను నమోదు చేశారు. రహదారి ఎత్తు, లోతు, కల్వర్టు, అక్కడ నేల తీరుతదితర అంశాలు గుర్తించి రోడ్డు నిర్మాణంలో అనుసరించాల్సిన సాంకేతిక ప్రమాణాలకు కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నారు. ట్రాఫిక్ స్టడీ అంటే ఆ రహదారిపై ఒక రోజుకు, ఒక గంటకు ఎన్ని వాహనాలు వెళుతున్నాయని కూడా శాస్త్రీంగా దత్తాంశంను సేకరిచారు. రోడ్డుపై వుండే లోడ్‌భారం కూడా గణన చేసేందుకు ఎటువంటి వాహనాలు ఉన్నాయిని కూడా పరిశీలించారు. సరకు రవాణా వాహనాలు , ప్రయాణికుల వాహనాల విస్తృతి ఆ ఆరోడ్డుపై ఎలా ఉందో కూడా పరిశీలించారు. ట్రాఫిక్ స్టడీ ఆధారంగా ఆ రహదారిని ఎంత సామర్థ్యంతో, ఎన్ని వరుసలుగా నిర్మించాలనే నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. హెచ్ఎఎం విధానంలో రహదారుల నిర్మాణంలో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ గైడ్‌లైన్స్‌తో పాటు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాలను అమలు చేస్తారు. హెచ్ ఎ ఎం విధానంలో ప్రభుత్వం వెచ్చించే 40 శాతంలో యుటిలిటీస్ కరెంట్ స్తంభాలు, పైపులైన్లు, టెలిఫోన్ స్తంభాలు, తీగలు తదితరాలు తొలగింపుతో పాటు జీఎస్టీ ఇతర ఖర్చులకు వినియోగిస్తారు. మిగతా 60 శాతాన్ని కాంట్రాక్టర్లు లేదా కాంట్రాక్టు సంస్థలు బ్యాంకుల నుంచి రుణంగా లేదా సొంతంగా వ్యయం చేస్తారు. హెచ్ ఎ ఎం లో రహదారుల నిర్మాణానికి సంబంధించి టెండర్లు ఆమోదం పొందిన నాటి నుంచి నిర్మాణం మొదలుపెట్టే వరకు ఆ రహదారుల్లో తాత్కాలిక మరమ్మతులను సైతం ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లేదా కాంట్రాక్టు సంస్థలే భరించాలి. రహదారి నిర్మాణంతో పాటు ఆ తర్వాత 15 ఏళ్ల పాటు ఆ రహదారుల మెయింటెనెన్స్‌కు బాధ్యత సైతం ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లేదా కాంట్రాక్టు సంస్థలు చూసుకోవాలి.

# నా హృదయం ఆనందంతో పొంగిపోయింది

### అంజీ వంతెనపై పర్యటించిన ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, జూన్ 10:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవలే ప్రారంభమైన శ్రీనగర్ కాట్రా మార్గంలోని వందేభారత్ రైలులో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రయాణించారు. దేశ రైల్వే వ్యవస్థతో ఎట్టకేలకు కశ్మీర్ లోయ పూర్తిస్థాయిలో అనుసంధానం కావడం పట్ల ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని చూసి తన కళ్లు చెమ్మగిల్లాయని తెలిపారు. ఈ సందర్భంగా ఫరూక్ అబ్దుల్లా మాట్లాడుతూ, దేశ రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కలవడం చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. నా కళ్లు చెమ్మగిల్లాయి. ఈ ఘనతను సాకారం చేసిన ఇంజినీర్లు, కార్మికులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. జమ్మూ నుంచి కాట్రా వరకు సాగిన రైలు ప్రయాణం తనకు గొప్ప అనుభూతినిచ్చిందని, ముఖ్యంగా అంజీ వంతెనతో



పాటు సొరంగాల ద్వారా సాగిన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని, ఇది చిరకాలం గుర్తుండిపోయే అనుభవమని ఆయన వివరించారు. ఈ రైలు సేవల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. జులైలో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రకు వచ్చే భక్తులు ఈ రైలు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని, దీనివల్ల వైష్ణోదేవి ఆలయానికి కూడా భక్తుల తాకిడి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం గణనీయంగా అభివృద్ధి చెందడంతో పాటు ఇరు ప్రాంతాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇది ప్రజలు సాధించిన విజయమని ఆయన కొనియాడారు. కాగా, జమ్మూకశ్మీర్‌లోని కాట్రా, శ్రీనగర్ పట్టణాలను కలుపుతూ ఏర్పాటు చేసిన ఈ వందేభారత్ రైలు సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 6న ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉదంపుర్‌శ్రీనగర్‌బారాముల్లా రైల్ లింకు ప్రాజెక్టులో భాగంగా ఈ మార్గాన్ని పూర్తిచేశారు. జమ్మూ ప్రాంతాన్ని కశ్మీర్ లోయతో కలిపే తొలి రైలు ఇదే కావడం గమనార్హం.

# కొమ్మినేని శ్రీనివాస్‌కు 14 రోజుల రిమాండ్

### గుంటూరు జైలుకు తరలింపు



**మంగళగిరి,జూన్ 10,ప్రభాతవార్త :** ఏపి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన కేసులు సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌కు మంగళగిరి కోర్టు రిమాండ్ విధించింది. మంగళవారం ఉదయం కొమ్మినేని ని పోలీసులు మంగళగిరి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చగా..న్యాయమూర్తి కొమ్మినేనికి 14రోజుల పాటు రిమాండ్ విధించారు. అమరావతి మహిళలు, అమరావతి ప్రాంతంపై అసభ్య కరమైన వ్యాఖ్యలతో నిర్వహించిన డిబెట్‌పై రాష్ట్రంలోని అనేక పోలీస్టేషన్లలో పలువురు మహిళలు ఫిర్యాదులు చేశారు. అందులో భాగంగా తుళూ ్ళరు పోలిస్టేషన్ లో టిడిపి మహిళా నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాదులోని కొమ్మినేని శ్రీనివాస్‌ను ఆయన నివాసంలోనే అరెస్టు చేశారు. అనంతరం గుంటూరుకు తరలించిన పోలీసులు. రాత్రి నల్లపాడు పోలీసే ్టషన్‌లో విచారణ జరిపారు. ఆపై మంగళవారం ఉదయం గుంటూ రు జిజిహెచ్‌లో కొమ్మినేనికి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. మంగళగిరి కోర్టు కొమ్మినేని శ్రీనివాస్‌కు 14రోజులపాటు రిమాండ్ విధించింది.

రిమాండ్ అనంతరం కొమ్మినేనిని గుంటూరు జైలుకు తరలించారు. అయితే ఇప్పుడు కొమ్మినేని విషయంలో ఒకే అంశంపై పలు పోలీస్టేషన్లల్లో కేసు నమోదు అవుతున్నాయి, విజయవాడ సత్యనారాయణ పురం, పడమట పిఎస్ సాలూరు పోలీస్టేషన్‌లో టిడిపి నేతల ఫిర్యాదుతో కొమ్మినేని పై కేసులు నమోదువుతున్నట్లు తెలుసు్తంది. మంగళగిరి కోర్టులో కొమ్మినేని పై దాఖలు చేసిన పలు సెక్షన్లపై న్యాయమూర్తి అభ్యంతరాలు వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఎసీ ్స,ఎస్టీ అట్రాసిటీ కేసు ఈ కేసులో ఎలా చేర్చారంటూ పోలీసులను నిలదీసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును న్యాయమూర్తి తొలగించారని తెలుస్తుంది. ఒకవేళ ఈ కేసులో బెయిల్ లభించిన మిగిలిన కేసుల్లో మళ్ళీ అరెస్టు అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. విచారణ సమయంలో కొమ్మినేని న్యాయమూర్తిని తన వయస్సు రీత్యా కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరగా, న్యాయమూర్తి ఇందుకు తిరస్కరించారు. అనంతరం కొమ్మినేని ని భారీ బందోబస్తు నడుమ గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

# ఉద్యాన కోర్సులకు నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాత పరీక్ష ద్వారా సాధించిన ర్యాంకులతో రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని దస్నాపూర్, పెద్దపల్లి జిల్లా రామగిరి ఖిల్లా, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్, సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూన్ 26వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించడానికి గడువు ఇచ్చినట్లు రిజిస్ట్రార్ భగవాన్ సూచించారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ఇతర వివరాల కోసం ఉద్యాన యూనవర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. లేదా 96032 68682, 70751 20145 ఫోన్ నంబర్లను కూడా సంప్రదించవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.

# చిన్నారి సహస్రకు ఉచితంగా వైద్యం అందించాలి

### అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** చిన్నారి సహస్రకు ఉచితంగా వైద్యం అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఈ నెల 5న పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో, అదే జిల్లాలోని బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి రాము, ఆయన భార్య అనూష మరణించారు. వారి మూడున్నర సంవత్సరాల కూతురు సహస్ర తీవ్రంగా గాయపడింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమెను తొలుత కరీంనగర్‌కు, అక్కడి నుంచి మంగళవారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు. సహస్ర పరిస్థితిపై మీడియాలో వచ్చిన వార్తలు చూసి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చలించిపోయారు. సహస్ర ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. చిన్నారి సహస్రకు పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మంత్రి ఆదేశాలతో హైదరాబాద్ డీఎంహెచ్‌వో, డాక్టర్ వెంకట్ రెయిన్‌బో హాస్పిటల్‌కు వెళ్లి సహస్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారిని ఓదార్చారు. సహస్ర వెన్నుపూసకు తీవ్రగాయమైందని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని డాక్టర్లు వివరించారు. సహస్రకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు డీఎంహెచ్‌వో వెంకట్ సూచించారు. ఇందుకయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని హాస్పిటల్ యాజమాన్యానికి తెలిపారు.

# అటవీ ఉత్పత్తులను పరిచయం చేసేందుకే ట్రైబల్ కేఫ్‌లు

### పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు. కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకాలను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు సర్కారు ట్రైబల్ కేఫ్ ఏర్పాటు చేసినట్లు పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ఆమె మాసాబ్ ట్యాంక్‌లోని ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కేఫ్‌ను మంత్రి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ ట్రైబల్ కేఫ్‌లో20రకాల ట్రైబల్ వంటకాలనుఅందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉట్నూరు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఏటూరు నాగారం ఐటీడీఏలు.. ప్రతి ఒక్కరికీ నోరూ రించే స్వీట్లు, గారెలు తదితర చిరుతిళ్లు, ఇతర ఇతర వంటకాల తయారీ చేయిస్తూ అటవీ ప్రాంత వాసులకు స్వయం ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గిరిజనమ్యూజియంను కలియతిరిగి వారి సంస్కృతి, పోరాటం, తెగల చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసిలతో ఆసక్తిగా మంత్రి సీతక్క వీక్షించారు.

# ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరికలు

## దాడిచేసారో మీ అణుకేంద్రాలే మా లక్ష్యం

**టెహ్రాన్, జూన్ 10:** ఇరాన్‌పై సైనిక దాడికి పాల్పడితే ఇజ్రాయెల్‌లోని రహస్య అణు కేంద్రాలను తక్షణమే లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సాయుధ దళాలు హెచ్చరించాయి. ఈ మేరకు ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి (ఎస్ఎన్ఎస్‌సీ) తాజాగా ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు చెందిన సున్నితమైన నిఘా సమాచారం తమకు లభించిందని ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో ఈ తాజా హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. నిఘా వర్గాల ద్వారా సేకరించిన సమాచారంతో ఇజ్రాయెల్‌లోని కీలక లక్ష్యాలను గుర్తించామని ఎస్ఎన్ఎస్‌సీ తెలిపింది. ఇరాన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఏదైనా సైనిక చర్యకు దిగితే, ఈ లక్ష్యాలపై ప్రతీకార దాడులు చేయడానికి తమ సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంది.

శత్రు దేశాల నుంచి వస్తున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడానికి, అలాగే ఇరాన్ నిరోధక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి చేపట్టిన విస్తృత వ్యూహాత్మక చర్యలలో ఇది ఒక భాగమని ఆ మండలి వివరించింది. ఇరాన్ అణు మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడి చేస్తే, ఇజ్రాయెల్ నిఘా సమాచారం ఆధారంగా అక్కడి రహస్య అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి వీలు కలుగుతుందని ఎస్ఎన్ఎస్‌సీ స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఇరాన్ ఆర్థిక లేదా సైనిక ఆస్తులపై జరిగే దాడులకు కూడా తగిన రీతిలో ప్రతిస్పందించడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఆ మండలి పేర్కొంది. ఇజ్రాయెల్ అణ్వాయుధాలను కలిగి ఉందని చాలా మంది నమ్ముతున్నప్పటికీ, ఆ దేశం ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించడం గానీ, తిరస్కరించడం గానీ చేయలేదు. చాలాకాలంగా వ్యూహాత్మక సందిగ్ధత విధానాన్ని ఇజ్రాయెల్ అనుసరిస్తోంది.


# నదిలో మునిగి 8 మంది మృతి

### ప్రాణాలతో బయటపడిన ముగ్గురు

**జైపూర్, జూన్ 10:** రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బనాస్ నదిలో స్నానం చేయడానికి వెళ్లి 11 మంది యువకులు అందులో మునిగిపోయారు. వీరిలో 8మంది యువకులు మరణించారని, ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారని టోంక్ ఎస్పీ వికాస్ సంగ్వాన్ పేర్కొన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, విహారయాత్రకు వచ్చిన 11 మంది యువకులు స్నానం చేయడానికి బనాస్ నదిలో దిగారు. అకస్మాత్తుగా ప్రవాహం పెరిగింది. దీంతో ప్రవాహంలో చిక్కుపోయిన వారు, అందులోనే మునిగిపోయారు. సమాచారం అందిన వెంటనే, స్థానిక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. స్థానిక గజఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందం సహాయంతో అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. 8 మంది చనిపోయారని, ముగ్గురు సురక్షితంగా రక్షించామని వారి పరిస్థితి నిలకడగా ఉందని ఎస్పీ తెలిపారు. విహార యాత్రకు వచ్చిన యువకులందరూ జైపూర్ నివాసితులుగా చెబుతున్నారు. సంఘటన సమాచారం అందిన వెంటనే, జైపూర్ కలెక్టర్ డాక్టర్ జితేంద్ర కుమార్ సోని టోంక్‌కు బయలుదేరారు. ఈ సంఘటనపై సీఎం భజన్‌లాల్ శర్మ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. బనాస్ నదిలో మునిగి యువకులు మరణించడం చాలా విచారకరమన్నారు. సమాచారం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేశానని, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# ముందు నాలుగు లక్షలు.. ఆపై రూ.20 లక్షలకు సుపారీ పెంపు

### రఘువంశీ హత్య కేసులో సోనమ్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి..



**ఇండోర్, జూన్ 10:** రాజా రఘువంశీ హత్య కేసులో పోలీసులు విచారిస్తున్నా కొద్దీ నిందితులు పలు కొత్త విషయాలు వెల్లడిస్తున్నారు. తన భర్తను హత్య చేస్తే రూ.4 లక్షలు ఇస్తానని సోనమ్ ముందుగా తమకు ఆఫర్ చేసిందని, హత్య అనంతరం మృతదేహాన్ని లోయలో పడేయడానికి నిరాకరించడంతో ఆఫర్‌ను ఏకంగా రూ.20 లక్షలకు పెంచిందని నిందితులు తెలిపినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో పడేయడంలో సోనమ్ కూడా తమకు సహకరించిందని నిందితులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఇదిలావుంటే రాజాను హత్య చేసిన నిందితులు ముగ్గురూ అతడికి ముఖ పరిచయం ఉన్నవాళ్లేనని పోలీసుల విచారణలో తేలింది. ఆ పరిచయంతోనే నిందితులు రాజాను పలకరించి, మాటల్లో పెట్టి ఒక్కసారిగా దాడిచేసి ప్రాణం తీసినట్లు వెల్లడైంది. కేసులో అరెస్టు అయిన రాజ్‌కుశ్వాహాతో సోనమ్‌కు సాన్నిహిత్యం ఉందని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అతడే ఈ హత్యప్లాన్‌నడిపించాడని పోలీసులు చెపుతున్నారు. అయితే హత్యకు వారు ఉపయోగించిన పదునైన ఆయుధంతో తారుమారు అయింది. ఇలాంటి ఆయుధం మేఘాలయలో ఉపయోగించరు. బయటివ్యక్తి ప్రమేయం ఉందని అప్పుడే అర్థం అయిందని పోలీస్ అధికారులు తెలిపారు. కాల్‌రికార్డులు పరిశీలించడంతో రాజ్‌కుష్వాహ్ మేఘాలయకు వెళ్లకపోయినా నిరంతరం సోనమ్‌కు టచ్‌లోనే ఉన్నట్లు గుర్తించారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు

**రఘువంశీ అంత్యక్రియల్లో ప్రియుడు**

ఇదిలా ఉంటే రాజారఘువంశీ అంత్యక్రియల్లో సోనమ్ ప్రియుడు రాజ్‌కుష్వాహ్ కూడా పాల్గొని రఘువంశీ తండ్రిని ఓదారుస్తున్నట్లు కనిపించాడు. రఘువంశీ మృతదేహాన్ని ఇండోర్‌కు తరలించేందుకు నాలుగు వాహనాలు ఏర్పాటు చేసామని, వాటిలో ఒకటిరాజ్ కుశ్వాహ్ నడిపాడని వివరించారు. అరెస్టయ్యాకనే ఆతడిగురించి తమకు తెలిసిందని, తన ప్రమేయం బయటపడకుండా ఉండేందుకే కుశ్వాహ్ రఘువంశీ కుటుం బానికి విధేయుడిగా నటించినట్లు పోలీస్ అధికారులు గుర్తించారు.

# 'అఖండ2: తాండవం' టీజర్ రిలీజ్

గాడ్ ఆఫ్ మాసెస్

నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్ఠాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.

బాలకృష్ణ పుట్టిన రోజు(జూన్ 10) పురస్కరించుకొని అఖండ 2: తాండవం సెన్సేషనల్ టీజర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరిపోయింది. ఈ టీజర్‌తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం.



ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్‌తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజంట్ చేయగలరని బోయపాటి మరోసారి నిరూపించారు. టీజర్‌లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది. నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది. రౌడీలని పక్కకు విసిరే సన్నివేశాలు, త్రిశూలం షాట్ మైండ్ బ్లోయింగ్‌గా వున్నాయి. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ బాలకృష్ణ మాస్ అప్పీల్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలకృష్ణ చెప్పిన డైలాగులు పవర్ ఫుల్‌గా అద్భుతంగా వున్నాయి. థమన్ నేపథ్య సంగీతం నెక్స్ట్ లెవల్‌లో వుంది. బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించే విషయంలో థమన్ కంప్లీట్ డిఫరెంట్‌వరల్డ్‌లో చేస్తారని మరోసారిరుజువైయింది. 14రీల్స్ ప్లస్ నిర్మాణ విలువలు అత్యున్నతస్థాయిలోఉన్నాయి. ప్రతి ఫ్రేమ్‌చాలా గ్రాండియర్‌గా వుంది. ప్రస్తుతం, ఈసినిమాను జార్జియాలోని గ్రాండ్ లొకేల్స్‌లో చిత్రీకరిస్తున్నారు.

# 14న గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024 వేడుక

కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్ 14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు 2024అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. తప్పకుండా జూన్14న హైటెక్స్ వేడుక తారళ తళుకులతో ప్రకాశవంతం కాబోతుంది.






రాయ్ లక్ష్మి నయా లుక్

# 'కల్కి' మూవీకి ఐదేళ్లు పట్టింది: నాగ్‌అశ్విన్

దర్శకుడు నాగ అశ్విన్ మాట్లాడుతూ, కల్కి సినిమా చేయడానికి మాకు ఐదు సంవత్సరాలు పట్టింది. ఈ చిత్రం కోసం ఎంతోమంది భారతదేశ సినీ చరిత్రలోనే ఇప్పటివరకు లేని ఒక గొప్ప విజువల్ వండర్ ను రూపొందించాము. దానికిగాను ప్రభుత్వం వారు మమ్మల్ని గుర్తించి మాకు అవార్డులు ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎంత గుర్తింపు వచ్చినప్పటికీ తర్వాత మన తెలంగాణ గద్దర్ అవార్డు రావడం అనేది ప్రత్యేకంగా అనిపిస్తుంది. ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ గద్దర్ అవార్డును ప్రారంభించి ముందుకు తీసుకు వెళుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. కేవలం ఈ సంవత్సరం కాకుండా ఎన్ని సంవత్సరాలుగా చేసిన సినిమాలన్నిటిని గుర్తించి అవార్డులు ఇవ్వడం అనేది ఎంతో గొప్ప విషయం. సినీ రంగంలో బాక్సాఫీసు రికార్డుల కంటే ఎటువంటి అవార్డులు అనేవి మమ్మల్ని మరింత ప్రోత్సహిస్తాయి. ప్రభుత్వం నుండి వచ్చే ఇటువంటి గుర్తింపులు మమ్ములను మరింత ముందుకు వెళ్లేందుకు తోడ్పడతాయి. అలాగే 2018 లో వచ్చిన మహానటి చిత్రానికి కూడా ఇన్ని సంవత్సరాలకు బెస్ట్ చిత్ర అవార్డు ఇచ్చినందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నాను. కళాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నందుకుగాను తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు.




# 13న 'డిడి నెక్ట్స్ లెవెల్' స్ట్రీమింగ్

ఈసారి సరికొత్తగా సూపర్ నేచురల్ ట్విస్ట్‌తో జీ5 సరికొత్త మ్యాడ్‌నెస్‌కు తలుపులు తెరిచింది. పాపులర్ హారర్ కామెడీ డెవిల్స్ డబుల్ ఇది డీడీ నెక్ట్స్ లెవల్‌గా అందరికీ సుపరిచితమైన సంగతి తెలిసిందే. దిల్లుకు దుడ్డులో ఫ్రాంచైజీలో నాలుగో భాగం ఎక్స్‌క్లూజివ్‌గా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కేవలం జీ5లో మాత్రమే స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. క్రియేటివ్ రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాస్యాన్ని అద్భుతంగా పండించి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తటంలో తనదైన ప్రత్యేకతను సంపాదిం చుకున్న సంతానం ఇందులో ప్రధాన పాత్రలో నటించారు. ఇంకా సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతికా తివారి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ ఈ మూవీ సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ యాక్షన్ హారర్ కామెడీలో గందరగోళంతో పాటు ఆశ్చర్యపోయే కామెడీతో పాటు కాస్త చిన్నపాటి భయం కూడా ఉంటుంది. వ్యంగ్యం, స్లాప్‌స్టిక్ కామెడీ కలగలిసి వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. ఇది కచ్చితంగా ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తుంది. అప్పుడు సదరు రివ్యూవర్ ప్రాణాంతకమైన ఆట నుంచి పోరాడి ఎలా బయటపడ్డాడనేదే సినిమా.తన వాక్ చాతుర్యంతో సినిమాలకు రివ్యూలు చెప్పే కిస్సా (సంతానం)కు విచిత్రంగా ప్రవర్తించే దర్శకుడు హిచ్‌కాక్ ఇరుదయరాజ్ రహస్యంగా ఓ సినిమాను చూడటానికి వ్యక్తిగతంగా రమ్మని ఆహ్వానిస్తాడు. కిస్సా సాధారణంగా డ్రామాతో కూడిన సినిమా అనుకుని వస్తాడు. కానీ నిజానికి సినిమా అలాఉండదు. ప్రొజెక్టర్ ఓసారి ఆన్ కాగానే, కిస్సా ప్రపంచం ఒక్కసారిగా తలకిందులుగా మారుతుంది. ఈ కథాగమనంలో హాస్యం తో నిండిన మలుపులు, రోలర్ కోస్టర్‌లాగా అని పించే సన్నివేశాలతో నిండి ఉంటాయి. డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్ అనేది హారర్, హాస్యం, అడ్వెంచర్‌తో నిండిఉంది. ఓ సినిమా రివ్యూవర్ తను ఉన్న సినిమా రివ్యూ కథ నుంచి బయట పడ్డాడా.. ఈకథలో తనే విలనా? సినిమా టైటిల్ కార్డ్స్ పడుతున్నప్పటికీ చివరకు ఎవరు ఏమవుతారనేదే సినిమా. జీ5 తమిళ, మలయాళ భాషల బిజినెస్ హెడ్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌత్‌మార్కెటింగ్ లాయిడ్ సి గ్జేవియర్ మాట్లాడుతూ, డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్ హక్కులను సంపాదించడం ద్వారా, విభిన్నమైన, ఆకర్షణీయ మైన ప్రాంతీయ కంటెంట్‌ను అందించాలనే నియమాన్ని మేం పాటిస్తు న్నామనే విషయం మరోసారి రుజువైంది. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్ మెంట్ నుంచి వచ్చిన ఈ హారర్‌కామెడీ మూవీలోని థ్రిల్లింగ్ మూమెంట్లు, హాస్యం, విలక్షణమైన కథా శైలి ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అనుభూతినిచ్చింది. ఇలాంటి వైవిధ్యాన్ని ప్రేక్షకులకు అందించటం ద్వారా మాకు ప్రేక్షకులతో బలమైన అనుబంధం ఏర్పడుతుందనే నమ్మకముంది.




# 'తమ్ముడు' ట్రైలర్ లాంచ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు "తమ్ముడు" సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ వీడియోతో తెలిపారు. తమ్ముడు మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందువల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే తమ్ముడు మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్ల గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను తమ్ముడు సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.



నటీనటులు: నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్ పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాత: దిల్ రాజు, శిరీష్ రచన దర్శకత్వం: శ్రీరామ్ వేణు.

# 'సయారా' నుంచి రొమాంటిక్ ట్రాక్ 'బర్బాద్'

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ"సయార్హా. ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సయారా టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. బర్బాద్ అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబిన్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యాన్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవడానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ, ప్రేమ పాటల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టుకొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. జుబిన్ స్వరం చాలా ప్రత్యేకమైనది. జుబిన్ పాట పాడితే వాటికి లైఫ్ వచ్చినట్టుగా అనిపిస్తుంది. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. ఏ గాయకుడికైనా ఇది అరుదైన లక్షణం. అందుకే అలాంటి గాయకులు పెద్ద స్థాయికి వెళ్తుంటారు. రొమాంటిక్ పాటలకు లోతైన భావం ఉంటుంది. అలాంటి పాటలకు గతంలోకి తీసుకు వెళ్లే శక్తి ఉంటుంది. బర్బాద్ అలాంటి వారి జీవితాల్లో మళ్లీ ప్రేమను అనుభవించేలా చేస్తుందని నేను నమ్ముతున్నాను. బర్బాద్ అనేది ప్రేమ, ప్రేమికుల గొప్పదనాన్ని చాటేలా ఉంటుంది. సయారా టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా"బర్బాద్"ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నామ్"ని అన్నారు. ప్రధానంగా యష్ చోప్రా, ఆదిత్య చోప్రా కాంబోలో ఎన్నో ప్రేమ కథా చిత్రాలు వచ్చాయి. ఆషికి 2, మలంగ్, ఏక్ విలన్ వంటి అత్యంత ఇష్టమైన రొమాంటిక్ చిత్రాలను తీసిన మోహిత్ సూరి ఇప్పుడు సయారాతో రాబోతోన్నారు. ఈ చిత్రాన్ని అక్షయ్ విధాని నిర్మించారు.



# 'నిశ్శబ్ద' మూవీ టీజర్ విడుదల

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద. ఈ చిత్రాన్ని శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా, నటుడు సూర్య మాట్లాడుతూ, నిశ్శబ్ద చిత్రంలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ పాత్ర నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను. మా ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌కి బర్త్ డే విశెస్ చెబుతున్నా. ఆయన ఈ చిత్రంతో ఎంతోమంది కొత్తవాళ్లకు అవకాశం కల్పించారు అన్నారు. యువ హీరో కృష్ణ మాట్లాడుతూ, నిశ్శబ్ద సినిమా టీజర్ చాలా బాగుంది. మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. డైరెక్టర్ రమణమూర్తి మంచి హారర్ థ్రిల్లర్ మూవీని చూపించబోతున్నాడు. ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఇలాగే చాలామంది యంగ్ టాలెంట్‌కు అవకాశాలు ఇవ్వాలి అన్నారు.యువ హీరో సంజయ్ మాట్లాడుతూ, టీజర్ లాంచ్ సందర్భంగా నిశ్శబ్ద టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. సినిమాల్లో చిన్నవి, పెద్దవి అనేది ఉండదు కంటెంట్ బాగున్న చిత్రాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. నిశ్శబ్ద సినిమాలో కూడా మంచి కంటెంట్ ఉన్నట్లు టీజర్‌తో తెలుస్తోంది. ఈ సినిమాను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. హీరో మనోజ్ కుమార్ మాట్లాడుతూ, నిశ్శబ్ద మూవీలో హీరోగా నటించే అవకాశంరావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి ఆడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయ్యాను. మా డైరెక్టర్ రమణమూర్తి ఇచ్చిన సజెషన్స్ వల్లే ఈ మూవీలో బాగా నటించగలిగాను. షూటింగ్ టైమ్‌లో ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. మాది చిన్న సినిమా కాదు.

# తెలుగు అమ్మాయిలను ప్రోత్సహిస్తా:

ఇటీవల కాలంలో తెలుగు అమ్మాయిలను ఎక్కువగా పరిచయం చేస్తూ అవకాశాలు ఇస్తున్న నిర్మాత ఎస్ కేఎన్. ఆయన ఇప్పటిదాకా దాదాపు 10 మంది తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్‌గా అవకాశం ఇవ్వడం విశేషం. హీరోయిన్స్‌గానే కాదు చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఎస్ కేఎన్. ఇక తాజాగా తన కొత్త సినిమా చెన్నై లవ్ స్టోరీ ద్వారా తెలుగు అమ్మాయి శ్రీగౌరి ప్రియకు హీరోయిన్‌గా అవకాశం కల్పించారు. కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న చెన్నై లవ్ స్టోరీ మూవీ టీజర్ ఇటీవల రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తానని తను మాటిచ్చినట్లే అవకాశాలు కల్పిస్తున్నారు నిర్మాత ఎస్ కేఎన్. ఈ రోజుల్లో చిత్రంతో రశ్మి, ఆనంది, రొమాన్స్ సినిమాతో మానస, టాక్సీవాలాతో ప్రియాంక జవాల్కర్, సంతోష్ శోభన్ కొత్త చిత్రంతో హారిక, మరో కొత్త చిత్రంతో ఐశ్వర్య, త్రీ రోజెస్ వెబ్ సిరీస్‌తో కుషిత కల్లపును హీరోయిన్స్‌గా పరిచయం చేశారు ఎస్ కేఎన్. ఇప్పుడు శ్రీ గౌరి ప్రియను చెన్నై లవ్ స్టోరీ మూవీతో తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు ఎస్ కేఎన్. ఫ్యూచర్‌లోనూ తాను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇవ్వాలని భావిస్తున్నారీ యంగ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్.



ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్

# ధైర్యసాహసాల సిందూర్ సివంగి..

**కంటికి కనిపించేంత దూరంలో శత్రు కవ్వింపులు... మరోవైపు చొరబాట్లు... డ్రోన్ల మోత, కాల్పుల శబ్దాలు... ఇలాంటి ఉద్రిక్తతల మధ్య అంతర్జాతీయ సరిహద్దుల్లో విధులు నిర్వర్తించడం అంటే మాటలేం కాదు... కానీ, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నేహాభండారీ...**



అక్కడ బోర్డర్ అవుట్‌పోస్ట్‌ని నిర్వహిస్తున్న అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించారు. జమ్మూ పరిధిలోని అంతర్జాతీయ సరిహద్దులో బోర్డర్ అవుట్‌పోస్ట్‌కు కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారిణి నేహా భండారి. ఆమె విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్ట్ ఉంది. కళ్లెదుటే శత్రుదేశ సైన్యం కవాతులు నిర్వహిస్తున్నా, కవ్విస్తున్నా... ఆమె ఇసుమంతైనా బెదరలేదు. నిజానికి అలాంటి సమయంలో ప్రత్యర్థిని ఎదుర్కోవడం అంత సులువైన విషయమేమీ కాదు. కానీ, నేహా మరికొందరు మహిళా బోర్డర్ సెక్యూరిటీ గార్డ్‌లతో కలిసి పాక్ చొరబాట్లను, దాడులను సమర్థంగా అడ్డుకోగలిగారు.

ముందుండి పోరాడాలని... పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతుంటే.. నేహా బృందం సమర్థంగా తిప్పికొట్టింది. ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ... శత్రు సైన్యం స్థానాలను టార్గెట్ చేసి మరీ ప్రతిదాడి చేశారు. నిజానికి ఈ క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్‌లకు వెళ్లేందుకు వీరందరికీ అవకాశం ఉంది. కానీ, వారు... యుద్ధంలో ముందుండి పోరాడాలని నిర్ణయించుకున్నారు. జీరో లైన్ (శత్రు భూభాగానికి సమీపంలోని ప్రాంతం) దాటి మరీ మూడు ఫార్వర్డ్ పోస్టులను నాశనం చేశారు.

మహిళలు ఎందుకు తక్కువ కాదని ఈ పోరాటంతో మేం నిరూపించగలిగాం. నాతో పాటు 1819 మంది మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వచ్చిన డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను సమర్థంగ కేల్చేశాం.. ఇది మాకెంతో గర్వంగా ఉంది అంటారు నేహా. ఆమె ఉత్తరాఖండ్‌కు చెందిన ఆమె 2022లో సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)లో చేరారు. ఆమె కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి నేహా. తాత ఆర్మీలో, తండ్రి సిఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సిఆర్పీఎఫ్ విభాగంలోనే విధరులు నిర్వర్తిస్తున్నారు. ❑

# మహిళా ఖైదీల పిల్లల కోసం..

అందరూ ఖైదీలే... తరచి చూస్తే ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. తెలిసో తెలియకో చేసిన తప్పు తప్పే. చేసిన వాళ్ల శిక్షను అనుభవించాల్సిందే... మరి ఏ తప్పూ చేయని ఖైదీల పిల్లల పరిస్థితి ఏంటి? జైల్లో వాళ్ల పుట్టుక జీవితాంతం మచ్చగా ఉండిపోవాల్సిందేనా? పిల్లల మనుగడకు శాపం అవ్వాల్సిందేనా! సరైన పెంపకం లేక వాళ్లూ నేరాలు చేసి జైలు గోడలకు పరిమితం కావాల్సిందేనా? వినీత తివారీని వెంటాడిన ప్రశ్నలివి. వీటన్నింటికీ సమాధానంగా ఆమె ఏం బతుకుతాడో ఏమో' అంటూ కన్నీళ్లు పెట్టిందో తల్లి. అన్న చనిపోయాక వదినని వ్యభిచారం వృత్తిలోకి లాగాలనుకున్నాడో తమ్ముడు. వాడిని చంపి ముగ్గురు పిల్లల్ని అనాథలుగా వదిలేసి జలు పాలైన మహిళ. ఇలా ఎవ్వరిని కదిపినా కన్నీటి గాథలే. ఇవన్నీ ఒక ఎత్తయితే... జైల్లో ప్రసవించిన మహిళలకు పుట్టిన చిన్నారులు తల్లితోపాటూ బందీలుగా ఉన్నారు. అప్పుడే నిర్ణయించుకున్నా వీళ్లందరికీ ఏదైనా చేయాలని' అంటారు వినీతా.



చేశారంటే.. వినీతది మధ్యప్రదేశ్లోని ఇండోర్. తనో సామాజిక కార్యకర్త. తల్లిదండ్రులు లేని పిల్లల్ని చేరదీసి పెంచేది. 1997లోవాళ్లకోసం 'మను మెమోరియల్ శిక్షణ సమితి' అనే సంస్థను ఏర్పాటు చేసింది. 'సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్షాబంధన్ రోజున ఇండోర్ జిల్లా జైలుకు వెళ్లాం. అక్కడ ఖైదీలకు రాఖీ కడుతున్న ప్పుడు వాళ్ల కళ్లల్లో నీళ్లు... కానుకగా తెలుసుకోవాల్సిం దిగా. వాళ్లే కాదు, మహిళా ఖైదీల పరిస్థితి కూడా అంతే. భర్తను చంపి నాలుగు నెలల గర్భంతో జైలుకు వచ్చిందో మహిళ. పిల్లాడు పుట్టి ఐదేళ్లు దాటాయట. 'వచ్చే ఏడాది బాబుని ఇక్కడ నుంచి తీసుకువెళ్లిపోతారు. అక్కడ వీడు ఎలా

**జైలులోనే పాఠశాల..** స్థానిక ప్రభుత్వం... జైలు నిర్వహణ సిబ్బంది సహాయంతో 2006లో 'కన్హా' పేరుతో పాఠశాల ప్రారంభించారు వినీత. ఖైదీల పిల్లలకు పాఠాలు చెప్పడం మొదలుపెట్టారు. పేరెంటింగ్, లువలు, బయట ప్రపంచంలో బతకడమెలాగో నేర్పుతున్నారు. ఇరవై ఏళ్లుగా ఈ పాఠశాలను నడిపిస్తున్నారు. ఈ కోసం ఎన్నో సవాళ్లు... పిల్లలకు పోషకాహార లోపం ఉందని గుర్తించి, దారికి సరైన ఆహారం అందించడానికి మాతాశిశు సంక్షేమ శాఖతో కలిసి పనిచేశారీమె. మస్య పరిష్కారానికి అంగన్వాడీ కార్యకర్తల సహాయమూ తీసుకున్నారు. ఆరేళ్లు నిండిన పిల్లల్ని తల్లుల కోరిక మేరకు వసతి గృహాలు, వాళ్ల బంధువుల దగ్గరకు పంపుతున్నారు. అంతేకాదు, మహిళా ఖైదీల్లో మార్పు కోసం... లైబ్రరీలు కోసం. అక్కడ వారు ఎంతసేపు కావాలంటే అంతసేపు చదువుకోవచ్చు. వారి జీవిత గాథల్ని కథలుగా రాయొచ్చు. ఇలా రాసిన రచనల ప్రకటన సంకలనాలుగా విడుదల చేశారు వినీత. పిల్లల మనసు తెల్లని పుస్తకం లాంటిది. తల్లిదండ్రుల అనుభవాలు, ఆచరణలే ఆ పుస్తకంలో పాఠాలు, పరిస్థితులకు తలొగ్గి ఖైదీలుగా మారిన వీరంతా తమ' పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వలేకపోయాం అని బాధపడకూడదు. అదే నా ప్రయత్నం' అంటారు వినీత. ❑

# బిపి అదుపులో ఉండాలంటే..



అధిక రక్తపోటు ప్రస్తుతం చాలామంది ఎదర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం వల్ల ఈ సమస్య తలెత్తే అవకాశాలున్నాయి. చాప కింద నీరులా వ్యాపించే ఈ వ్యాధిపై అవగాహన కలిపంచడం కోసమే ఏటా మే 17న 'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే'ని నిర్వహిస్తున్నారు. నేపథ్యంలో అధిక రక్తపోటు అదుపులో ఉంచుకోవడానికి ఉపకరించే కొన్ని సహజసిద్ధమైన మార్గాల గురించి తెలుసుకుందాం..

**ఒతిడే కారణమా? ....**అధిర రక్తపోటుకు మన జీవనశైలిలో చోటుచేసుకునే కొన్ని మార్పులు కారణమవుతుంటాయి. ముఖ్యంగా స్థూలకాయం, నిద్రలేమి, ఉప్పు అధికంగా తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి, గర్భ నిరోధక మాత్రలు, నొప్పి పివారిణులు ఎక్కువగా వాడడం. వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. దీనివల్ల గుండె పోటు, కిడ్నీ సమస్యలు.. వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశమై లేకపోలేదు. కాబట్టి ఎప్పటికప్పుడు బిపి చెక్ చేయించుకుంటూ, డాక్టర్ సలహాలు పాటిస్తూనే దానినన అదుపులో ఉంచుకోవడానికి కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు పాటించడం మంచిదంటున్నారు నిపుణులు.

**.పుచ్చకాయి గింజలు..** పుచ్చకాయలు శరీరం డీహైడ్రేషన్‌కి గురికాకుండా కాపాడతాయి. వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు న్నాయి. ముఖ్యంగా వాని అదుపులో ఉంచు కోవచ్చు.



పుచ్చకాయ గింజలు, గ సమపాళ్లలో తీసుకొని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమం సాయంత్రం.. ఒక్కో చెంచా చొప్పున తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.. ఒక చెంచా పుచ్చకాయ గింజల్ని బరకగా దం టిలో వేసి దాదాపు గంట పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత ర్డీత వ్యవధుల్లో నాలుగు చెంచాల చొప్పున తీసుకుంటే కొన్ని ఆయటపడచ్చు అంటున్నారు నిపుణులు.

**నిమ్మరసం....** ఒక గ్లాసు గోరువెచ్చటి నీళ్లలో అరచెక్క నిమ్మరసాన్ని పిండి రోజూ పరగడుపునే తాగాలి. దీనిలో ఉండే విటమిన్ 'సి' యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి ఫ్రీరాడికల్స్ వల్ల శరీరానికి ఎలాంటి హాని కలగకుండా కాపాడుతుంది. అలాలేనిమ్మరసం రక్త నాళాల్ని, ఫ్లెక్సిబుల్‌గా మార్చడంలో ముఖ్య పాత్రపోషిస్తుంది. అయితే నిమ్మరసం మిశ్రమానికి ఉప్పు, చెక్కర, వంటివి కలపకపోవ డమే ఉత్తమం.

ఉల్లిపాయలు.. ఉల్లిపాయలంటే కొంతమంది మొహం చిట్లించు కుంటారు. కూరల్లో వేసినా తీసి పక్కన పెట్టేస్తుంటారు మరికొందరు. అయితే ఉల్లిపాయల్ని తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు సమస్య నుంచి బయట పడచ్చుంటు న్నారు నిపుణులు. ఇందుకోసం రోజూ చిన్న ఉల్లిపాయ ముక్కను తినడం లేదంటే ఒకటిన్నర చెంచా చొప్పున ఉల్లిపాయ రసం, తేనెల మిశ్రమాన్ని రోజుకు రెండు సార్లు, కనీసం రెండు వారాల పాటు తీసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

★ రెండు చెంచాల మెంతుల్ని నీటిలో వేసి మరిగించాలి. చల్లారాక వడకట్ట తీసుకోవాలి. మెంతుల్లో అధికంగా ఉండే పొటాషియం, ఫైబర్ వంటివి అధిక రక్తపోటు నుంచి ఉపశమనం కలిగించడంలో తోడ్పడతాయి.



★ తేనె కూడా అధిక రక్తపోటు నుంచి విముక్తి కలిగించ డంలో దోహదం చేస్తుంది. ఇందుకోసం రోజూ పరగడుపున రెండు చెంచాల తేనె తీసుకోవ డం మంచిది. అలాగే తులసి రసం, తేనె సమపాళ్లలో కలిపిన మిశ్రమాన్ని కూడా ప్రయత్నిం చచ్చు. అలాగే రోజుకు రెండు అరటిపండ్లు తినడం, అల్లాన్ని రోజువారీ ఆహారంలో భాతం చేసుకోవడం, కూరల్లో ఉన్న తగ్గించ దం నరకమం తప్పకుండా వ్యాయామం చేయడం. వంటి వన్నీ అధిక రక్తపోటును తగ్గించడంలో సహకరిస్తాయి. ❑

# జుట్టును బట్టే తలస్నానం



సిల్కీ హెయిర్ అయినా, ఉంగరాల జుట్టైనా, అలల్లాంటి ముంగురులైనా.. ఇలా ఎలాంటి జుట్టున్న వారైనా సరే.. తలస్నానం చేసే విషయంలో అందరూ ఒకే పద్ధతిని అనుసరిస్తుంటారు. ఈ క్రమంలో కొందరు రెండు, మూడు రోజులకోసారి తలస్నానం చేస్తే.. మరికొందరు వారానికోసారి మాత్రమే తలస్నానం చేస్తుంటారు. కానీ.. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్ల బలహీనపడడం, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం.. వంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వారు సూచిస్తున్నారు. మరి, జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుసుకుందాం. ..

**సెమీ కర్లీ హెయిర్ ..** సెమీ కర్లీ హెయిర్ ఉన్న వారు వారంలో రెండు లేదా మూడుసార్లు తలస్నానంచేయాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఒక వేళ మీ జుట్టు బాగా ఒత్తుగా ఉన్నట్లయితే వారానికి రెండుసార్లు చేసినా సరిపోతుంది. అయితే ఈ క్రమంలో నూనె ఆధారిత షాంపూలను ఎంచుకోకపోవడమే మంచిది. ఎందుకంటే వీటివల్ల జుట్టు సహజమైన కర్లీనెస్‌ని కోల్పోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి గాఢత తక్కువగా ఉండే షాంపూలను ఎంచుకుంట జుట్టుకు ఎలాంటి డ్యామేజ్ జరగదు.

**కర్లీ హెయిర్...** కర్లీ ఎయిర్.. ఇలాంటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయీ కోరుకుంటుంది. అందుకు కారణాలూ లేకపోలేదు. కర్లీ హెయిర్ ఉంటే జుట్టు కాస్త పలుచగా ఉన్నప్పటికీ.. ఒత్తుగా ఉన్నట్లు కనిపిస్తుంది. అంతేకాదు.. ఇలాంటి కురులు అలల్లా ఎగురుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదంతా బాగానే ఉంది కానీ ఉంగరాల జుట్టున్న వారికి ఎదురయ్యే సమస్యల్లా.. జుట్టు త్వరగా పొడిబారిపోవడమే..కాబట్టి గాఢత తక్కువగా ఉండే షాంపూతో వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే తలస్నానం చేయడం మంచిది. అలాగే కురులు తేమను కోల్పోకుండా పట్టులా ఉండాలంటే తలస్నానం చేసే గంట లేదా రెండుగంటల ముందు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు నూనెతో మసాజ్ చేసుకోవాలి.



**పొడి జుట్టా? ..** పొడిబారిన జుట్టు ఉన్న వారి సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఇలాంటి జుట్టున్న వారు తమ కేశాలకు రంగు వేసుకున్నా, హెయిర్ డ్రయర్స్ వాడినా జుట్టు గడ్డిలా మారడం, కుదుళ్లలో దురద, అలర్జీలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేనా.. జుట్టు చివర్లు చిట్లడం,ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జుట్టు నిర్జీవమైపోవడం.. వంటి సమస్యలూ ఎదురవుతుంటాయి. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టాలంటే సహజమైన షాంపూలను ఎంచుకోక తప్పదు. వీటిలో హానికారక రసాయనాలు ఉండవు కాబట్టి జుట్టుకు ఎలాంటి డ్యామేజ్ అయ్యే అవకాశమే ఉండదు. అలాగే పొడి జుట్టు ఉన్న వారు వారానికి రెండు సార్లు తలస్నానం చేయడం, ఈ క్రమంలో బాగా వేడిగా ఉండే నీళ్లు కాకుండా గోరువెచ్చటి నీళ్లను ఎంచుకోవడం మంచిది.

**ఆయిలీ హెయిర్...** కుదుళ్లలో ఉండే నూనె గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల కుదుళ్లు, జుట్టు జిడ్డుగా మారతాయి. ఫలితంగా చుండ్రు, దురద సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఆయిలీ హెయిర్ ఉన్న వారు రోజు విడిచి రోజు తలస్నానం చేయక తప్పదు. అలాగే నూనె ఆధారిత షాంపూలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. కండిషనర్‌ను కూడా జుట్టు చివర్లకు మాత్రమే రాసుకోవాలి. తద్వారా కుదుల్లలో అధిక నూనె ఉత్పత్తి కాకుండా నియంత్రించవచ్చు. ❑

# తరచూ సమస్యా?

తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందా.. కారణం ఎక్కువసేపు మూత్రాన్ని నిలిపి ఉంచడం వల్ల మూత్రనాళంలో బ్యాక్టీరియా చేరి ఇన్ఫెక్షన్‌కు కారణం కావచ్చు. కొన్ని రకాల ఆహార నియమాలు పాటిస్తే అధిగమించవచ్చు.



**దానిమ్మ :** పదే పదే మంటలతో కూడిన మూత్ర విసర్జన అవుతుంటే.. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి పుష్కలంగా ఉండే దానిమ్మరసం తీసుకోవాలి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరిగి బ్యాక్టీరియా దాడిచేయకుండా కాపాడుతుంది.

**ఉలవలు..** కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉండి ట్యాక్సిన్లను తొలగిస్తాయి. వేయించిన ఉలవలను పొడి చేసి నేరుగా తీసుకున్నా, నీటిలో కలిపి తాగినా మేలే. ఇలా రెండు వారాలు చేస్తే ఫలితం ఉంటుంది.

**మెంతులు...** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు మూత్రపిండాలకు ఎంతో మేలు చేస్తాయి. చెంచా మెంతిపొడిని గ్లాసు గోరువెచ్చని నీటిలో వేసి, దంచిన చిన్న అల్లం ముక్క చెంచా తేనె కలిపి రోజు రెండుసార్లు తీసుకుంటే ఉపశమనం ఉంటుంది.

**బచ్చలికూర..** ఎక్కువ పోషకాలుండే ఈ కూర మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న వారికీ, మూత్రపిండాల ఆరోగ్యానికీ ఎంతో మేలు. ప్రొటీన్లు, ఐరన్, విటమిన్-ఎ మెండుగా ఉండే దీన్ని పావుకప్పు నీటిలో ఐదునిమిషాలు ఉడికించాలి. ఆపై ఆ నీళ్లను వడకట్టి గోరువెచ్చగా తాగితే మంచిది. ❑

# పిల్లల్లో డిప్రెషన్

దశాబ్దం కిందటి దాకా పన్నెండేళ్లలోపు పిల్లల్లో మానసిక కుంగుబాటూ, ఆందోళన ల్లాంటివి ఉంటాయంటే వైద్యులు కూడా కొట్టిపారేసేవారు! ఇప్పుడు పరిస్థితి మారింది. తాజాగా కెనడాకి చెందిన క్యాల్‌గరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు..దీనిపైన ఓ పరిశోధన నిర్వహించారు. 2020-21 మధ్య వివిధ పరిశోధనా సంస్థలు 80 వేల మంది పిల్లలపైన నిర్వహించిన 29 అధ్యయ నాలని విశ్లేష ణకు తీసు కున్నారు. ఈ తాజా విశ్లేషణ ద్వారా పిల్లల్లో మానసిక కుంగుబాటు (డిప్రెషన్) 25 శాతం, ఆందోళన (యాంగ్జైటీ) 20 శాతం వరకూ పెరిగాయని తేల్చారు.



చీటికీ మాటికీ కోపం తెచ్చుకోవడం, చిన్న సమస్యలకే ఏడ్చేయడం, ఏకాగ్రతా లోపం, నిద్రలేమి.. ఇవన్నీ ఈ సమస్య లక్షణాలు. కుటుంబంలో ఆర్థికంగానూ, అనుబంధాల పరంగానూ ఏర్పడుతున్న సమస్యలు ఆందోళన పెరుగుదలకి కారణం కావొచ్చంటు న్నారు శాస్త్రవేత్తలు. సామాజిక మాధ్యమాలు కూడా దీనికి కారణమై ఉండొచ్చనీ చెబుతున్నారు. ఈ రెండింటితో పాటూ బడిలో చదువుపరంగా పెరుగుతున్న ఒత్తిడీ ఈ సమస్యకి దారితీయొచ్చని భావిస్తున్నారు. ❑

# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు

వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలుపోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం..

◆ రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురి కాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు,జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.



◆ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

◆. ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.


◆ వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కేన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కేన్సర్‌ను నిరోధిస్తాయి.

◆ ఈ కాడల్లోని యాంటీఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని, తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబార కుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.

◆. వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు. ❑

# భగవద్గీత

ఆధ్యాత్మికం



'మహాత్మా! నాకు సంతానములేకపోవుటచే నా పూర్వీకులకు పుణ్యలోక ప్రాప్తిలేక నరకానికి పోవుదురు. సంతానము కలుగు ఉపాయం తెలిపి నా పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తిని కలుగచేయుడు' అని వేడుకొన్నాడు. అంగిరస మహాముని ప్రసన్నుడై రాజుతో త్వష్టు యాగాన్ని చేయించి యజ్ఞ శేషాన్ని రాజుగారి మొదటి భార్య కృతద్యుతికి ఇప్పించాడు. ఆమె ఒక పుత్రునికి జన్మనిచ్చింది. రాజు సంతోషించి బ్రాహ్మణులను పిలిపించి స్వస్తి వచనములను పలికించి జాత కర్మాదులను చేయించాడు. విప్రులకు, పౌరులకు బంగారు, వెండి వస్త్రాభరణాలను పుష్కలంగా పంచాడు. రాజు కృతద్యుతిని,

శూరసేన దేశమునకు రాజు చిత్రకేతువు. ఆయనకు కోటిమంది భార్యలు. అయినా పిల్లలు కల్గలేదు. రాజు చాలా దుఃఖించాడు అదృష్టవశాత్తు ఒక రోజు అంగిరసముని వచ్చాడు. ఆయనతో

పుత్రుడిని అధికంగా ప్రేమించి ఇతర భార్యలను నిర్లక్ష్యం చేశాడు. ఆ రాణులు అసూయ, ద్వేషాలతో బాలునికి విషం పెట్టి చంపారు. ఇది భాగవతంలో వున్న చిత్ర కేతూపాఖ్యానం. (పుటలు-391 నుంచి 393-భాగవతసుధ-శ్రీరామకృష్ణ తపోవనం, చెన్నై) జాగ్రత్తగా పరిశీలిస్తే త్వష్టు యాగం వల్ల, స్వస్తి వచనాలవల్ల, జాత కర్మాదులవల్ల ఆశించిన ఫలం దక్కలేదు, రాజు గారి కోరిక నెరవేరలేదు. భగవద్భక్తికి పెద్దపీట వేయదలచిన వ్యాస భగవానుడు ఈ కథ ద్వారా సర్వజ్ఞుడైన శ్రీహరిని ఆశ్రయించటమే సంపూర్ణశాంతినిచ్చే చర్యగానీ పరిమిత జ్ఞానంగల మునుల, ప్రాపంచిక అధికారముగల రాజుల చర్యలు పూర్తి ఆనందదాయకములు కావని హెచ్చరించాడనిపిస్తుంది. ఆత్మ విచారణ లేరని తెలిసికొని శాంతిని పొందు, అని అంగిరసముని ద్వారా చెబుతాడు

- రాచమడుగు శ్రీనివాసులు.

# క్రిస్పీ పనీర్ ఫింగర్స్

**కావలసినవి :** పనీర్-200 గ్రాములు, మైదాపిండి-రెండు టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి-టేబుల్ స్పూన్ ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కారం, మిరియాలపొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్ద-అర చెంచా చొప్పున, మిక్స్‌డ్ హెర్బ్స్-పావు చెంచా, బ్రెడ్ పొడి-పావు కప్పు, నూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** పనీర్‌ను పొడుగ్గా ముక్కలు కోసుకోవాలి. వాటి మీద కారం, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, మిక్స్‌డ్ హెర్బ్స్ వేసి.. ముక్కలు తునగకుండా కలియ తిప్పా.లి ఇలా పొడులన్నీ పట్టించిన తర్వాత ఒక పావు గంట పక్కనుంచాలి. మరో పాత్రలో మైదాపిండి, మొక్కజొన్న పిండి, తగినంత ఉప్పు, మిరియాల పొడి వేసి, కొన్ని నీళ్లతో ఉండలు కట్టకుండా చిక్కగా కలపాలి. మసాలా పట్టించిన పనీర్ ముక్కలను మొదట ఈ మిశ్రమంలో, తర్వాత బ్రెడ్ పొడిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే బంగారురంగులో కరకరలాడే పనీర్ ఫింగర్స్ సిద్ధం. ❑

# టి20 వరల్డ్ కప్.. టీమిండియాలో ప్లేస్‌కు పోటీ


అభిషేక్ శర్మ


అక్షర్ పటేల్


శుభ్‌మన్ గిల్


హార్దిక్ పాండ్యా


కుల్‌దీప్ యాదవ్


సంజు శ్యాంసన్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025 ఇటీవలే ముగిసింది. ఇక 2026 ఐపిఎల్ కంటే ముందు భారత క్రికెట్ జట్టు టి20 ప్రపంచ కప్ ఆడుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఈ ప్రపంచ కప్ జరగనుంది. భారత్, శ్రీలంక వేదికగా ఈ మ్యాచులు జరుగుతాయి. 2024లో జరిగిన టి20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన టీమిండియా ఈ సారి సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో 2026 వరల్డ్ కప్ ఆడే అవకాశం ఉంది. మరోసారి టైటిల్ దక్కించుకోవాలనుకుంటోంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కూర్పుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నడుంకట్టింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో బాగా ఆడి సెలెక్టర్ల దృష్టిలో పడిన వారు భారత టి20 జట్టులో చేరే వీలుంది. కెఎల్ రాహుల్ ఈ టీమ్‌లో ఉండే అవకాశం మాత్రం లేదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ టి20 క్రికెట్‌లోకి తిరిగి రావాలని భావిస్తున్నారు. టెస్ట్ మ్యాచ్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీపైనే దృష్టి అంతా ఉండటంతో గత ఏడాది వారు టి20లు ఆడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు ఇటీవలి ఐపిఎల్ మ్యాచుల్లో బాగా ఆడారు. దీంతో వీరు భారత్ టీమ్‌లో కీలక పాత్ర పోషిస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా గిల్ ఎంపికయ్యాడు. గిల్ చివరిసారిగా శ్రీలంకతో ఆడిన టి20 మ్యాచ్‌లో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. టి20 ప్రపంచ కప్‌లో కూడా అతడిని వైస్‌కెప్టెన్‌గా ఎంపిక చేసినా ఆశ్చర్యం లేదు. ఇక అభిషేక్ శర్మ తన చివరి టి20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 37 బంతుల్లో సెంచరీతో చెలరేగాడు. అతని ఎడమచేతి వాటం స్పిన్ కూడా జట్టుకు కీలకంగా మారుతుంది. మిడిల్ ఆర్డర్ విషయానికొస్తే తిలక్ వర్మ దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు సెంచరీలు చేశాడు. ఇంగ్లాండ్‌పై కూడా బాగా ఆడాడు. అతడు జట్టులో చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ 2023 డిసెంబర్ నుంచి టి20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడలేదు. అయితే, ఇటీవల జరిగిన ఐపిఎల్‌లో అద్భుతంగా ఆడాడు. గత ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడికి జట్టులో ప్లేస్ కన్ఫాం అని చెప్పవచ్చు. అంతేకాదు, శ్రేయస్ కూడా కెప్టెన్సీ పోటీలో ఉండవచ్చు. వికెట్ కీపర్ బ్యాటర్ల విషయానికొస్తే 2024లో మూడు సెంచరీలు చేసిన సంజు శాంసన్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. రిషబ్ పంత్ జట్టులోకి తిరిగి రావడంలో విఫలమవడంతో రెండవ స్థానం ఖాళీగా ఉంటుంది. ఇక ఆల్ రౌండర్ల విషయానికొస్తే హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌ను తీసుకునే ఛాన్స్ ఉంది. స్టార్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఇద్దరూ జట్టులో ఉండే అవకాశాలు ఎక్కువ. 2024 టీ20 ప్రపంచ కప్ విజయంలో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ కీలక పాత్ర పోషించారు. 2026లో కూడా ఇద్దరూ కీలకంగా మారనున్నారు.



## యూరోపియన్ హాకీ లీగ్‌లో..
# పోరాడి ఓడిన భారత్
## 2-3తో నెదర్లాండ్స్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ యూరోపియన్ లెగ్‌లో భారత్ పురుషుల హాకీ జట్టు ఓటమి పాలైంది. నెదర్లాండ్స్‌చేతిలో 2-3 తేడాతో వరుసగా రెండో మ్యాచ్‌లో పరాజయం చెందింది. భారతదేశం తరపున అభిషేక్ (20 నిమిషాలు), జుగ్‌రాజ్ సింగ్ (54 నిమిషాలు) గోల్స్ చేయగా, డచ్ తరపున థిజ్స్ వాన్ డామ్ (24 నిమిషాలు), టిజెప్ హోడెమేకర్స్ (33 నిమిషాలు), జిప్ జాన్సెన్ (57 నిమిషాలు) గోల్స్ చేశారు. ప్రత్యర్థి రక్షణను ఛేదించుకుంటూ, ఆధిక్యాన్ని కాపాడుకుంటూ భారత్ సానుకూలంగా ఆరంభించింది. భారత్‌కు మంచి అవకాశాలు లభించడంతో డచ్‌పై ఒత్తిడి పెంచింది. నెదర్లాండ్స్ ఎదురుదాడి చేసి కొన్ని గోల్ అవకాశాలను సృష్టించింది. ఒకదానిపై మరొకటి ఆధిపత్యం కోసం రెండు జట్లు ప్రయత్నాలు కొనసాగించాయి, కానీ తొలి క్వార్టర్ గోల్ లేకుండా ముగిసింది. భారతదేశం యొక్క పట్టుదల 20వ నిమిషంలో ఫలించింది, అభిషేక్ తన మైలురాయి 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతూ, భారత్ 1-0 ఆధిక్యంలో గోల్ చేయడంతో. మూడో క్వార్టర్ కూడా అంతే ఆసక్తికరంగా సాగింది, భారత్ నెదర్లాండ్స్ పై ఆరు పెనాల్టీ కార్నర్లు సాధించింది. జిప్ జాన్సెన్ (57వ నిముషం) పెనాల్టీని గోల్ గా మలిచాడు, దీంతో డచ్ జట్టు 3-2 తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. నెదర్లాండ్స్ ఇప్పుడు 20 పాయింట్లతో అగ్రస్థానంలో ఆధిక్యాన్ని పెంచుకోగా, భారత్ 15 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉంది. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత బుధవారం అర్జెంటీనాతో తలపడనుంది. ఆరు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్ విజేత బెల్జియం మరియు నెదర్లాండ్స్ ఆతిథ్యం ఇచ్చే ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచ కప్ 2026 కి నేరుగా అర్హత సాధిస్తారు.

# సుమిత్ నాగల్ మళ్లీ ఓటమి
## ఆరోసారి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** భారత్ సింగిల్స్ టాప్ ప్లేయర్ సుమిత్ నాగల్ మళ్లీ ఓడిపోయాడు. 2025 ఎటిపి ఛాలెంజర్ సీజన్‌లో ఆరోసారి మొదటి రౌండ్ నిష్క్రమించాడు. ఫ్రాన్స్‌కు చెందిన అన్‌సీడెడ్ ప్లేయర్ జాఫ్రే బ్లాంచనీక్స్ ధాటికి చేతులెత్తేశాడు. క్లే కోర్ట్ ఈవెంట్‌లో ఆరవ సీడ్ నాగల్ 4-6,6-7 (4) తేడాతో అన్‌సీడెడ్ ఫ్రెంచ్ ఆటగాడు జియోఫ్రీ బ్లాంచనీక్స్ చేతిలో ఓడిపోయాడు. హోరీహోరీగా సాగిన పోరులో వరుస సెట్లలో ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయాడు. ఫ్రాన్స్ వేదికగా జరుగుతున్న ఎటిపి ఛాలెంజర్స్ టోర్నీలో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన నగాల్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఒక సెట్ మరియు ఒక బ్రేక్ వెనుకబడినప్పటికీ, నాగల్ రెండవ సెట్ యొక్క ఎనిమిదో గేమ్‌లో వెనక్కి తగ్గాడు, తిరిగి రావాలనే ఆశలను క్లుప్తంగా రేకెత్తించాడు.

రెండవ సెట్‌లోని ఎనిమిదో గేమ్‌లో తిరిగి బ్రేక్ అప్ అయ్యి సమానత్వాన్ని సాధించినప్పుడు నాగల్ ఒక సెట్ మరియు ఒక బ్రేక్ తేడాతో వెనుకబడ్డాడు, పోటీని నిర్ణయాత్మక ఆటగాడిగా కొనసాగించాలనే ఆశలను పెంచాడు. అయితే, ఇద్దరు ఆటగాళ్ల నుండి అస్థిరమైన సర్వింగ్ రెండవ సెట్ టైబ్రేకర్‌కు దారితీసింది, చివరికి బ్లాంచనీక్స్ గెలిచాడు. 2025 సీజన్‌లో ఛాలెంజర్ సర్క్యూట్‌లో నాగల్‌కు ఇది ఆరో మొదటి రౌండ్ ఓటమి. ఈ సంవత్సరం ప్రారంభంలో అతని ర్యాంకింగ్ టాప్ 100 నుండి 170కి పడిపోయింది.



# అమ్మకానికి రాయల్ ఛాలెంజర్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత ప్రజాదారణ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) ఒకటి. తమ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఈ ఏడాది ఐపిఎల్-2025 విజేతగా ఆర్‌సిబి నిలిచింది. ఆర్‌సిబి ఫ్రాంచైజీని విక్రయించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఫ్రాంచైజీని ప్రస్తుత యాజమాన్యం డియాజియో జట్టును పూర్తిగా లేదా కొంత భాగాన్ని విక్రయించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఫ్రాంచైజీ విలువపై ఇంకా అధికారిక సమాచారం లేనప్పటికి, 2 బిలియన్ డాలర్లు (సుమారు రూ.16,384 కోట్లు) వరకు డిమాండ్ చేయవచ్చునని బ్లూమ్ బెర్గ్ నివేదించింది. బ్రిటిష్ డిస్టిలర్, యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యొక్క మాతృ సంస్థ అయిన డియాజియో పిఎల్‌సి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో పాక్షిక లేదా పూర్తి వాటాను విక్రయించడానికి సంబంధింత వ్యక్తులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఆర్‌సిబి అమ్మకానికి అవకాశం ఉందనే వార్తలు వెలువడటంతో యునైటెడ్ స్పిరిట్స్ షేర్లకు కూడా సెంటిమెంట్లు ఊతమిచ్చాయి. మంగళవారం ఉదయం స్టాక్ ధరలు 3.3 వరకు పెరిగాయి. అయితే ఫ్రాంచైజీని విక్రయించాలా వద్దా అనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకులేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక దీనిపై ఇప్పటి వరకు కంపెనీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాగా ఐపిఎల్ 2008లో ప్రారంభమైంది. అప్పుడు ఆర్‌సీబీ జట్టును కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ యజమాని విజయ్ మాల్యా సొంతం చేసుకున్నాడు. అయితే ఆయన 2012లో అప్పుల ఊబిలో చిక్కుకున్నాడు. ఈ క్రమంలో అతడి సామ్రాజ్యం కూలిపోయింది. ఈ సమయంలో విజయ్ మాల్యా స్పిరిట్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌సిబిని డియోజియో సొంతం చేసుకుంది.

## ఆస్ట్రియన్ ఛాంపియన్‌షిప్‌లో..
# ప్రియాంకకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రియన్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 కి.మీ రేస్ వాక్‌లో భారత్ అథ్లెట్ ప్రియాంక గోస్వామి స్వర్ణం సాధించింది. అలాగే పురుషుల 35 కి.మీ రేస్ వాక్ ఈవెంట్‌లో సందీప్ కుమార్ రెండవ స్థానంలో, రామ్ బాబూ మూడవ స్థానంలో నిలిచాడు. ఇన్స్‌బ్రక్‌లో మంగళవారం జరిగిన ఆస్ట్రియన్ రేస్ వాకింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 కి.మీ ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచి, ఏస్ ఇండియన్ రేస్ వాకర్ ప్రియాంక గోస్వామి ఈ సీజన్‌లో తన తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ రేసు నడకలో గోస్వామి 47 నిమిషాల 54 సెకన్లలో గమ్యాన్ని చేరుకుంది. అయితే, ఆమె అభిమాన ఈవెంట్ 20 కి.మీ రేసు నడక, దీనిలో ఆమె జాతీయ రికార్డు హోల్డర్ (1:28:45) కావడం విశేషం. ఆమె 2022లో సాధించిన 10 కి.మీ ఈవెంట్‌లో 45నిమిషాల 47 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని కలిగి ఉంది. గోస్వామి సుదూర ఈవెంట్లలో కూడా పోటీపడుతోంది. మే నెలలో మెల్‌బోర్న్‌లో జరిగిన అథ్లెటిక్స్ విక్టోరియా వాకింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె 2 గంటల 26 నిమిషాల 54 సెకన్ల సమయంతో రెండవ స్థానంలో నిలిచింది. ఇక పురుషుల 35 కి.మీ రేస్ వాక్ ఈవెంట్‌లో సందీప్ కుమార్ 2:38:45 సమయంతో రెండవ స్థానంలో నిలిచాడు, రామ్ బాబూ 2:41:47 సమయంతో మూడవ స్థానంలో నిలిచాడు.

# ఫండ్స్‌లోకి తగ్గిన నిధులు

**ముంబై, జూన్ 10:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి నిధుల ప్రవాహం తగ్గుముఖం పట్టింది. మే నెలలో ఈ విభాగంలోకి రూ.19,013 కోట్లు మాత్రమే తరలివచ్చాయి. అంతకుముందు నెలతో పోలిస్తే ఈ మొత్తం 21.66 శాతం మేర తగ్గుముఖం పట్టడం గమనార్హం. ఈమేరకు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా మే నెలకు సంబంధించిన గణాంకాలను మంగళవారం విడుదల చేసింది. ఈక్విటీ ఫండ్స్‌లోకి పెట్టుబడులు తగ్గుముఖం పట్టడం ఇది వరుసగా ఐదో నెల కావడం గమనార్హం. మరోవైపు డెట్ మ్యూచువల్‌ఫండ్స్ కేటగిరీ నుంచి మే నెలలో రూ.15,908 కోట్ల నిధులు తరలివెళ్లాయి. ఏప్రిల్ నెలలో ఈ విభాగంలోకి రూ.2.2 లక్షల కోట్ల నిధులు రాగా.. గత నెలలో వెనక్కి మళ్లడం గమనార్హం. మొత్తంగా మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మే నెలలో రూ.29 వేల కోట్లు తరలి వచ్చాయి. అంతకుముందు నెలలో రూ.2.77 లక్షల కోట్ల ఇన్‌ఫ్లోతో పోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక మే నెల నాటికి మ్యూచువల్‌ఫండ్ సంస్థల నిర్వహణలోని ఆస్తుల (ఏయూఎమ్) విలువ రూ.70 లక్షల కోట్ల నుంచి రూ.72.2 లక్షల కోట్లకు పెరిగింది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఏప్రిల్ నెలలో రూ.24,269 కోట్లు వచ్చాయి. మార్చి నెలలో రూ.25,082 కోట్లు, ఫిబ్రవరిలో రూ.29,303 కోట్లు, జనవరిలో రూ.39,688 కోట్లు, ఫిబ్రవరిలో రూ.41,156 కోట్లు నిధులు తరలివచ్చాయి. ఏ నెలకు ఆ నెల నిధుల ప్రవాహం తగ్గడాన్ని ఇక్కడ గమనించొచ్చు. ఈక్విటీ ఫండ్స్ కేటగిరీలో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.3,841 కోట్లు వచ్చాయి. ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్స్ నుంచి రూ.678 కోట్లు వెనక్కి మళ్లాయి. లార్జ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.1,250 కోట్లు నిధులు వచ్చాయి. అంతకుముందు నెల రూ.2,671 కోట్లతో పోలిస్తే తగ్గాయి. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.2,808 కోట్లు (ముందు నెల రూ.3,313 కోట్లు), స్మాల్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.3,214 కోట్లు (ఏప్రిల్ నెలలో రూ.3999 కోట్లు) వచ్చాయి. ఇక క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లోకి మే నెలలో రూ.26,688 కోట్లు నిధులు వచ్చినట్లు యాంఫీ వెల్లడించింది. ఏప్రిల్‌లో ఈ మొత్తం రూ.26,632 కోట్లతో పోలిస్తే స్వల్పంగా పెరిగింది.





# ఆపిల్ ఎక్స్‌కోడ్‌కు చాట్‌జిపిటి లింక్‌అప్!



**వాషింగ్టన్, జూన్ 10:** ఆపిల్ డబ్ల్యూడబ్ల్యూడీసీ 2025 (వరల్డ్ వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్)లో పలు ఆసక్తికర మార్పులను ప్రకటించింది. దాని ప్రధాన యాప్ బిల్డింగ్ టూల్ ఎక్స్‌కోడ్‌కు చాట్ జీపీటీని అనుసంధానిస్తున్నట్లు వెల్లడించింది. ఫలితంగా కృత్రిమ మేధ సాయంతో కోడ్ రాయడం, బగ్స్‌ను సరిచేయడం, డాక్యుమెంటేషన్, యాప్స్ టెస్టింగ్ వంటివి చేసే అవకాశం లభిస్తుందని పేర్కొంది. ఎక్స్‌కోడ్ 26 అనే సరికొత్త వెర్షన్ తీసుకొచ్చింది. దీనిలో డెవలపర్లు ఇతర ఏఐ మోడల్స్‌ను కూడా ఏపీఐ 'కీ' లను వాడి ప్లగ్‌ఇన్ చేసుకొనే అవకాశం కల్పించింది. ఇప్పటికే యాపిల్ చిప్స్‌ను వాడుతున్నవారు ఇంటర్నెట్‌పై ఆధారపడకుండా ఏఐ మోడల్స్‌ను ఎటువంటి సమస్య లేకుండా రన్ చేసుకోవచ్చు. తమ పరికరాల యూజర్లు కేవలం మూడు లైన్ల కోడ్‌తో ఆపిల్ ఏఐ టూల్స్ వాడుకొనేలా ఫౌండేషన్ మోడల్స్ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రారంభించింది. ఎక్స్‌కోడ్‌లో చాట్‌జీపీటీని వినియోగించాలంటే ఓపెన్ ఏఐ ఖాతాలోకి సైన్‌ఇన్ కావాల్సిన అవసరం లేదు. దీంతోపాటు ఎక్స్‌కోడ్‌లో సరికొత్త నేవిగేషన్ సిస్టమ్, మరింత మెరుగైన సపోర్ట్‌తో ట్రాన్స్‌లేటింగ్ యాప్స్, వాయిస్ కంట్రోల్ పనితీరును మెరుగుపర్చింది. ఈ కాన్ఫరెన్స్‌లో యాపిల్ తన ఐఫోన్, మ్యాక్, వాచ్‌ల కోసం సరికొత్త లిక్విడ్ గ్లాస్ డిజైన్‌ను పరిచయం చేసింది. తమ ఉత్పత్తులన్నీ ఒకేరకమైన అనుభవం ఇచ్చేందుకు అన్నింట్లో ఒకేసారి డిజైన్ అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొంది. దీంతో ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్, మ్యాక్ ఓఎస్, వాచ్ ఓఎస్ ఒకేసారి ఈ మార్పు రానుంది. చివరిసారిగా యాపిల్ డిజైన్ ఐఓఎస్7 సమయంలో జరిగింది. నేడు మా విస్తృతమైన డిజైన్ అప్‌డేట్‌ను ప్రకటించడానికి చాలా ఉత్సుకతతో ఉన్నాను. అది పూర్తిగా సరికొత్తగా ఉంటుంది. దానికి మేము లిక్విడ్‌గ్లాస్ అని పేరుపెట్టాము. దానికి గాజు, ద్రవాల వంటి పారదర్శకతను యాపిల్ సాధించింది. అది మీ కంటెంట్‌ను బట్టి మారుతుంది. మరింత వినియోగానికి అవసరమైన స్పష్టత, కంట్రోల్స్‌ను అందిస్తుంది అని ఆపిల్ పేర్కొంది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్‌పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సూచీలు మోస్తరు స్థాయిలో కదలాడాయి. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్టీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఐటీ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,643.73 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా 82,240.40-82,680.79 పాయింట్ల మధ్య ఓ మోస్తరు శ్రేణిలో కదలాడింది. చివరికి సెన్సెక్స్ 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఒక పాయింట్ లాభంతో 25,104.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.62 గా ఉంది. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.33 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,350 డాలర్ల వద్ద ట్రేడయింది.




# 5 యేళ్లలో సిఎన్‌జి మార్కెట్ వాటా మూడు రెట్లు వృద్ధి

**ముంబై, జూన్ 10:** పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్)తో నడిచే వాహనాల వైపు మొగ్గు చూపిస్తున్నారు. దీంతో సిఎన్‌జి కార్ల గిరాకీ జోరందుకుంది. గతంతో పోలిస్తే వీటి అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. డీజిల్‌కార్ల కంటే సీఎన్‌జీకార్ల కొనుగోళ్లుముందంజలో నిలిచాయని వాహన తయారీ సంస్థల సమాఖ్య వెల్లడించింది. 2019-20లో 6.3 శాతంగా ఉన్న సీఎన్‌జీ కార్ల వాటా గత ఆర్థిక సంవత్సరం నాటికి 19.5 శాతానికి చేరింది. అంటే గతఐదేళ్లలో మార్కెట్ వాటా మూడు రెట్లు వృద్ధి సాధించి, డీజిల్ కార్లను వెనక్కి నెట్టింది. అదే సమయంలో పెట్రోల్ కార్ల వాటా 76.3 శాతం నుంచి 57.7 శాతానికి క్షీణించింది. డీజిల్ కార్ల వాటా మాత్రం 1719 శాతంగా ఉంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా సీఎన్‌జీ కార్లు, సెడాన్‌లు, ఎస్‌యూవీలు మొత్తం 10 లక్షలకు పైగా అమ్ముడవుతాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇంధన ధరలు పెరగడం, సీఎన్‌జీ స్టేషన్‌ల విస్తరణ, మారుతీసుజుకీ, టాటామోటార్స్, నిస్సాన్ వంటి కంపెనీలు విభిన్న మోడళ్లతో సీఎన్‌జీ కార్లను తీసుకురావడం వీటి విక్రయాలు పెరిగేందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు.



సీఎన్‌జీ వాహనాల్లో సిలిండర్ కారణంగా బూట్ స్పేస్ తగ్గడమే సమస్య కాగా, టాటా మోటార్స్, హ్యుందాయ్ వంటి కార్ల తయారీ సంస్థలు దీనికి ట్విన్ సిలిండర్ పరిష్కారాన్ని తీసుకొచ్చాయి. 2021లో సీఎన్‌జీ వేరియంట్లు 11 ఉండగా, 2025నాటికి ఆ సంఖ్య 25కు చేరింది. మరోవైపు సీఎన్‌జీ స్టేషన్ల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. 2025లో 7,400గా ఉన్న స్టేషన్ల సంఖ్యను 2030 నాటికి 17,500కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# వాణిజ్యం

# ఉద్యోగులకు విజయ్ మాల్యా క్షమాపణ

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారీ నష్టాల కారణంగా కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ మూతపడిన విషయం తెలిసిందే. దీంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక పోయానని ఎయిర్ లైన్స్ మాజీ యజమాని విజయ్ మాల్యా పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాల్యా మాట్లాడుతూ, కింగ్ ఫిషర్ ఉద్యోగులకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ ఉద్యో గులకు జరిగినదానికి తాను చింతిస్తున్నానని, వారికి క్షమాపణలు చెప్పడం తప్ప తాను చేయగలిగినది ఏమీ లేదని తెలిపారు. తన సంపద మొత్తం కోర్టు వివాదంలో చిక్కుకుందని గుర్తుచేస్తూ ఉద్యోగులకు జీతాలు అందించేం దుకు తన శాయశక్తులా కృషి చేశానని మాల్యా వివరించారు. కోర్టు వివాదంలో చిక్కుకున్న సొమ్ములో నుంచి ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని బ్యాంకులకు, కర్ణాటక హైకోర్టుకు విజ్ఞప్తి చేశానని గుర్తు చేశారు. కోర్టు తిరస్కరణపై అసహనం తన అప్పుల కన్నా సీజ్ చేసిన ఆస్తుల విలువే ఎక్కువగా ఉందని, అయినప్పటికీ కోర్టు తన విజ్ఞప్తిని తోసిపుచ్చిందని ఆరోపించారు. దీంతో జీతాలు అందక ఇబ్బందుల పాలైన ఉద్యోగులను ఆదుకోలేకపోయానని విజయ్ మాల్యా వివరించారు. ఈ విషయంలో తాను నిస్సహాయుడినని, తనను క్షమించాలని తన మాజీ సిబ్బందికి మాల్యా వరుసగా పదకొండవ ఏడాది కూడా క్షమాపణలు చెప్పారు. విజయ్ మాల్యా 2016లో భారత దేశం విడిచి లండన్‌కి వెళ్లిపోయినప్పటి నుంచి పలుచోట్ల న్యాయ ప్రక్రియను ఎదుర్కొంటున్నాడు. అతని మాటలు సానుభూతి కలిగించేలా ఉన్నా, న్యాయ పరంగా బాధ్యత తప్పించుకునే ప్రయత్నంగా కూడా భావిస్తున్నారు. విజయ్ మాల్యా ఇచ్చిన క్షమాపణలు వ్యక్తిగతంగా భావోద్వేగంగా ఉన్నా,



అవి చర్యలు తీసుకోకపోతే అంతే పరిమితం అవుతాయి. ఆస్తులను మిగిలిన జీతాల కోసం ఉపయోగించాలన్న అభ్యర్థనపై భారత ప్రభుత్వం, న్యాయవ్యవస్థ చర్యలు తీసుకోవాలి అని నిపుణులు సూచిస్తున్నారు.

# మార్కెట్‌కు టివిఎస్ అపాచీ ఆర్‌టిఆర్ 200

**ముంబై, జూన్ 10:** ప్రముఖ ద్విచక్ర, త్రిచక్రవాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ 2025 మోడల్ అపాచీ ఆర్‌టీఆర్ 200 4వీ శ్రేణి మోటార్ సైకిళ్లను ఆవిష్కరించింది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఒబీడీ2బీ ఉద్గార ప్రమాణాలతో ఈ మోటార్ సైకిల్‌ను తీర్చి దిద్దింది. దీంతోపాటు అత్యాధునిక టెక్నాలజీ, అద్భుత పనితీరు, మెరుగుపరిచిన భద్రతా ఫీచర్లతో ఈ మోటార్ సైకిల్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీ తెలిపింది. ఈ వాహనం ధర రూ.1,53,990గా కంపెనీ పేర్కొంది. ఈ మోటార్ సైకిల్‌ను ఒబీడీ2బీ నిబంధనలతో పాటు 37 ఎంఎం అప్‌సైడ్ ఫ్రంట్ సస్పెన్షన్, మెరుగైన హ్యాండ్లింగ్ కోసం హైడ్రో ఫార్మ్‌డ్ హ్యాండిల్‌బార్‌తో తీసుకొచ్చారు. రిఫ్రెష్డ్ గ్రాఫిక్స్, కలర్ ఆప్షన్లతో టీవీఎస్ తీసుకొచ్చింది. ఒబీడీ2బీ నిబంధనల ప్రకారం ఆన్ బోర్డ్ డయాగ్నోస్టిక్స్ సిస్టమ్ ఈ మోటార్ సైకిల్‌లో ఉంది. ఈ మోటార్ సైకిల్ 20.8 పీఎస్ పవర్‌ను 17.25 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్, మూడు రైడ్ మోడ్స్ (అర్బన్, స్పోర్ట్, రెయిన్), స్లీపర్ క్లచ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. డిజిటల్ క్లస్టర్, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్ ఇచ్చారు. గ్లాసీ బ్లాక్, మ్యాటీబ్లాక్, గ్రానైట్ రంగుల్లో ఈ మోటార్ సైకిళ్లు లభిస్తాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.